PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 96 | విజయవాడ, శుక్రవారం 8 నవంబర్ 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 8 November 2024 | Rs

సహకార ఎన్నికలకు కేంద్రం అడ్డు

- ఆర్నెళ్లలో అసాధ్యం
- ఉమ్మడి రాష్ట్రంలోనే ఎలక్షన్లు
- పుష్కర కాలమవుతున్నా దాటవేతే
- టిడిపి, వైసిపి దొందూ.. దొందే
- మొత్తానికే ఎసరు పెట్టిన బిజెపి
- కో-ఆపరేటివ్ స్ఫూర్తికి విఘాతం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రాష్ట్రంలో సహకార ఎన్నికల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం అడ్డుగా నిలిచింది. రాజ్యాంగానికి, సమాఖ్య స్ఫూర్తికి గండి కొడుతూ రాష్ట్రాల పరిధిలో ఉన్న సహకార వ్యవస్థను తన గుప్పెట్లో పెట్టుకొని పెత్తనం చెలాయించేందుకు మోడీ ప్రభుత్వం తన చెంత సహకార మంత్రిత్వశాఖను సృష్టించింది. కో-ఆపరేటివ్స్ బలోపేతానికంటూ రానున్న ఐదేళ్లలో వ్యవసాయ పరపతి, పాల, మత్స్య సహకార సంఘాల ఏర్పాటుకు, ఉన్నవాటి మూతకు రాష్ట్రాలకు లక్ష్యాలు నిర్దేశించింది. దాంతో రాష్ట్రంలో సహకార ఎన్నికల నిర్వహణ అనుమానంగానే కనిపిస్తోంది. టిడిపి కూటమి సర్కారు ఆరు మాసాల్లో సహకార ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొంది. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు టిడిపి వేదికపై ప్రకటించారు. టిడిపి-జనసేన-బిజెపి మధ్య 60, 30, 10 నిష్పత్తిలో పదవుల పంపిణీకి పరస్పర అంగీకారం కుదిరింది. దాంతో సహకార ఎన్నికల కోసం, పదవుల కోసం ఆశావహులు ఆశగా ఎదురు చూస్తున్నారు. సరిగ్గా ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం కంప్యూటరీకరణ అని, మల్టీపర్పస్ కో-ఆపరేటివ్స్ అని, కామన్ సర్వీస్ సెంటర్లుగా, బిజినెస్ సెంటర్లుగా సంఘాలను మార్పు చేయాలని ఆదేశించడంతో సహకార ఎన్నికలు ప్రశ్నార్థకమయ్యాయి.

పన్నెండేళ్లు...

ఎపిలో సహకార ఎన్నికలు నిర్వహించి పదకొండేళ్లు దాటింది. చివరిసారిగా ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో 2013 జనవరిలో జరిగాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికలు లేవు. రాష్ట్ర విభజన తర్వాత 2018 జనవరితో సంస్థల పాలకవర్గాలకు గడువు ముగిసింది. అప్పటి టిడిపి సర్కారు ఆ నాటికి ఉనికిలో ఉన్న పాలక బోర్డుల పదవీ కాలాన్ని ఆర్నెల్ల చొప్పున రెండు సార్లు పొడిగించింది. వైసిపి సర్కారు వచ్చాక ఎన్నికలు నిర్వహించకుండా ముగ్గురు చొప్పున అనధికారిక వ్యక్తులతో కమిటీలు వేసి, వారిలో ఒకరిని ఛైర్‌పర్సన్‌గా నియమించింది. ఆ విధంగా టిడిపి, వైసిపి ప్రభుత్వాలు సహకార ఎన్నికలను దాట వేశాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పిఎసిఎస్-పాక్స్) ఎన్నికలతో డిసిసిబిలు, ఆప్కాబ్‌తో సంబంధం ఉంటుంది. డిసిఎంఎస్‌లు, మార్క్‌ఫెడ్ పాలక వర్గాలు ఏర్పడా ల్సింది కూడా పాక్స్‌లతోనే. ఎఎంసిలలోనూ వాటి పాత్ర ఉంటుంది. రైతుల అజమాయిషీలో నడిచే ఇంత ముఖ్యమైన సొసైటీలకు క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. ఎన్నికలు నిర్వహించకుండా సహకార వ్యవస్థ నిర్వీర్యానికి ప్రభుత్వాలే కారణమయ్యాయి.

సాకులతో సరి

పాక్స్ ప్రక్షాళన పూర్తయ్యాకే ఎన్నికలు పెడతామని వైసిపి ప్రభుత్వం చెప్పింది. పాక్స్‌లో యాభై శాతం ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానించింది. ప్రొఫెషనల్స్‌కు ఓటు హక్కు, పదవులూ ఇచ్చేందుకు నిబంధనలు మార్చింది. ఆర్‌బికెలను పాక్స్‌లో కలిపింది. సిబ్బందికి వేతన పాలసీ అంది. వైసిపి ప్రభుత్వంలో జిల్లాల విభజన సహకార ఎన్నికలకు ప్రతిబంధకంగా మారింది. డిసిసిబిలు, డిసిఎంఎస్‌ల పరిధులు మారాయి. కొత్త జిల్లాలకు డిసిసిబిల అంశం ఆర్‌బిఐ వద్ద పెండింగ్‌లో ఉంది. కాగా 2024 అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయా న్ని సాధించిన టిడిపి కూటమి సర్కారు, ఈ వేడిలోనే కో-ఆపరేటివ్ ఎలక్షన్లు నిర్వహించాలని తొలుత భావించింది. తమ మూడు పార్టీల నేతల, కార్యకర్తల మధ్య పదవుల పంపిణీకి సహకార ఎన్నికలు బాగా ఉపయోగపడతాయని యోచించింది. ఆరు మాసాల్లో ఎన్నికలు నిర్వహిస్తామంది. తాజాగా కేంద్ర సర్కారు రాష్ట్రాలకు కో-ఆపరేటివ్స్‌పై మార్గదర్శకాలివ్వడంతో ఎన్నికల అంశం అనుమానం లో పడింది. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో 2,046 పాక్స్ ఉన్నాయి. వాటిలో సుమారు 46 లక్షల మంది ఓటర్లున్నారు. కేంద్రం పాక్స్‌ను కామన్ సర్వీస్ సెంటర్లుగా మార్చాలని నిర్దేశించగా అందుకు గత నెల 25న కూటమి సర్కారు జిఓ ఇచ్చింది. రెండు దశల్లో పాక్స్ ప్రక్షాళన చేస్తారు. నష్టాల్లో ఉన్న వాటిని, సర్వీసులు నిలిపేసిన వాటిని, ఆర్థికంగా నిర్వహించ డానికి అవకాశం లేని వాటిని రద్దు చేస్తారు. కొత్తవి ఏర్పాటు చేస్తారు. తీసివేతలు, కూడికల తర్వాత అంతిమంగా 2,150 ఉండాలని టార్గెట్‌లు విధించారు. ఈ తతంగం పూర్తయితేనే ఎన్నికలు జరుగుతాయని నిపుణులు చెబుతున్నారు.



గుంటూరు జిల్లా తాళ్లాయపాలెంలో నిర్మించిన తొలి గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్ సబ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉన్నతాధికారులు

విద్యుత్ రంగాన్ని ధ్వంసం చేశారు

- గత ప్రభుత్వంపై చంద్రబాబు విమర్శ
- తాళ్లాయపాలెంలో సబ్ స్టేషన్ ప్రారంభించిన సిఎం
- సోషల్ మీడియాలో హద్దు మీరొద్దంటూ హెచ్చరికలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రజలపై ఇటీవల మోపిన విద్యుత్ ఛార్జీల భారం పాపం తమది కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ భారం గత ప్రభుత్వానిది అని, ఆ ప్రభుత్వం చేసిన దుర్మార్గానికి అందరూ కలిసి డబ్బులు చెల్లించాలని అన్నారు. రాజధాని పరిధిలోని తాళ్లాయపాలెంలో నిర్మించిన కెవి గ్యాస్ ఇన్సులేటెడ్ 400/200 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను గురువారం సిఎం ప్రారంభించారు. రూ.702 కోట్లతో నిర్మించిన రాష్ట్రంలో 5 సబ్‌స్టేషన్లను అక్కడి నుంచే వర్చువల్‌గా ప్రారంభించారు. అదేవిధంగా రూ.4,665 కోట్లతో చేపట్టనున్న 14 స్టేషన్లకు వర్చువల్‌గా శంకుస్థాపన చేసి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.32,160 కోట్ల భారం వినియోగదారులపై మోపిందన్నారు. ఈ భారాల ప్రభావం ఇంకా కొనసాగుతోందన్నారు. సర్‌ఛార్జీల పేరుతో గత ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సికి) అమలు చేస్తోందన్నారు. వీటిని భరించేందుకు ప్రభుత్వం వద్ద డబ్బులు లేని పరిస్థితిని గత ప్రభుత్వం సృష్టించిందన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యుత్ ఛార్జీలు పెంచకుండా ఉండే బాధ్యత తనదే అన్నారు. 2019-24లో 43,416 ఎంయుల యూనిట్ల విద్యుత్‌ను రూ.26 వేల కోట్లు ఖర్చుతో బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేశారని చెప్పారు. యూనిట్ ధర రూ.4.70లకు వచ్చే విద్యుత్‌ను అదనంగా రూ.3 చెల్లించి రూ.7.61లకు కొనుగోలు చేశారని తెలిపారు. సోలార్ విద్యుత్ వాడకుండా రూ.9 వేల కోట్లు చెల్లించారని, మరోపక్క అవినీతికి కక్కుర్తిపడి బహిరంగ మార్కెట్‌లో అదనంగా రూ.12,250 కోట్లతో కొన్నారని విమర్శించారు. ప్రాజెక్టులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని చెప్పారు. అన్నీ కలిపి రూ.1.20 లక్షల కోట్ల భారం వినియోగదారులపై మోపారని తెలిపారు. గల్లా మిగతా 5లో

అసెంబ్లీకి వెళ్లడం లేదు

- వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- బయట నుండే ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తాం
- కృష్ణా, గోదావరి ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అసెంబ్లీ సమావేశాలకు వెళ్లడం లేదని, అసెంబ్లీలో ప్రశ్నించే అవకాశం లేనప్పుడు బయట నుండే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాలంటే మాట్లాడేందుకు కొంత సమయం కావాలని, ప్రతిపక్ష హోదా ఉంటేనే అటువంటి అవకాశం ఉంటుందని, లేనప్పుడు అక్కడకు వెళ్లి ఉపయోగం లేదని అన్నారు. అందువల్లే అసెంబ్లీ జరిగినంత కాలం తమ పార్టీ కార్యాలయం నుండే మీడియా వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తామని చెప్పారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో 91 మంది మహిళలపై అత్యాచారాలు జరిగాయని, ఏడుగురు మహిళలు చనిపోయారని తెలిపారు. ఈ ఘటనలన్నిటిలోనూ టిడిపి కార్యకర్తలే ముద్దాయిలని చెప్పారు. అయినా పోలీసులు ఎటువంటి చర్యలూ తీసుకోవడం లేదని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ సరిగ్గా అమలు చేయలేదని, వాటిని ప్రశ్నించిన వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలపై ఇష్టారాజ్యంగా కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. బెయిలబుల్ కేసుల్లోనూ రెండు నుండి మూడు రోజులు స్టేషన్లలో పెట్టి కొడుతున్నారని, ఇంతకంటే అన్యాయం మరొకటి లేదని తెలిపారు. వైసిపి కార్యకర్తల పట్ల చట్ట విరుద్ధంగా వ్యవహరించే పోలీసు అధికారులను వదిలిపెట్టబోమని, అవసరమైతే ప్రైవేటు కేసులు వేస్తామని తెలిపారు. రిటైరైనా, వేరే రాష్ట్రంలో ఉన్నా వారిని చట్టం ముందు నిలబెడతామని హెచ్చరించారు. జమిలి ఎన్నికలు జరిగినా, లేదా మరో నాలుగేళ్ల తరువాత ఎన్నికలు జరిగినా వైసిపి అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరిపైనా తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. పిల్లలకు తల్లికి వందనం నిధులు వేయలేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయలేదని, మహిళలకు, రైతులకు ఇస్తామన్న సాయం ఇప్పటి వరకూ ఇవ్వలేదని అన్నారు. అవినీతి, మద్యం, ఇసుక, వరద సాయంలో అక్రమాలపై ప్రశ్నించిన వారందరిపై ఎఫ్ఐఆర్ కడుతున్నారని పేర్కొన్నారు. వారి పోస్టు వల్ల ముఖ్యమంత్రి అనుచరుల మనోభావాలు దెబ్బతిన్నాయని, అందువల్లే కేసు నమోదు చేశామని ఎఫ్ఐఆర్‌లోనూ పేర్కొన్నారని, ఇంతకంటే అన్యాయం మరొకటి లేదని తెలిపారు. కృష్ణా జిల్లాలో ఒకే ఊరిలో వంద మందికి నోటీసులు ఇచ్చారని, ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వ్యక్తి ఇంట్లో లేకపోతే బంధువులను తీసుకెళ్లి స్టేషన్లలో కూర్చోబెడుతున్నారని వివరించారు. తన భార్య కడప ఎస్‌పికి ఫోన్ చేసినట్లు ప్రచారం చేసి అతన్ని బదిలీ చేశారని, అదంతా అసత్యమని పేర్కొన్నారు.

సరస్వతి భూములన్నీ పట్టాదారుల నుండి కొన్నవే

పల్నాడులోని సరస్వతి సిమెంటు ఫ్యాక్టరీ భూములన్నీ పట్టాదారుల నుండి కొనుగోలు చేసినవేనని, ఆ విషయాన్ని తహశీల్దార్ కూడా ధ్రువీకరించారని, కోర్టు కూడా తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఓనమాలు తెలియని డిప్యూటీ సిఎం వాటిల్లోకి వెళ్లి హడావుడి చేయడం ఎంతవరకు కరెక్టు అని ప్రశ్నించారు. అదే ప్రాంతంలో భూములు తీసుకున్న మరో సిమెంటు ఫ్యాక్టరీ ఇచ్చిన ధరకంటే ఎక్కువ ధరకు మిగతా 5లో

వామపక్షాల సమావేశంలో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు, వేదికపై కె రామకృష్ణ తదితరులు

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు మోడీ ప్రభుత్వ కుట్ర

- యురేనియం తవ్వకాలను నిలిపేస్తున్నట్లు ప్రకటించాలి
- వామపక్ష పార్టీల డిమాండ్
- యురేనియం పోరాటానికి సంపూర్ణ మద్దతు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, ఈ చర్యలను వెంటనే నిలిపేయాలని, కర్నూలు జిల్లాలో యురేనియం తవ్వకాలు నిలిపేస్తూ ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో వామపక్ష పార్టీల సమావేశం గురువారం జరిగింది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, జల్లి విల్సన్, ఎస్‌యుసిఐ నాయకులు సుధీర్, న్యూడెమొక్రసీ నాయకులు ప్రసాద్, పొలారి, మోహన్, ఎంసిపిఐ నాయకులు ఖాదర్ బాషా, సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు కళ్యాణ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. పలు అంశాలపై చర్చించిన అనంతరం తీర్మానాన్ని మీడియాకు విడుదల చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రకరకాల కుట్రలు చేస్తోందని తెలిపారు. కార్మికులు, ప్రజల ఆందోళనతో తాత్కాలికంగా వెనక్కు తగ్గినా మిగతా 5లో

'ఓటుకు-నోటు' కేసు విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

'ఓటుకు-నోటు' కేసుకు సంబంధించిన పిటిషన్లపై విచారణను సర్వోన్నత న్యాయస్థానం రెండు వారాలు వాయిదా వేసింది. ఈ కేసు నుంచి తనను తప్పించాలని జెరూసలేం ముత్తయ్య గతంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ఈ కేసు నుంచి జెరూసలేం ముత్తయ్య పేరును క్వాష్ (తొలగించడం) చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ 2016, జులై 6న తెలంగాణ స్టేట్ యాంటీ కరెప్షన్ బ్యూరో (ఎసిబి) సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ కెవి విశ్వనాథన్‌తో కూడిన త్రిసభ్య ధర్మాసనం ముందుకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున తెలంగాణ స్టాండింగ్ కౌన్సిల్ శ్రవణ్ కుమార్, ప్రతివాది తరపు ఎఒఆర్ ప్రియాంక ప్రకాశ్ హాజరయ్యారు. ఈ కేసులో కొంత సమయం కావాలని ఇరుపక్షాలు విజ్ఞప్తి చేయడంతో, కేసు విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. ఈ నెల 26న ఈ కేసు మరోసారి సుప్రీంకోర్టు ధర్మాసనం ముందుకొచ్చే అవకాశం ఉంది.

విజయవాడలో ధర్నా చేస్తున్న మెడికల్ రిప్స్.. ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సిఐటియు నాయకులు ఎంఎ గఫూర్

కనీస వేతనం చెల్లించాలి

- ఎపిఎంఎస్‌ఆర్‌యు డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కనీస వేతనం చెల్లించాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ (ఎపిఎంఎస్‌ఆర్‌యు) డిమాండ్ చేసింది. సమస్యల పరిష్కారం కోరుతూ యూనియన్ ఆధ్వర్యాన విజయవాడలోని ధర్నా చౌక్‌లో గురువారం రాష్ట్ర స్థాయి ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎ గఫూర్ మాట్లాడుతూ.. ఫార్మా సంస్థలు వేల కోట్లు లాభాలు గడిస్తూ, క్షేత్రస్థాయిలో మందులను ప్రమోట్ చేసే మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు మాత్రం కనీస వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రిప్రజెంటేటివ్‌ల శ్రమ లేకుండానే ఈ సంస్థలకు లాభాలు వస్తున్నాయా అని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో వీరిపై యాజమాన్యాలు పలు రకాలుగా దాడులు చేస్తున్నాయన్నారు. యూనియన్ డిమాండ్‌లకు సిఐటియు పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటించారు. అదేవిధంగా 2009 నుంచి కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యాన సిఎంలను కోరినా ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వంలోని కార్మిక మంత్రిని కలిసి ట్రేడ్ యూనియన్లతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరి 4 నెలలైందని, ఇప్పటికీ ఆయన నుంచి మిగతా 5లో

జర్మనీలో రాజకీయ సంక్షోభం

- ఆర్థిక మంత్రికి ఉద్వాసన
- ముందస్తు ఎన్నికలకు సిద్ధం

బెర్లిన్ : జర్మనీలో పెను రాజకీయ సంక్షోభం నెలకొంది. ఛాన్సలర్ ఓల్ఫ్ షుల్జ్ పాలక సంకీర్ణం బుధవారం కుప్పకూలడంతో ముందస్తు ఎన్నికలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. జనవరి 15కల్లా విశ్వాస ఓటును కోరాలని భావిస్తున్నట్లు షుల్జ్ తెలిపారు. తద్వారా ముందస్తు ఎన్నికలకు వెళ్లాలా? వద్దా? అనేది పార్లమెంట్ సభ్యులు నిర్ణయిస్తారని అన్నారు. అదే గనుక జరిగితే షెడ్యూల్ కంటే ఆరు నెలల ముందుగా మార్చిలో ఎన్నికలు వుండవచ్చు. ముందు రోజు రాత్రి నాటకీయంగా జరిగిన సమావేశంలో తిరుగుబాటు చేసిన, ఫ్రీ డెమొక్రాట్స్‌కు చెందిన ఆర్థిక మంత్రి క్రిస్టియన్ లిండ్నర్‌ను తొలగించిన అనంతరం షుల్జ్ మాట్లాడారు. కన్జర్వేటివ్ క్రిస్టియన్ డెమొక్రటిక్ యూనియన్ నేత ఫ్రెడెరిక్ మెర్జ్‌తో చర్చలు జరుపుతానని, ప్రస్తుతం మన దేశానికి కీలకమైన అంశాలపై నిర్మాణాత్మకంగా కలిసి పనిచేద్దామని కోరుతానని షుల్జ్ తెలిపారు. తమ గ్రీన్స్ పార్టీ మైనారిటీ ప్రభుత్వంలోనే వుంటుందని వైస్ ఛాన్సలర్ రాబర్ట్ హేబెక్ తెలిపారు.

సర్పంచ్‌లకు సముచిత స్థానం

- త్వరలోనే 15వ ఆర్థిక సంఘం నిధులు జమ
- వలంటీర్లు వ్యవస్థలో లేరు
- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజకీయ అంశాలను పక్కనపెట్టి సర్పంచులకు ప్రొటోకాల్ అమలు చేస్తూ సముచిత స్థానం ఇవ్వనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీలను స్వయం సమృద్ధిగా మార్చాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామ న్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీలకు రావాల్సిన వేల కోట్లు నిధులు దారి మళ్లించారని, వాటిని ఏం చేశారో కూడా తెలియదన్నారు. ఈ నిధుల విషయంలో ఆర్థికశాఖ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులతో సమావేశమై పలు అంశాలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.750 కోట్లు త్వరలోనే పంచాయతీల ఖాతాలకు జమ చేస్తామన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వేతనాలు పెంచే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. సర్పంచుల సహకారం ఉంటేనే పల్లెల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గ్రామ వలంటీర్లకు మేలు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉందని, వీరి నియామకం కోసం ఇచ్చిన ఉత్తర్వుల్లోని అంశాలు, సాంకేతిక సమస్యల వల్ల వీరి జీతాలు పెంచేందుకు అవరోధం ఏర్పడుతోందన్నారు. వలంటీర్లు ఉద్యోగంలో ఉన్నట్లు రికార్డులు ఉంటే ఏదో ఒక నిర్ణయం తీసుకోవచ్చని, అసలు వ్యవస్థలోనే వాళ్లు లేరని, దీంతో అనేక రకాల సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటికీ 24 గంటలు తాగునీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో జల్‌జీవన్ మిషన్‌ను కేంద్రం అమలు చేస్తోందని, పైపులైన్ డిజైన్లు, సాంకేతికత వినియోగంలో లోపాల కారణంగా అనేక సమస్యలు ఏర్పడుతున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి వనరులను రక్షించే అంశంపై సర్పంచులు దృష్టి సారించాలన్నారు. సీనరేజ్ విషయంలో స్థానిక సంస్థలకు రావాల్సిన వాటా ఇచ్చేందుకు తగిన కృషి చేస్తామని చెప్పారు. ఉపాధి పథకంలో సోషల్ ఆడిట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. పల్లె పండగలో భాగంగా చేపట్టిన పనులను జనవరి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంచాయతీల్లో సమస్యలపై ప్రతినెలా ఒక పర్యాయం సమావేశమవుదామని చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పి హరిప్రసాద్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ కృష్ణతేజ, మాజీ ఎమ్మెల్సీ, పంచాయతీరాజ్ ఛాంబర్ గౌరవాధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో మోస్తరు వర్షం

ప్రజాశక్తి -తిరుమల

తిరుమలలో గురువారం ఉదయం మోస్తరు వర్షం కురిసింది. శ్రీవారి ఆలయం, నాలుగు మాఢవీధులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వైకుంఠం క్యూ లైన్లలో యాత్రికులు వర్షంలో తడుచుకుంటూ స్వామివారిని దర్శించుకున్నారు. వర్షం కారణంగా ఘాట్ రోడ్డులో వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని టిటిడి అధికారులు సూచనలు చేశారు. తిరుపతిలోనూ తెల్లవారుజాము నుంచి మోస్తరు వర్షం కురిసింది.

రవీంద్రారెడ్డిపై ఎమ్మెల్యే కొలికపూడి ఫిర్యాదు

ప్రజాశక్తి-తిరువూరు (ఎన్‌టిఆర్ జిల్లా)

వైసిపి నేత వర్రా రవీంద్రారెడ్డిపై తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గురువారం తిరువూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కడప జిల్లా పులివెందులకు చెందిన రవీంద్రారెడ్డి గత ఐదు సంవత్సరాలుగా అనేక సందర్భాల్లో సోషల్ మీడియాలో తనపై తప్పుడు పోస్టులు పెట్టారని తెలిపారు. టివి ఛానల్ డిబేట్లో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులకు జగన్‌మోహన్‌రెడ్డి కారణమని మాట్లాడిన మరుసటి రోజు నుంచే రవీంద్రారెడ్డి తనపై అసభ్య పదజాలంతో పోస్టులు పెట్టారన్నారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కొలికపూడి పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ఫర్నీచర్ తీసుకెళ్లడం లేదు

- హైకోర్టులో వైసిపి పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా క్యాంపు కార్యాలయం నిమిత్తం వినియోగించిన ఫర్నీచర్‌ను తీసుకెళ్లాలని జిఎడి అధికారులను కోరితే తీసుకెళ్లడం లేదంటూ హైకోర్టులో వైసిపి పిటిషన్ దాఖలు చేసింది. ఫర్నీచర్‌ను వెనక్కి తీసుకెళ్లాలన్న తమ వినతిపై సాధారణ పరిపాలనశాఖ స్పందించడం లేదంటూ వైసిపి ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి గురువారం హైకోర్టును ఆశ్రయించారు. నాటి సిఎం క్యాంపు కార్యాలయం ఇప్పుడు వైసిపి ఆఫీసుగా మారిందని వివరించారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం హైకోర్టు విచారించే అవకాశం ఉంది.

అప్పటి వరకు పోలీస్ అధికారులపై చర్యలొద్దు

- జత్వానీ కేసులో హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

ముంబయి సినీనటి కాదంబరి జత్వాని ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పోలీస్ అధికారులు వేసిన వ్యాజ్యంలో కౌంటర్ వేసేందుకు పోలీసులు గడువు కోరారు. పోలీసుల వినతి మేరకు విచారణను ఈ నెల 26కు వాయిదా వేస్తూ జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటి వరకు పిటిషనర్లపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోరాదని పోలీసులకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. జత్వాని ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఐపిఎస్ అధికారులు క్రాంతిరాణా టాటా, విశాల్ గున్ని, విజయవాడ గత ఎసిపి హనుమంతురావు, దర్యాప్తు అధికారి సత్యనారాయణ, న్యాయవాది ఇంకొల్లు వెంకటేశ్వర్లు వేర్వేరుగా వేసిన పిటిషన్లలో ప్రాసిక్యూషన్ కౌంటర్ వేసేందుకు సమయం మంజూరు చేశారు.

పిజి మెడికల్ అడ్మిషన్ల జిఓపై పిటిషన్ డిస్మిస్

ప్రజాశక్తి-అమరావతి

పిజి మెడికల్ అడ్మిషన్లలో ఇన్ సర్వీస్ కోటాకు చెందిన జిఓ 85ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఇన్‌సర్వీస్ కోటా సీట్ల శాతాన్ని ఖరారు చేసి, జిఓ జారీ చేసిన వెంటనే సర్కార్ పిజి వైద్య విద్య ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపింది. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం ఏకపక్షంగా ఉంటేనే కోర్టుల జోక్యానికి వీలుంటుందని చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ ఆర్ రఘునందనరావుతో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ కోటాలోని 50 శాతం సీట్లలో గ్రామీణ, పట్టణ, గిరిజన ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసిన వైద్యులకు ఇన్ సర్వీస్ కోటా సీట్లకు సంబంధించి రాష్ట్రం గత జులై 20న జిఓ 85 జారీ చేసింది. ఇన్ సర్వీస్ కోటా కింద పిజి క్లినికల్ సీట్ల ప్రవేశాల్లో 15 శాతం, నాన్ క్లినికల్ సీట్లలో 30 శాతం సీట్లను ఖరారు చేసింది. పిజి ప్రవేశాల కోసం నోటిఫికేషన్ జారీ చేశాక జిఓ జారీ వెలువడిందని ప్రభుత్వం వాదనను ఆమోదించింది.

జిల్లా యూనిట్‌గా

జనాభా దామాషా పద్ధతిలో వర్గీకరణ

- అమలుకు కమిషన్ ఏర్పాటు
- దళిత ఎమ్మెల్యేల సమావేశంలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



జనాభా దామాషా పద్ధతిలో జిల్లా యూనిట్‌గా వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దీనివల్ల దళితులకు సమాన అవకాశాలు వస్తాయని తెలిపారు. గురువారం వెలగపూడి సచివాలయంలో దళిత ఎమ్మెల్యేలతో సిఎం చంద్రబాబు వర్గీకరణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం మాట్లాడుతూ వర్గీకరణ అమలు ద్వారా దళితుల్లోని ఉప కులాలు అందరికీ దామాషా ప్రకారం సమాన అవకాశాలు కల్పించి వారికి ఊతం ఇచ్చేలా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో వివిధ రాష్ట్రాలు వర్గీకరణ అమలుకు సిద్ధమాయ్యయని, ఎవరికీ అన్యాయం జరగకుండా జిల్లా యూనిట్‌గా చేయాలనే ఆలోచన ఉందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ తొలి నుండీ దళితులకు అండగా ఉందని, జస్టిస్ పున్నయ్య కమిషన్ ద్వారా అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపామని పేర్కొన్నారు. 2014 తరువాత జిఓ నెంబరు 25తో దామాషా ప్రకారం దళితులకు నిధులు ఖర్చు పెట్టామని వివరించారు. సుప్రీంకోర్టు తీర్పుతో స్పష్టత వచ్చిన నేపథ్యంలో కార్యాచరణ మొదలుపెట్టాలని నిర్ణయించుకున్నట్లు సిఎం పేర్కొన్నారు. దీనికోసం కమిషన్ వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే దళిత వర్గాన్ని పైకి తెచ్చే ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక మొదలుపెడతామని పేర్కొన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల ద్వారా సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, 2014లో బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల ఏర్పాటు కూడా అందులో భాగమేనని అన్నారు. చంద్రన్నబాట పేరుతో దళితవాడల్లో సిమెంటు రోడ్లు వేశారని ఎమ్మెల్యేలు గుర్తు చేశారు. గత ఐదేళ్లలో దళితవాడల్లో ఒక్క రోడ్డు కూడా వేయలేదన్నారు. అందువల్లే రాష్ట్రంలో రెండుచోట్ల మినహా అన్ని దళిత నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించారని తెలిపారు. గ్రామాల్లో ఎక్కువ మంది దళితులు కౌలురైతులుగా ఉన్నారని, వారికి ప్రభుత్వ ప్రయోజనాలు, పథకాలు అందేలా చూడాలని కోరారు. ప్రభుత్వం చేస్తుందని, ఎమ్మెల్యేలు కూడా కంటిన్యూగా ఎమ్మెల్యేగా ఉండేందుకు వీలుగా సంక్షేమ చర్యలు తీసుకోవాలని సిఎం వారికి సూచించారు.

ఎన్‌జి రంగా జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

డ్రోన్లతో వ్యవసాయం చేసేలా ప్రణాళికలు

- ఎరువులు, మందుల పిచికారి వల్ల తగ్గనున్న ఖర్చు : అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో ప్రతి ఒక్క రైతు డ్రోన్లతో వ్యవసాయం చేసేలా టిడిపి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు అన్నారు. డ్రోన్ల ద్వారా ఎరువులు, పురుగు మందులు పిచికారి చేయడం వల్ల సాగులో ఖర్చు తగ్గుతుందని తెలిపారు. గుంటూరు జిల్లా లాంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన ఆచార్య ఎన్‌జి రంగా 124 జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. డ్రోన్ల వినియోగం క్షేత్ర స్థాయిలో పెరిగే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దేశానికే డ్రోన్‌హబ్‌గా నవ్యాంధ్రను తీర్చిదిద్దుతామని చెప్పారు. విశ్వవిద్యాలయంలో డ్రోన్లతో వ్యవసాయ క్షేత్రంలో ఎరువులు, పురుగు మందుల పిచికారి తీరును స్వయంగా పరిశీలించారు. సుమారు 800 మంది వ్యవసాయ విద్యార్థులకు డ్రోన్ పైలెట్‌గా శిక్షణ ఇస్తున్నామని మంత్రికి అధికారులు వివరించారు. గత ఐదేళ్ల కాలంలో వ్యవసాయశాఖను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. అంతకు ముందు విశ్వవిద్యాలయంలో ఆచార్య ఎన్‌జి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, మాజీ ఎంపి యలమంచిలి శివాజి, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆర్.శారదా జయలక్ష్మీ దేవి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మెరుగైన వైద్యం

- ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ కోరింది. ఎఎన్ఎంను నియమించి వైద్యం కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ గిరిజన సంక్షేమశాఖ అడిషనల్ డైరెక్టరు (ఎడి) మల్లిఖార్జున్ రెడ్డికి ఆ సంఘం కార్యదర్శి ఏ అశోక్ గురువారం వినతిపత్రం అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా రోజుకో విద్యార్థి అనారోగ్యంతో మరణిస్తున్నారని తెలిపారు. అయినా ఈ ప్రభుత్వం గిరిజన విద్యార్థుల ప్రాణాల గురించి ఆలోచించడం లేదని పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో 26 మంది విద్యార్థులు విషజ్వరాలతో ఐదు నెలల్లో మరణించారని ఆందోళన వ్యక్తం చేశారు. మరణించిన కుటుంబాలకు తక్షణమే రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా మెడికల్ క్యాంపు నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 535 మంది ఎఎన్ఎం పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పౌష్టికాహారం మెనూ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎడి మల్లిఖార్జున్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

హిమతేజకు మంత్రి అభినందన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఏసియన్ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించిన అథ్లెటిక్ వి హిమతేజను క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డి అభినందించారు. తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన హిమతేజ దుబాయ్‌లో జరిగిన అండర్-20 ఏసియన్ గేమ్స్‌లో 4×100 మీటర్ల రిలే పోటీల్లో కాంస్య పతకం సాధించారు. విజయవాడలోని మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా హిమతేజ కలిసి కాంస్య పతకాన్ని ఆయన చేతుల మీదుగా అందుకున్నారు. దేశం తరపున పోటీల్లో పాల్గొంటున్న తనకు ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం తనకు అన్ని విధాలా సహకారం అందించి ప్రోత్సాహకం కల్పించాలని మంత్రిని కోరారు. 4×100 మీటర్ల రిలే పోటీల్లో అంతర్జాతీయంగా రెండు పతకాలు, జాతీయంగా 5 పతకాలు, రాష్ట్ర స్థాయిలో 9 పతకాలు తేజ సాధించినట్లు వివరించారు. నూతన క్రీడా పాలసీ ద్వారా క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని హిమతేజకు మంత్రి భరోసా ఇచ్చారు.

అంధకారంలో ప్రజలు

- పిసిసి చీఫ్ షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ ఛార్జీలు చెల్లించలేక ప్రజలు అంధకారంలోనే బతకాల్సిన పరిస్థితిని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. సర్దుబాలు ఛార్జీలకు నిరసనగా విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఇందిరా సర్కిల్ వరకూ లాంతర్లతో గురువారం రాత్రి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భవిష్యత్తులో విద్యుత్ బిల్లులు చెల్లించే పరిస్థితి లేదని, అందుకే లాంతర్లు కొనుక్కోవాలని సూచించారు. వైసిపి అనుసరించిన విధానంలోనే కూటమి ప్రభుత్వం నడుస్తోందని, అందుకే కేవలం 5 నెలల్లో రూ.17 వేల కోట్లు సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రజలపై భారం వేసిందన్నారు. తెలంగాణలో యూనిట్‌కు రూ.4.80 వసూలు చేస్తుంటే రాష్ట్రంలో రూ.6 వసూలు చేస్తున్నట్లు చెప్పారు. మాజీ సిఎం జగన్ తప్పు చేస్తే ఆ భారాన్ని ప్రజలపై ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. ఈ అంశంపై విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి, 40 శాతం పెంచినట్లు తెలిపారు. ఈ ర్యాలీలో ఎఐసిసి సంయుక్త కార్యదర్శి పలక్ వర్మ, పిసిసి నాయకులు నరహరిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

వారి అంతు చూడాల్సిందే..

అరాచక పోస్టులు పెట్టే వారు ఏ పార్టీలో ఉన్నా అంతుచూడాల్సిన అవసరం ఉందని పిసిసి చీఫ్ షర్మిల విజ్ఞప్తి చేశారు. సమాజానికి మంచి చేసేదే సోషల్ మీడియా అని, అలాంటి వ్యవస్థను కొంత మంది సైకోలు, సైకో పార్టీలు భ్రష్టు పట్టించాయని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. మానవ సంబంధాలు, రక్త సంబంధాలు మరిచి మృగాల లెక్క మారారన్నారు. రాష్ట్రంలో ప్రశ్నించే మహిళలపై అసభ్యకరంగా పోస్టులతో, వికృత చేష్టలతో రాక్షస ఆనందం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ సైకోలకు తాను ఒక బాధితురాలినని చెప్పారు. తనను వైఎస్ఆర్‌కే పుట్టలేదన్నారని, తన ఇంటి పేరు మార్చి పోస్టులు పెట్టినట్లు పేర్కొన్నారు. తనపై అసభ్యకర పోస్టులు పెట్టిన వర్రా రవీందర్ రెడ్డి చర్యలకు వ్యతిరేకంగా కేసు పెట్టినట్లు చెప్పారు. అటువంటి సైకో అరెస్టును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మరోసారి సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడాలంటే భయపడేలా అనునిత్యం చర్యలు కొనసాగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జగన్‌ది మొసలి కన్నీరు

- సీడ్ ఎపి ఛైర్మన్ దీపక్ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి నేతల అరెస్టులపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారని టిడిపి నేత, సీడ్ ఎపి ఛైర్మన్ దీపక్ రెడ్డి విమర్శించారు. మహిళలపై సోషల్ మీడియా వేదికగా రాయలేని భాషలో వైసిపి పోస్టులు పెట్టిస్తున్న జగన్‌కు మహిళలపై మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిది అని నిలదీశారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఆడబిడ్డలపై 2 లక్షలకు పైగా అత్యాచారాలు, హత్యలు, లైంగిక దాడులు జరిగితే ఒక్కరిపై కూడా చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. జగన్ పెంచి పోషించిన గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యం వల్లే ఆడబిడ్డలకు ఈ దుస్థితి అని ఆరోపించారు. చంద్రబాబు నాయకత్వంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ప్రజల ఆలోచనలు, వారి అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి మరో సమావేశంలో అన్నారు. అన్ని రంగాలనూ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

గ్రీవెన్స్ నిర్వహించిన మంత్రి జనార్ధన్ రెడ్డి

రోడ్లు, భవనాలశాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ షరీఫ్ టిడిపి కార్యాలయంలో గురువారం గ్రీవెన్స్ నిర్వహించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు, అర్జీలను స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు రిష్యంత్ పాల్గొన్నారు.

ఆరోగ్య రంగానికి కేటాయింపులు 6 శాతం పెంచాలి

- ప్రజారోగ్య వేదిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి కేటాయింపులు జిడిపిలో 2 శాతం కంటే తక్కువగా ఉన్నాయని, దీనిని 6 శాతానికి పెంచాలని ప్రజారోగ్య వేదిక డిమాండ్ చేసింది. తద్వారా ప్రజలకు మెరగైన వైద్యం అందించడంతో పాటు, వైద్య ఖర్చుల భారం తగ్గించవచ్చని వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెవి సాయిప్రసాద్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి రమణయ్య, టి కామేశ్వరరావు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గురువారం రాసిన లేఖలో పేర్కొన్నారు. మెరుగైన ఆరోగ్యం వల్ల కార్మిక శక్తి విస్తరిస్తుందని, ఉత్పాదకతను పెంచడంతో ఆర్థిక వృద్ధికి సహాయపడుతుందన్నారు. గత శాతాబ్దంలో అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో సుమారు మూడో వంతు ఆర్థికాభివృద్ధికి మెరుగైన ఆరోగ్యమే కారణమని ఆర్థిక వేత్తలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టడం వల్ల రాష్ట్రానికి ఆరోగ్యకరమైన, సుసంపన్నమైన భవిష్యత్తును సృష్టించవచ్చని తెలిపారు. గ్రామీణ, పట్టణ, గిరిజన ప్రాంతాల్లో ప్రజారోగ్య వేదిక నిర్వహించిన వైద్య శిబిరాల్లో సేకరించిన అంశాలను పరిశీలిస్తే, ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు వెల్లడించారు. ఐదేళ్లలోపు పిల్లలు, మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉండటం, అదేవిధంగా వైరల్ జ్వరాలు, కీళ్ల నొప్పులు, చర్మ రోగాలు, సికిల్ సెల్ అనీమియా, థలసేమియా, రక్తపోటు ఎక్కువగా ఉండటం గమనించినట్లు తెలిపారు. శిశు మరణాల రేటు, మాతృ మరణాల రేటు, ఐదేళ్లలోపు పిల్లల మరణాలు, మూడు దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలోనే ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. శిశు మరణాలు రేటు కర్ణాటకలో 16, కేరళలో 9, తమిళనాడులో 10 ఉండగా, రాష్ట్రంలో 24గా ఉందన్నారు. ఈ ఏడాది కలుషిత నీటితో డయేరియా ప్రబలడం, సురక్షిత తాగునీటి ఆవశ్యకతను సూచిస్తుందన్నారు. అందరికీ సురక్షిత తాగునీటిని అందించడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికను రూపొందించాలని కోరారు. తెలంగాణలోని ఎంఎన్‌జె, నీలోఫర్ ఆస్పత్రి వంటి ప్రభుత్వ కేన్సర్ ఆస్పత్రులు, పిల్లల సూపర్ స్పెషాలిటీ వంటి ఆస్పత్రులను రాష్ట్రంలో ఏర్పాటు చేయడంతో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణకు తరలించిన పరిశోధన ప్రయోగశాలలను పునరుద్ధరించడం కీలక అంశమని తెలిపారు. విశాఖలోని విమ్స్‌ను హైదరాబాద్‌లోని నిమ్స్ స్థాయికి అభివృద్ధి చేయాలని కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్యం కోసం ప్రజలు వారి ఆదాయంలో 66 శాతం ఖర్చు చేస్తున్నారని గణాంకాలు సూచిస్తున్నాయని, వైద్య ఖర్చుల కోసం అనేక కుటుంబాలు అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. ఈ పరిస్థితి పేదవాడిని మరింత పేదరికంలోకి నెడుతుందని చెప్పారు. దీనికి భిన్నంగా ఇంగ్లాండ్, చైనా, కెనడా, జర్మనీ వంటి అనేక అభివృద్ధి చెందిన దేశాలు తమ పౌరులకు ఆరోగ్య సంరక్షణను అందిస్తున్నాయని పేర్కొన్నారు.

రెసిడెన్షియల్ శిక్షణలొద్దు

- ఫ్యాప్టో

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

లీడర్‌షిప్, ఎఫ్ఎల్ఎన్ శిక్షణల రెసిడెన్షియల్ కార్యక్రమాలను రద్దు చేయాలని ఫ్యాప్టో కోరింది. నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో మాత్రమే జరిపే విధంగా చూడాలని సమగ్రశిక్షా డైరెక్టరు బి శ్రీనివాసరావును ఫ్యాప్టో నాయకులు గురువారం కలిసి వినతిపత్రం అందించారు. రెసిడెన్షియల్ పద్ధతికి హాజరయ్యేందుకు ఎవరూ సిద్ధంగా లేరని తెలిపారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, ఒక ప్రధానోపాధ్యాయుడు మరణించారని వివరించారు. ప్రభుత్వంతో చర్చించి నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో జరిపేందుకు చర్యలు తీసుకుంటామని డైరెక్టర్ వారికి హామీ ఇచ్చారు. ఇదే అంశంపై విద్యాశాఖ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి పార్వతికి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ఎస్ చిరంజీవి, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎన్ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు ఎం రఘునాథ రెడ్డి, జి హృదయరాజు, సిహెచ్ మంజుల, కె సురేష్ పాల్గొన్నారు.

ఇంటి వద్దే కేన్సర్ పరీక్షలు

- మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వారా కేన్సర్ పరీక్షలు తొమ్మిది నెలల పాటు ప్రభుత్వ ఆధ్వర్యాన ఉచితంగా స్క్రీనింగ్ నిర్వహించనున్నట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గురువారం వెలగపూడి సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ డ్రైవ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభిస్తామని చెప్పారు. కేన్సర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ముందస్తు జాగ్రత్తలు, పరీక్షల ద్వారా దీన్ని గుర్తించవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలో దీన్ని నివారించే దిశగా తొమ్మిది నెలల పాటు ఇంటింటికీ తిరిగి పరీక్షలు నిర్వహించనున్నట్లు వివరించారు. కేన్సర్ నివారణకు ఏడాదికి రూ.700 కోట్లు వెచ్చించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు.

హమాలీలకు భద్రత కల్పించాలి

- మంత్రి కొల్లు రవీంద్రకు ఎపి బేవరేజస్ హమాలీ యూనియన్ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నంద్యాల ఎపిఎస్‌బిసిఎల్ డిపోలో పనిచేస్తున్న కార్మికులకు పనిభద్రత, రక్షణ కల్పించాలని మంత్రి కొల్లు రవీంద్రకు ఎపిఎస్‌బిసిఎల్ అండ్ ఐఎంఎఫ్ఎల్ హమాలీ యూనియన్ (సిఐటియు) నాయకులు వినతిపత్రం సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు, యూనియన్ గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు, బేవరేజస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం మదన్‌మోహన్, నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగరాజు తదితరులు ఉన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నంద్యాల డిపోలో పనిచేస్తున్న కార్మికులపై బయట వ్యక్తుల జోక్యం, బెదిరింపులు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. సిబ్బంది నుండి ఇబ్బందులు లేవని, వైసిపి ప్రభుత్వంలో మూడు లక్షల నుండి నాలుగు లక్షల రూపాయల వరకూ వసూలు చేసి చేర్చుకోవాలని ఒత్తిడి చేస్తే అప్పటి ఎమ్‌డి అభ్యంతరం పెట్టారని తెలిపారు. ప్రస్తుతం లావాదేవీలు పెరిగిన నేపథ్యంలో చోటామోటా నాయకులు వచ్చి వారు సూచించిన వ్యక్తులను పనిలో పెట్టుకోవాలని బెదిరింపులకు దిగుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 29 డిపోల్లో 2,145 మంది హమాలీల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. నంద్యాల డిపోలో ఇతరుల జోక్యాన్ని నివారించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

తోపుడుబండి సాధిక్ కన్నుమూత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సాహిత్యలోకానికి చిరపరిచితుడు, సీనియర్ జర్నలిస్టు తోపుడుబండి సాధిక్ అలీ గురువారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో గుండెపోటుతో మరణించారు. ఉన్నత విద్యాభ్యాసం చేసిన సాధిక్ సుదీర్ఘకాలం జర్నలిస్టుగా పనిచేశారు. తోపుడుబండిలో పుస్తకాలను అమ్మడంతో ఆయనకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. పుస్తక జ్ఞానాన్ని తోపుడు బండిపై ప్రతి ఒక్కరికి అందించారు. ఆ విధంగా తోపుడుబండి సాధిక్ అలీగా పేరు తెచ్చుకున్నారు. అందరితోనూ కలివిడిగా, సాహిత్యజీవిగా సంచరిస్తూ ఎంతో ఉత్సాహాన్ని నింపేవారు. వేలాది మంది పేద పిల్లల చదువులకు భరోసా కల్పించారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. సాధిక్ అలీ మరణం పట్ల పలువురు సాహితీ వేత్తలు నివాళులర్పించారు. తెలంగాణ బుక్ ఫెయిర్ అధ్యక్షులు కవి యాకూబ్, తెలంగాణ సాహితీ అధ్యక్ష, కార్యదర్శులు వల్లభాపురం జనార్ధన, కె.ఆనందాచారి సంతాపాన్ని ప్రకటించారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

- మంత్రి సుభాష్‌కు విద్యుత్ కార్మిక సంఘం వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 66వ షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎపి విద్యుత్ కార్మిక సంఘం కోరింది. కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను ఆ సంఘం అధ్యక్షులు వెన్నపూస సుబ్బిరెడ్డి సచివాలయంలో గురువారం కలిసి వినతిపత్రం అందించారు. ఐదేళ్లకోసారి వేతనాలు పెంచాలని నిబంధనను పట్టించుకోవడం లేదని తెలిపారు. చివరగా 2012లో అప్పటి మార్కెట్ ధరలకు అనుగుణంగా స్కిల్డ్ కార్మికులకు రూ.5,579, సెమీ స్కిల్డ్‌కు రూ.6579, స్కిల్డ్ కార్మికులకు రూ.8079 కనీస మూల వేతనం నిర్ణయిస్తూ జిఓ 11 విడుదల చేశారని పేర్కొన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కనీస వేతనాలు పెంచలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన తర్వాత కార్మికుల వేతనాల గురించి ప్రభుత్వాలు ఆలోచించడం లేదని పేర్కొన్నారు. కార్మికులు అతి తక్కువ వేతనాలు పొందుతూ శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సార్లు వేతనాల సలహా మండలి ఛైర్మన్లు, సభ్యులు మారినా ఈ అంశం గురించి పట్టించుకోలేదని పేర్కొన్నారు. కనీస వేతనాలను పెంచి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో ఎం మోహన్‌రావు, ఎసిజి శేఖర్, వి గంగయ్య, ఎస్‌కె షంషేర్ వలి, డి పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

డప్పు కళాకారులను బెదిరిస్తున్న వారిపై చర్యలు

- కెవిపిఎస్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా చాటింపు వేయాలని డప్పు కళాకారులను బెదిరిస్తున్న సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓ నల్లప్ప, అండ్ర మాల్యాద్రి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కర్నూలు మండలం, జి సింగవరం, ఎదురూరు గ్రామాల్లో సచివాలయ అధికారులు... ఉచితంగా డప్పు కొట్టకపోతే పెన్షన్లు తీసేస్తామంటూ కళాకారులను భయపెడుతున్నారని తెలిపారు. దళితులను మాత్రమే ఉచితంగా డప్పు కొట్టాలని చెప్పడం వారి పట్ల అధికారులు చూపుతున్న వివక్ష అని, ఇది దుర్మార్గమైన కులదురహంకార చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అక్కడక్కడ డప్పు కళాకారులపై అధికారులు ఇలాంటి ప్రతాపం చూపుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. అలాంటి వారిపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టితో పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. కళాకారుల వృత్తి పెన్షన్ రూ.6 వేలకు పెంచాలని, వయసుతో నిమిత్తం లేకుండా అందరికీ డప్పులు, గజ్జలు, డ్రెస్సులు ప్రభుత్వం ఇవ్వాలని కోరారు.

ప్రతిపాదిత భూముల మ్యాప్‌ను పరిశీలిస్తున్న డిజిపి ద్వారకా తిరుమలరావు

పోలీసు శిక్షణా కేంద్రాలకు భూసేకరణ

- డిజిపి ద్వారకాతిరుమలరావు

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

ఆక్టోపస్, పోలీస్ ట్రైనింగ్ సెంటర్లకు భూ సేకరణ చేయడంతో పాటు వాటిని త్వరతగతిన నిర్మిస్తామని డిజిపి ద్వారకాతిరుమలరావు అన్నారు. గురువారం ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల పరిధిలోని నూగొండపల్లి, తోటపల్లి గ్రామాల్లో ప్రతిపాదిత భూములను ఆయన పరిశీలించారు. ఆక్టోపస్ ట్రైనింగ్ సెంటర్‌కు నూగొండపల్లి గ్రామంలో ఉన్న సర్వే నెంబరు 69లో గల 76 ఎకరాలు, పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు తోటపల్లి గ్రామంలోని సర్వే నెంబరు 2-1లో గల 498.23 ఎకరాల భూములను పోలీస్, రెవెన్యూ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఏలూరు రేంజ్ ఐజి జివిజి.అశోక్‌కుమార్, ఆక్టోపస్ డిఐజి ఎస్.సెంథిల్ కుమార్, ఏలూరు జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్ శివకిషోర్, ఆక్టోపస్ ఎస్‌పి రవిచంద్ర, నూజివీడు ఆర్‌డిఓ ఎం.వాణి, ఆగిరిపల్లి తహాశీల్దార్ పిఎన్‌వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, బనగానపల్లె సిఐపై కేసు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వైసిపి నంద్యాల ఎమ్మెల్సీ ఇసాక్ బాష, బనగానపల్లె రూరల్ సిఐ మంజునాథరెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు నంద్యాల వన్‌టౌన్ సిఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. మీడియాతో సిఐ మాట్లాడుతూ.. 2013లో నంద్యాలలోని గాంధీ చౌక్ వద్ద ఓ అపార్ట్‌మెంట్ నిర్మాణం విషయంలో ఓ షాప్ యజమాని అబ్దుల్‌సలాం, ఇసాక్ బాషాల మధ్య వివాదం చెలరేగింది. ఇసాక్ బాషా ఫిర్యాదుతో అబ్దుల్ సలాంపై అప్పటి నంద్యాల ఎస్‌ఐ, ప్రస్తుత బనగానపల్లె రూరల్ సిఐ మంజునాథ రెడ్డి కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసును కోర్టు కొట్టేసింది. తనపై అక్రమంగా కేసు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని, జుమ్మా మసీదుకు వసూలైన డబ్బులు ఇసాక్ బాషా దుర్వినియోగం చేశారని, తనకు న్యాయం చేయాలని కోరుతూ కోర్టును అబ్దుల్ సలాం ఆశ్రయించారు. విచారించిన కోర్టు ఎమ్మెల్సీ ఇషాక్ బాష, మంజునాథ రెడ్డితో పాటు ఆర్‌కె ఫంక్షన్ హాల్ అధినేత రసూల్ ఖాన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

పెట్టుబడులకు రాష్ట్రం అనుకూలం

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలంగా ఎంఎస్‌ఎంఇలపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలని పరిశ్రమలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం వెలగపూడి సచివాలయంలో ఎంఎస్‌ఎంఇలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ విధానాలను సరళతరం చేసి మరిన్ని సంస్థల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యాన ఉన్న ఎంఎస్‌ఎంఇ పథకాలన్నిటినీ వినియోగించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఔత్సాహికులను ప్రోత్సహించాలని కోరారు.

మరో ముగ్గురు టిటిడి సభ్యులు ప్రమాణ స్వీకారం

తిరుమల : టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులుగా గురువారం ఉదయం ముగ్గురు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. వీరిలో భానుప్రకాష్‌రెడ్డి, మునికోటేశ్వరరావు, సుచిత్ర ఎల్లా ఉన్నారు. టిటిడి అడిషనల్ ఇఒ సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అడిషనల్ ఇఒ అందజేశారు. బుధవారం టిటిడి చైర్మన్‌తో కలిసి 15 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. దీంతో మొత్తం 18 మంది ప్రమాణ స్వీకారం చేశారు. ఎక్స్‌అఫీషియో సభ్యులతో కలిసి మరో 11 మంది ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంది.

హైడ్రో పవర్ ప్లాంట్‌ను తిప్పికొడతాం

- దేవరాపల్లిలో గిరిజనుల ఆందోళన

ప్రజాశక్తి - దేవరాపల్లి (అనకాపల్లి)

గిరిజనులకు, ప్రజలకు నష్టం చేకూర్చే హైడ్రో పవర్ ప్లాంట్‌కు ప్రభుత్వం అనుమతులిస్తే ఊరుకునేదిలేదని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న, దేవరాపల్లి మండల కార్యదర్శి బిటి.దొర హెచ్చరించారు. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం నగరంపాలెం ప్రాంతంలో హైడ్రో పవర్ ప్లాంట్ ప్రతిపాదిత స్థలంలో స్థానిక గిరిజనులతో కలిసి సంప్రదాయ విల్లంభులు, ఆయుధాలు చేబూని గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అదానీ ఏజెంట్లతో కలిసి డిఎఫ్ఒ రహస్యంగా సర్వే చేపట్టడం దారుణమన్నారు. ఈ ప్రాంతంలో హైడ్రో పవర్ పవర్ ప్లాంట్ పెట్టొద్దని కొంత కాలంగా గిరిజనులు ఆందోళన చేస్తుంటే రహస్యంగా సర్వే ఎలా చేస్తారని ప్రశ్నించారు. నగరంపాలెం గ్రామానికి జల్ జీవన్ మిషన్‌లో మంచినీటి పథకాన్ని మంజూరు చేస్తే ఆ ప్రాంతం ఫారెస్ట్ ఏరియాలో ఉందని చెప్పి పైపులైన్ వేయకుండా అడ్డుకున్న ఫారెస్టు అధికారులు ఇప్పుడు అదానీ ఏజెంట్లకు సహాయపడుతుండటం శోచనీయమన్నారు. అదానీ కన్ను రైవాడ, కోనాం ప్రాజెక్టులపై పడిందని తెలిపారు. అత్యంత కీలకమైన ఆ ప్రాజెక్టులు అదానీ చేతికి చిక్కితే ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. ముఖ్యంగా గిరిజనుల బతుకులు బుగ్గిపాలవుతాయన్నారు.

విల్లంభులతో ఆందోళన చేపట్టిన సిపిఎం నాయకులు, గిరిజనులు

రైవాడ, కోనాం ఆయకట్టు భూములు ఎడారిగా మారతాయన్నారు. ఇప్పటికే అదానీ ఏజెంట్లు దేవరాపల్లిలో కార్యాలయ నిర్మాణానికి భూపరిశీలన మొదలుపెట్టినట్టు తెలిపారు.

ఈ విషయాన్ని గుర్తెరిగి ఆయా ప్రాజెక్టుల కింద ఉన్న పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు రాజకీయాలకు అతీతంగా రైతులను చైతన్యపరిచి హైడ్రో పవర్ ప్లాంట్‌ను అడ్డుకోవాలని కోరారు. పవర్ ప్లాంట్‌తో ఎక్కడెక్కడ ఏయే గ్రామాలు నష్టపోనున్నాయో వివరించారు. కొంత మంది స్వార్థపరుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలిపారు. అటవీ చట్టాలను ఉల్లంఘించి ప్లాంట్ ఏర్పాటు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోకతప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో రవి, రామకృష్ణ, పోతురాజు పాల్గొన్నారు.

యురేనియం తవ్వడం లేదని ఉత్తర్వులివ్వాలి

- 11న కలెక్టరేట్ ఎదుట నిరసన
- ప్రజా సంఘాల ఐక్యవేదిక సదస్సు తీర్మానం

సదస్సులో మాట్లాడుతున్న రవీంద్ర శర్మ

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు జిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్లలో యురేనియం తవ్వకాలను ఆపాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. సిపిఐ కర్నూలు జిల్లా కార్యాలయంలో నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా కప్పట్రాళ్ల గ్రామ పెద్ద రవీంద్ర శర్మ హాజరై మాట్లాడారు. దేవనకొండ మండలంలోని కప్పట్రాళ్ల, పి.కోటకొండ, బుడకల బేతపల్లె, చలమల, బంటుపల్లి, వెంకటాపురం, గుడుమురాల, గుండ్లకొండ, కరివేముల, దేవనకొండ గ్రామాల చుట్టుపక్కల యురేనియం తవ్వకాల కోసం 68 బోర్లకు అనుమతి ఇచ్చిన ఫారెస్ట్ అధికారులు... దేవుని గుడి కోసం విద్యుత్ స్తంభాలు, రోడ్లు వేసుకుంటామని గ్రామ ప్రజలు అడిగితే మాత్రం అనుమతి ఇవ్వడం లేదన్నారు. యురేనియం తవ్వకాలు చేయడం లేదని కలెక్టర్ నోటి మాట కాకుండా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. తవ్వకాల ఉత్తర్వులు రద్దు చేసేంతవరకు అన్ని పార్టీలు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. సదస్సు అనంతరం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 11న కర్నూలు కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టాలని తీర్మానించారు. ఈ సదస్సులో జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ప్రతాపరెడ్డి, మంజూర్ బాషా, శివశంకర్, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బి రామకృష్ణారెడ్డి, ఎస్‌యుసిఐ జిల్లా కార్యదర్శి నాగన్న, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, పిఒపి నాయకులు శ్రీనివాసరావు, చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె.రామాంజనేయులు, ఎస్‌డిపిఐ నాయకులు చాంద్ బాషా, రాయలసీమ విద్యావంతుల వేదిక కో-కన్వీనర్ భాస్కర్ రెడ్డి, పౌర హక్కుల సంఘం జిల్లా కార్యదర్శి అల్లా బకాష్, విరసం నాయకులు పాణి, కప్పట్రాళ్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎన్నికలు ఖరీదు కావడం వల్లే అవినీతి

- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో ఎన్నికలు ఖరీదు కావడం వల్లే ప్రజా ప్రతినిధులు అవినీతికి పాల్పడుతున్నారని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు కలెక్టరేట్‌లో గురువారం మీడియాతో ఆయన మాట్లాడారు. ఇసుక, మద్యం దుకాణాల్లో అవినీతిపై కొంత మంది విలేకరులు ప్రస్తావించగా ఎన్నికల సమయంలో భారీగా పెట్టుబడి పెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. దీంతో భారీగా ఖర్చు చేసిన వారు తిరిగి ఆ సొమ్ములు రాబట్టుకోవడానికి కొన్ని తప్పులు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి తప్పులు చేస్తే వారు ఒక్కసారికే పరిమితమవుతారని, రెండోసారి గెలవడం కష్టమని తెలిపారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కొన్ని ప్రాంతాల వారు తమకు డబ్బులు రాలేదని డిమాండ్ చేసి తీసుకునే పరిస్థితిని చూశానన్నారు. ఈ తరహా పెట్టుబడి రాజకీయాలు పోవాలని తెలిపారు. ఇసుక, మద్యం జోలికి వెళ్లిన వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిపై ఒత్తిడిని తగ్గించేందుకు జిల్లాలోని వివిధ ఆస్పత్రులలో మౌలిక సదుపాయాల కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

కడప కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం రసాభాస

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం రసాభాసాగా మారింది. మేయర్ ఛాంబర్‌లో ఇద్దరు ఎమ్మెల్యేలకు కుర్చీలు తీసేశారు. సభకు హాజరైన ఎమ్మెల్యే మాధవికి మేయర్ కుర్చీ పక్కన కుర్చీ లేకపోవడంతో నిలబడి ఆమె నిరసన తెలియజేశారు. సర్వసభ్య సమావేశానుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతుండగా మేయర్, కార్పొరేటర్లు అభ్యంతరం తెలిపారు. ఎక్స్ అఫీషియో మెంబర్‌గా తాను వచ్చానని, ప్రజా సమస్యలపై మాట్లాడుతుంటే అడ్డు తగల వద్దని కోరారు. ప్రజల మద్దతు తనకు ఉందని, మహిళా ఎమ్మెల్యేను అవమానిస్తే మహిళలందరినీ అవమానించినట్లేనని చెప్పారు. కుర్చీల కోసం పోరాడాల్సిన అవసరం తనకు లేదని, ప్రజలే నాకు కుర్చీ ఇచ్చారన్నారు. వైసిపి మేయర్ సురేష్‌బాబు అవినీతి బయటపడుతుందని తనను అడ్డుకుంటున్నారన్నారు. వైసిపి కార్పొరేటర్లు గోల చేయడంతో సభ రసాభాసగా మారింది. సభ నుంచి మేయర్, కార్పొరేటర్లు వాకౌట్ చేసి వెళ్లిపోయారు. కార్పొరేషన్ ఎదుట టిడిపి నాయకులు మేయర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

శ్రీకాళహస్తిలో అఘోరీ హల్‌చల్

- పెట్రోల్‌తో నిప్పంటించుకునే యత్నం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

సనాతన ధర్మ పరిరక్షకురాలుగా చెప్పుకుంటూ ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో హల్‌చల్ చేస్తున్న మహిళా అఘోరీ శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ గురువారం హంగామా సృష్టించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ రెండో గేటు శివయ్య గోపురం వద్ద నుంచి ఆలయంలోకి నగ్నంగా వెళ్లడానికి అఘోరీ ప్రయత్నించారు. ఆమెను భద్రతా సిబ్బంది అడ్డుకొని లోనికి అనుమతించలేదు. దీంతో కారులో నుంచి పెట్రోల్ క్యాన్ తీసుకొని తనపై, కారుపై ఆమె పెట్రోల్ పోసుకున్నారు. భద్రతా సిబ్బంది అడ్డుకుని అఘోరీ మీద నీళ్లు పోయడంతో ప్రమాదం తప్పింది. పోలీసులు శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించారు. రాత్రి దుస్తులు ధరించి స్వామి వారిని దర్శించు కున్నారు. అయితే ఈ ఘటనపై ఆలయ అధికారుల నుంచి ఎటువంటి ఫిర్యాదూ రాలేదని, ఎలాంటి కేసూ నమోదు చేయలేదని సిఐ తెలిపారు.

అదోపాతాలానికి రూపాయి

- మార్కెట్లూ డీలా

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ అదో పాతాలానికి పడిపోయింది. చరిత్రలో ఇది వరకు ఎప్పుడూ లేని విధంగా 84.37 కనిష్టాన్ని చవి చూసింది. గురువారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ ఆరు పైసలు పతనమై 84.37 స్థాయికి దిగజారింది. అమెరికా డాలర్ బలపడటానికి తోడు దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్లు వరుసగా ఈక్విటీలను తరలించుకుపోవడంతో రూపాయిపై ఒత్తిడిని పెంచాయి. చమురు ధరలు పెరగడమూ, యుఎస్ ఫెడ్ మీటింగ్ అంశాలు ప్రతికూల ప్రభావం చూశాయి. వారాంతంలో ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో రూపాయి విలువ 84.26 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో గరిష్ఠ స్థాయి 84.26 కనిష్ట స్థాయిని తాకింది. ఇంతక్రితం సెషన్‌లోనూ రూపాయి విలువ 22 పైసలు కోల్పోయి.. 84.31 వద్ద ముగిసింది. వరుసగా రూపాయి విలువ పడిపోవడంతో దిగుమతులు భారం కావడంతో పాటు విదేశీ అప్పులపై అధికంగా చెల్లింపులు చేయాల్సి వస్తుంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ఒత్తిడిని పెంచుతుంది.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
GR.7 1st Floor, Sri Narayana Bhawan, Saibaba Street, Dabagardens Visakhapatnam-530020
Notice under section 17 of the Securitization Act R/w Provisions of Debts recovery act and Recovery Tribunal(procedure) Rules 1993 As amended from time to time
Case No. S.A.254/2018

Between:
1.Sri Sai Bhargavi Cotton Trading Company represented by its Proprietriex Munnangi Sarswathi W/o.Brahammareddy, D.No. 2-14-143/B, 1st Floor, 1st lane, Symala Nagar, Guntur, Andhraprdesh-522002 & 5 others ... Applicants

And:
1. The authorized officer, State Bank of India, Stressed Assets recovery Branch, Administrative office campus, Balajinagar, Siripuram, Visakhapatnam-530003. & 2 others ... Respondents

To
1. Sadiq Ahamed Jilani Syed S/o Mr. SJA Jeelani D.No.6-13-70, Arundalpet 13/2. Guntur, 522004. ... Respondent No.2
2..Dukkamallu Japamma, W/oSri Sunilkumar, D.No.5-269, CR Nagar Chilakaluripet, Guntur District-522616. ... Respondent No.3

NOTICE BY WAY OF PAPER PBULICATION

Whereas the applicants filed the above application under SARFAESI Act SA 254/2018 and the Honorable Tribunal ordered notice on 14-10-2024 to you by 19-12- 2024 in the above SA. Hence you are by required to appear on 19-12-2024 at 10.30.a.m. in the forenoon in person or by pleader/ advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default, the application will be heard and determined in your absence.

Given under my hand and the seal of this tribunal on this 05th day of NOV 2024

Registrar
Debts Recovery Tribunal
Visakhapatnam **Visakhapatnam**
Dt. 7-11-2024

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల్లో కొనసాగిన ఐటి దాడులు

ప్రజాశక్తి - భీమవరం టౌన్, ఏలూరు స్పోర్ట్స్

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల్లో రెండోరోజు గురువారం ఐటి అధికారుల దాడులు కొనసాగాయి. సెంట్రల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటీ ఫోర్స్ పహరా మధ్య గురువారం దాడులు కొనసాగించారు. భీమవరంలో మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నివాసం, వ్యాపార సముదాయాలతోపాటు మరికొందరు వ్యాపారులు, రియల్టర్ల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. పట్టణంలోని ప్రమద ఆయిల్స్, ప్రమద ఆక్వా ప్రయివేట్ లిమిటెడ్ ప్రొప్రయిటర్ వై.ప్రసాదరావు కార్యాలయంలోనూ, చుండూరు వారి వీధిలోని ఆయన నివాసంలోనూ ఐటి అధికారులు తనిఖీలు చేశారు. ప్రముఖ రియల్టర్ జానీ నివాసం, కార్యాలయంలో కూడా సోదాలు చేపట్టారు. అయితే జానీ హైదరాబాద్‌లో ఉండటంతో కుటుంబ సభ్యులు, ఉద్యోగుల నుంచి అధికారులు వివరాలు తెలుసుకుంటున్నట్లు సమాచారం. రియల్ ఎస్టేట్ వ్యాపారి, లేఖరి యర్రంశెట్టి నాగేశ్వరరావుకు చెందిన భీమనాథం వారి వీధిలోని నివాసంలో అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.

సుంకర చిన్న నివాసంలోనూ సోదాలు కొనసాగుతున్నాయి. దీంతోపాటు గ్రంధి శ్రీనివాస్‌కు చెందిన కృష్ణా జిల్లా నాగాయలంక, ప్రకాశం జిల్లా సింగరాయకొండలోని సాగర్ గ్రంధి ఎక్స్‌పోర్ట్సు ప్రయివేటు లిమిటెడ్‌లోనూ ఐటి అధికారుల దాడులు కొనసాగాయి.

ఏలూరు జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో ప్రముఖ వ్యాపారవేత్త నూకల రామకృష్ణ ఇంట్లో, కార్యాలయాల్లో ఏకకాలంలో రెండోరోజు ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారుల సోదాలు కొనసాగాయి. రామకృష్ణకు నాగ హనుమాన్ సాల్వెంట్ ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్, నాగ హనుమాన్ ఆగ్రో ఆయిల్ ప్రైవేట్ లిమిటెడ్, నాగ హనుమాన్ పెట్రోలియం, నాగ హనుమాన్ ఫీడ్స్, నాగ హనుమాన్ సి ఫుడ్స్, ఎక్స్‌పోర్ట్స్, సేఫ్ మ్యాక్స్ లిమిటెడ్ పేరుతో బ్యాంకు, ఒక ఐస్ ఫ్యాక్టరీ, కొన్ని రైస్ మిల్లులు ఉన్నాయి. ప్రస్తుతం చెన్నై నుంచి వచ్చిన ఎస్‌పి స్థాయి అధికారి ఈ సోదాలకు నేతృత్వం వహిస్తున్నారు.

త్వరలో దేవాదాయ శాఖలో 500 పోస్టుల భర్తీ

- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేవాదాయ శాఖలో ఖాళీగా ఉన్న వివిధ కేడర్లలోని అధికారులు, అర్చకులకు సంబంధించిన 500 పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. అర్చక విభాగం, పరిపాలనా పరమైన విభాగంలో సిబ్బందిని నియమించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆ శాఖ అధికారులతో కలిసి మంత్రి దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయాల ట్రస్టు బోర్డుల్లో అదనంగా ఇద్దరి సభ్యులను నియమించాలన్న నిర్ణయానికి త్వరలో ఆర్డినెన్స్ విడుదలకానుందన్నారు. 600 మంది వేద పండితులకు నెలకు రూ.3 వేలు ఇచ్చే లబ్ధిని ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందిస్తామన్నారు. ఆలయాల ఆస్తులు పరిరక్షణ బాధ్యత అందరిపై ఉందని, ఇప్పటికే కబ్జా అయిన వాటిపై సమగ్రంగా నివేదిక రూపొందించాలని ఆదేశించారు. కొంతమంది అధికారులు ప్రైవేట్ వ్యక్తుల భూములను 22(ఎ) కింద గుర్తించడం వల్ల ఆయా వ్యక్తులు నష్టపోతున్నారని తెలిపారు. దేవాదాయ, రెవెన్యూశాఖ అధికారులు సమన్వయం చేసుకుని జిల్లా కలెక్టర్ల ద్వారా సమస్యను పరిష్కరించాలన్నారు. పర్యాటకశాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరలోనే టెంపుల్ టూరిజాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సమావేశంలో శాఖ కమిషనర్ ఎస్ సత్యనారాయణ, అదనపు కమిషనర్లు చంద్రకుమార్, రామచంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వెంకట చినప్పలనాయుడు

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా 'శంబంగి' నామినేషన్

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

శాసనమండలి స్థానిక సంస్థల విజయనగరం నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో గురువారం ఒక నామినేషన్ దాఖలైంది. వైసిపి అభ్యర్థిగా శంబంగి వెంకట చినప్పలనాయుడు నామినేషన్ దాఖలు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ ఎస్ సేతుమాధవన్‌కు తన నామినేషన్ పత్రాలు అందజేశారు. వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు విలేకర్లతో మాట్లాడుతూ.. జిల్లాలో జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు 743 మంది ఉన్నారని, వారిలో 590 మంది తమ పార్టీకి చెందిన వారు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పలువురు జెడ్‌పిటిసి సభ్యులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల కోట్లు పెరిగిన ఎలన్ మస్క్ సంపద

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ అధ్యక్షుడిగా గెలువడంతో ఎలన్‌మస్క్ కంపెనీ షేర్లు దూసుకుపోయాయి. ట్రంప్ గెలుపునకు దగ్గరుండి ప్రచారం చేసిన ఎలన్ మస్క్ పెద్ద మొత్తంలో విరాళాలను కూడా అందించారు. అధ్యక్ష ఫలితాలతో మస్క సంపద ఒక్క పూటలోనే 26.5 బిలియన్ డాలర్లు (రూ.2 లక్షల కోట్లు) మేర పెరిగిందని బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ తెలిపింది.

ప్రపంచ కుబేరుల్లో అగ్రస్థానంలో ఎలన్ మస్క్ మొత్తం సంపద 290 బిలియన్ డాలర్లకు చేరిందని వెల్లడించింది. అమెరికా అధ్యక్షుడిగా తాను ఎన్నికయితే ఎలాన్ మస్క్‌కు కేబినెట్‌లో చోటు కల్పిస్తానని లేదా సలహాదారుడిగా అయినా నియమించుకోనున్నట్లు ట్రంప్ ఎన్నికల ప్రచారంలో తెలిపారు.

మాటర్ ఎఇఆర్ఎ డెలివరీస్ ప్రారంభం

అహ్మదాబాద్ : విద్యుత్ ద్విచక్ర వాహన కంపెనీ మాటర్ దేశంలోనే తొలి గేర్డ్ విద్యుత్ మోటార్ బైక్ ఎఇఆర్ఎ డెలివరీలను అధికారికంగా ప్రారంభించినట్లు తెలిపింది. ఈ ఇవి బైక్ ఒక్క ఛార్జింగ్‌తో 170 కిలోమీటర్లు ప్రయాణించగలదని వెల్లడించింది. 5.4 క్షణాల్లోనే 0 నుంచి 60 కిలోమీటర్ల మేర వేగాన్ని పుంజుకోనుందని తెలిపింది. కిలోమీటర్‌కు కేవలం 25 పైసల ఖర్చుతో అతి తక్కువ నిర్వహణ వ్యయం కలిగి ఉందని ఆ సంస్థ పేర్కొంది.

ఒప్పో నుంచి ఫైండ్ ఎక్స్8 సిరీస్ విడుదల

న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ కంపెనీ ఒప్పో కొత్తగా ఫైండ్ ఎక్స్8 సిరీస్‌ను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. డ్యూయల్ పెరిస్కోప్ కెమెరా సిస్టమ్‌తో దీన్ని ఆవిష్కరించినట్లు తెలిపింది. సోనీ ఎల్‌వైటి-600 50ఎంపి టెలిఫోటో కెమెరా, జెన్‌ఎఐ ఫీచర్లలో దీన్ని ఆవిష్కరించింది. 30 సెకన్లలోనే 100 ఫోటోలు తీయగలదని ఆ కంపెనీ వెల్లడించింది. కాగా.. దీని ధరను ప్రకటించలేదు.

అనిల్ అంబానీ కంపెనీపై నిషేధం

- రిలయన్స్ పవర్ నకిలీ గ్యారంటీలు
- ఎస్ఇసిఐ కఠిన చర్యలు

న్యూఢిల్లీ : అనీల్ అంబానీ మరో తప్పుడు వ్యవహారం బయటపడింది. రిలయన్స్ పవర్ తప్పుడు నకిలీ బ్యాంక్ గ్యారంటీల వ్యవహారంలో సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఇసిఐ) తీవ్ర చర్యలు తీసుకుంది. రిలయన్స్ పవర్, దాని అనుబంధ సంస్థలపైనా ఎస్ఇసిఐ మూడేళ్ల పాటు నిషేధం విధించింది. నకిలీ బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించినట్లు తేలడమే ఇందుకు కారణం. దీంతో భవిష్యత్తులో మూడేళ్ల పాటు ఈ కంపెనీ ఎస్ఇసిఐ నిర్వహించే ఎలాంటి బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు వీలు లేకుండా చర్యలు చేపట్టింది. జూన్‌లో 1 గిగావాట్ సోలార్ పవర్, 2 గిగావాట్ స్టాండలోన్ బ్యాటరీ ఎనర్జీ సోలార్ సిస్టమ్ కోసం ఎస్ఇసిఐ బిడ్లను ఆహ్వానించింది. ఇందులో రిలయన్స్ పవర్ అనుబంధ సంస్థ రిలయన్స్ ను బెస్ పాల్గొంది. అయితే చివరి రౌండ్ బిడ్డింగ్‌లో ఆ సంస్థ నకిలీ గ్యారెంటీలు అందించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఎస్ఇసిఐ వెల్లడించింది. దీంతో ఆ బిడ్డింగ్ ప్రక్రియను నిలిపివేసి, వెంటనే సంస్థపై చర్యలు తీసుకున్నట్లు ప్రకటించింది. రిలయన్స్ హోం ఫైనాన్స్ కంపెనీలో నిధుల మళ్లింపు ఆరోపణలతో ఇటీవలే అనీల్ అంబానీపై సెబీ ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. తాజా ఎస్ఇసిఐ చర్య అంబానీని మరింత చిక్కుల్లో పడేసినట్లయ్యింది.

రూ.80వేల దిగువన బంగారం

న్యూఢిల్లీ : ఇటీవల అమాంతం పెరిగి నింగినంటిన బంగారం ధర కొంత తగ్గి కొనుగోలుదారులకు స్వల్ప ఉపశమనం కలిగించింది. ఎట్టకేలకు రూ.80వేల దిగువకు తగ్గింది. అంతర్జాతీయ పరిణామాలకు తోడు దేశీయంగా డిమాండ్ పడిపోవడంతో ధరలు దిగివచ్చాయి. గుడ్‌రిటర్న్స్ ప్రకారం.. గురువారం న్యూఢిల్లీలో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.1790 తగ్గి రూ.78,710గా పలికింది. 22 క్యారెట్లపై రూ.1650 తగ్గి రూ.72,150గా నమోదయ్యింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడిపై 75 డాలర్ల మేర తగ్గి 2660 డాలర్లకు దిగివచ్చింది. అక్టోబర్ 30న ఏకంగా 2801 డాలర్ల గరిష్ట ధర పలికింది. దేశీయంగా దీపావళి పండుగ సమయంలో గతేడాదితో పోల్చితే 15 శాతం మేర అమ్మకాలు తగ్గడంతో డిమాండ్ దెబ్బతింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ గెలుపొందడంతో డాలర్‌కు డిమాండ్ పెరగడం కూడా పసిడి ధర తగ్గుదలకు కారణమయ్యింది. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పసిడి ధర రూ.78,560గా, 22 క్యారెట్ల ధర రూ.72,000గా పలికింది. కిలో వెండిపై రూ.3,000 తగ్గి రూ.1,02,000గా నమోదయ్యింది.

మార్కెట్లపై ఆలస్యంగా ట్రంప్ దెబ్బ..!

- సెన్సెక్స్ 836 పాయింట్ల పతనం

ముంబయి : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలుపు భారత స్టాక్ మార్కెట్లలో భయాలను నింపాయి. ట్రంప్ వల్ల లాభాలు ఉండొచ్చని తొలుత భావించిన ఇన్వెస్టర్లు బుధవారం భారీగా కొనుగోళ్లకు మొగ్గు చూపగా.. గురువారం పరిస్థితి తారుమారైంది. ట్రంప్ అధ్యక్షుడు అయితే భారత ఉత్పత్తులపై అధిక సుంకాలు విధించవచ్చని.. దీంతో జరిగే నష్టాలను మదుపర్లు ఆలస్యంగా గ్రహించారు. ఈ నేపథ్యంలోనే గురువారం భారీగా అమ్మకాలు చోటు చేసుకున్నాయి. నిఫ్టీ -50లో ఏకంగా 46 స్టాక్స్ కూడా నష్టాలను చవి చూశాయి. మరోవైపు అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల ప్రకటన వెలువడనున్న నేపథ్యంలోనూ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహారించారు. ఈ నేపథ్యంలో బిఎస్ఇ సెన్సెక్స్ 836 పాయింట్లు లేదా 1.04 శాతం పతనమై 79,541కి పడిపోయింది. అదే బాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 285 పాయింట్ల నష్టంతో 24,199 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేరు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. భారత ఎగుమతులపై ట్రంప్ అధిక సుంకాలు విధించే అవకాశాలు ఉన్నాయనే సాంకేతాలు మదుపర్లను నిరుత్సాహానికి గురి చేశాయి.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)
E PROCUREMENT SHORT TENDER NOTICE-SECOND CALL
NIT No. 04/MAU61-ADMN0IS(INSS)/8/2024-IS/2nd call, Dt.06.11.2024
Name of Work: APCRDA - "Supply & Installation of CCTV cameras @ APCRDA Unit office in capital city, Amaravati." **ECV: Rs.9,52,573/-.**
The bid can be downloaded on AP e-procurement portal from **08.11.2024 to 11.11.2024 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **11.11.2024 up to 15.00 Hrs**, Technical bid opening **11.11.2024 @16.00Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in** .
Sd/-Commissioner, APCRDA, Vijayawada

అనుబంధం IV-A
స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1)కి ప్రతిబంధంతో కలిపి చదవవలసిన ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా ప్రజానీకానికి సాధారణంగామరియు రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖాపెట్టిన / చార్జ్‌చేసిన, **ధని లోన్స్ అండ్ సర్వీసెస్ లిమిటెడ్ (గతంలో ఇండియాబుల్స్ కన్స్యూమర్ ఫైనాన్స్ లిమిటెడ్) [CIN : U74899DL1994LPC062407]** (''సెక్యూర్డ్ క్రెడిటార్''), సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి **నిర్మాణాత్మకంగా స్వాధీనం** చేసుకున్న ఈ కింద వివరించిన స్థిరాస్తిని, **ఘంటా ప్రియాంక (సహ-రుణగ్రహీత, భార్య మరియు దివంగత కోనేరు శ్రీ మహేశ్ అలియాస్ శ్రీ మహేశ్ కోనేరు యొక్క చట్టబద్ధ వారసురాలు)** నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కి బకాయివున్న ఉన్న లీగల్ ఖర్చులు మరియు ఇతర చార్జీలతో పాటు **25.10.2024** నుంచి రుణ ఒప్పంద నిబంధనలతో ప్రకారం వర్తించే భవిష్యత్తు వడ్డీతో కలిపి అసలు, బకాయిలను (ప్రాప్తించిన ఆలస్య చార్జీలతో సహా) మరియు **24.10.2024** వరకు అయిన వడ్డీని రుణ ఖాతా నం. **HILAHYM00433807** కింద బాకీవున్న రూ. **1,91,60,748/- (ఒక కోటి తొంభై ఒక్క లక్షల అరవై వేల ఏడు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మొత్తాన్ని రికవరి చేసేందుకు **''ఎక్కడ ఉన్నది అక్కడ'', ''ఏది ఉంటే అది''** మరియు **''అక్కడ ఉన్నదేదైనా''** ప్రాతిపదికన **27.11.2024**న **04.00** పి.ఎం నుంచి **05.00** పి.ఎం గంటల మధ్య విక్రయించబడును.

సదరు స్థిరాస్తి వేలానికిరిజర్వు ధర రూ. **2,00,00,000/- (రెండు కోట్ల రూపాయలు మాత్రమే)** మరియు ధరావతు సొమ్ము (''ఇఎండి'') రూ. **20,00,000/- (ఇరవై లక్షల రూపాయలు మాత్రమే)** అంటే రిజర్వు ధరలో 10%కి సమానం.

స్థిరాస్తి/స్థిరాస్తుల వివరాలు

గుణదల, విజయవాడ, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్, విజయవాడ (ఈస్ట్) డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, కృష్ణా జిల్లా, విజయవాడ- 520008, ఆంధ్రప్రదేశ్ చిరునామాలో డోర్ నంబరు 54-13/5-10లో ఉన్న ఆర్.ఎస్ నంబరు 391/2, పాత అసిస్టెంట్ నంబరు 40656, కొత్త అసిస్టెంట్ నంబరు 276723లో ఈజ్‌మెంట్ హక్కులన్నిటితో 885 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా ఎసిసి రేకుల షెడ్డుతో కలిపి 350 చదరపు గజాల లేదా 292.646 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గల నిర్మాణ సైట్ మరియు దీనికి హద్దులు ఇలా ఉన్నాయి:

తూర్పు :	డోకుబుర్ర సూర్యప్రకాశరావు ప్రాపర్టీ	పశ్చిమం :	మున్సిపల్ రోడ్డు
దక్షిణం :	కోనేరు చలమయ్య ప్రాపర్టీ	ఉత్తరం :	సి.హెచ్.సుగుణ ప్రాపర్టీ

విక్రయం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు www.dhaniloansandservices.com చూడండి. సంప్రదించవలసిన నం. : 0124 - 6910910, +91 7065451024; ఈ-మెయిల్ ఐడి : auctionhelpline@sammaancapital.com. బిడ్డింగ్ కోసం, www.auctionfocus.inకి లాగాన్ అవ్వండి.

తేదీ : 28.10.2024
స్థలం : విజయవాడ

సంతకం చేసినవారు
ఆథరైజ్డ్ ఆఫీసర్
ధని లోన్స్ అండ్ సర్వీసెస్ లిమిటెడ్

సంపాదకీయం

ట్రంప్ విజయం వెనక...

ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన, సంపన్నమైన దేశానికి పచ్చి మితవాది, రిపబ్లికన్ పార్టీకి చెందిన డొనాల్డ్ ట్రంప్ మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు.. ఎలక్టొరల్ కాలేజీలో మొత్తం 538 ఎలక్టొర్ ఓట్లకు గాను 312 ఓట్లు గెలుచుకుని కమలా హారిస్‌పై ట్రంప్ పూర్తి ఆధిక్యాన్ని ప్రదర్శించాడు. ఎలక్టొరల్ కాలేజీ ఓట్లలోనే కాదు, పాపులర్ ఓట్లలో కూడా స్పష్టమైన ఆధిక్యత సాధించాడు. ఇది ట్రంప్ విజయం అనే దానికన్నా డెమొక్రాట్ల వైఫల్యం అంటే సముచితంగా ఉంటుందేమో!

అమెరికాలోని రెండు ప్రధాన పార్టీలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా గుత్త పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, ఫైనాన్స్ పెట్టుబడి ప్రయోజనాలను కాపాడడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుంటాయి. డెమొక్రాట్ల కంటే రిపబ్లికన్ పార్టీ మరింత ప్రమాదకారి. నయా ఉదారవాద విధానాలు ఒక వైపు అనుసరిస్తూనే, మరో వైపు వాటిపై ప్రజల్లో వచ్చే అసంతృప్తిని పక్కదారి పట్టించేందుకు, ప్రజల మధ్య విభజన తీసుకొచ్చేందుకు విచ్ఛిన్నకర ఎజెండాను దూకుడుగా అమలు చేయడంలో రిపబ్లికన్ పార్టీ పేరుమోసింది. ట్రంప్ హయాంలో ఇది మరింతగా వెర్రితలలు వేస్తున్నది. శ్వేతజాతి దురహంకారం, కార్మిక వర్గ హక్కులపై దాడి, కలర్ పీపుల్, మహిళలు, ఎల్‌జిబిటిక్యూల పట్ల వివక్ష, మెడికేర్, సామాజిక భద్రత, మెడిక్ ఎయిడ్‌కు నిధుల కోత, కార్పొరేట్లపై పన్ను తగ్గింపు, పేదలకు ఉపయోగపడే పబ్లిక్ సర్వీసెస్‌పై వ్యయం కుదింపు వంటివి ట్రంప్-1 ప్రభుత్వం అమలు చేసింది. ఇప్పుడు ప్రాజెక్టు-2025 పేరుతో బిలియనీర్స్ ఎజెండాను మరింత పచ్చిగా అమలు చేసేందుకు ట్రంప్-2 ప్రభుత్వం సిద్ధమవుతోంది. .మరో వైపు ప్రపంచంపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించడం కోసం బైడెన్ చేసిన విఫలయత్నాన్నే ట్రంప్ మరింత దూకుడుగా కొనసాగించే అవకాశముంది. చైనాతో వాణిజ్య యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేయడం, క్యూబాపై దశాబ్దాలుగా కొనసాగిస్తూ వస్తున్న ఆర్థిక దిగ్బంధనానికి మరిన్ని కోరలు తొడగడం, పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్న యూదు దురహంకారి నెతన్యాహుకు పూర్తి దన్నుగా నిలవడం వంటివి ట్రంప్ కొత్త ఎజెండాలో కీలకమైనవి. మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్', 'అమెరికా ఫస్ట్' వంటి ఆకర్షణీయమైన నినాదాల మాటున ఫాసిస్టు ఎజెండాను ట్రంప్ ముందుకు తెస్తున్నాడు. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో శ్వేత జాతి దురహంకారాన్ని ప్రదర్శించడం, కమ్యూనిస్టు వ్యతిరేకత, ముస్లింలను టార్గెట్ చేసుకోవడం వంటి చర్యల ద్వారా ట్రంప్ తన ఫాసిస్టు స్వభావాన్ని ఇప్పటికే బయటపెట్టుకున్నాడు.

ఈ ఫాసిస్టు ఎజెండాకు ప్రత్యామ్నాయాన్ని చూపడంలో డెమొక్రాట్లు ఘోరంగా విఫలమయ్యారు. భారీగా పెరిగిన జీవన వ్యయం, ధరల పెరుగుదల, ఉద్యోగ అభద్రత, ఇవన్నీ అమెరికన్లను పట్టి పీడిస్తున్న సమస్యలు. వీటికి మూలమైన నయా ఉదారదవాద విధానాలను ఇరు పార్టీలు బలపరుస్తున్నాయి. కాబట్టి ఆ విధానాలపై చర్చ జరగకుండా ఇతర అంశాలపైనే ఇరు పార్టీలు ఎక్కువగా వాదులాడుకున్నాయి. ట్రంప్ నిరంకుశత్వం, ఫాసిస్టు స్వభావం గురించి విమర్శిస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణకు తామే యోధులమన్నట్లుగా డెమొక్రాట్లు ప్రచారం చేయగా, అమెరికన్ల సకల దుస్థితికి బైడెన్ ప్రభుత్వ అసమర్థ నిర్వాకమే కారణమని ప్రతి సభలోనూ ట్రంప్ ఊదరగొట్టాడు.. నిరుద్యోగ సమస్య పెరిగిపోవడానికి లాటినోలు, ఆఫ్రో అమెకిన్లు, ఇతర దేశాల నుంచి వచ్చిన వలసవాదులే కారణమని నిందించాడు. తాను అధికారంలోకి వస్తే వారిని దేశం నుంచి వెళ్లగొడతానంటూ భావోద్వేగాలను రెచ్చగొట్టారు. డెమొక్రాట్లు దీనిని దీటుగా ఎదుర్కోడానికి బదులు ప్రజాస్వామ్యం గురించి నొక్కి చెప్పడానికే పరిమితమయ్యారు. హారిస్ ఉపాధ్యక్షురాలిగా ఉన్న ప్రభుత్వం అనుసరించిన విధానాలకు ఎన్నికల్లో ఆమె ఇచ్చిన హామీలకు ఎక్కడా పొంతన లేకపోవడంతో ప్రజలు ఆ పార్టీ పట్ల విశ్వాసం కోల్పోయారు.. డెమొక్రాట్లకు గట్టి మద్దతుగా ఉన్న రాష్ట్రాలు, దేశవ్యాప్తంగా ఉన్న మైనారిటీలు అరబ్, లాటినో, ఆఫ్రో – అమెరికన్లు, హిస్పానిక్ తదితర సెక్షన్లతోపాటు యువ ఓటర్లు డెమొక్రాట్ల పట్ల విముఖత చూపడానికి ఇదొక కారణం. ఈ ఎన్నికల్లో గుర్తించాల్సిన మరో ముఖ్యమైన అంశమేమిటంటే గత ఎన్నికలతో పోల్చితే ఈ సారి పోలింగ్ శాతం తగ్గడమే గాక, రెండు ప్రధాన పార్టీలకు పోలైన ఓట్లు కూడా తగ్గాయి. గత సారి కన్నా ట్రంప్‌కు 20 లక్షల ఓట్లు తగ్గగా,, డెమొక్రాట్లకు 13 నుంచి .14 మిలియన్ ఓట్లు తగ్గాయి. రెండు పార్టీల వ్యవస్థ పట్ల అమెరికన్లు ఎంతగా విసుగెత్తి పోయారో తెలుసుకోవడానికి ఇదొక సంకేతం. ట్రంప్ విజయం భారత్‌లోని మితవాద మోడీ ప్రభుత్వానికి సంతోషం కలిగించి ఉందొచ్చు. ట్రంప్ ను మొట్ట మొదట అభినందించినవారిలో మోడీ ఒకరు. ట్రంప్ విధానాలు భారత్‌లో పరిశ్రమలకు హానికరంగా పరిణమిస్తాయని తెలిసినా భావజాల పరమైన మిత్రత్వానికే మోడీ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు.ఇది దేశ ప్రయోజనాలకు ఎంతమాత్రమూ మంచిది కాదు.

ట్రంప్ ఫాసిస్టు ఎజెండా వర్ధమాన దేశాలకు మరింత వినాశకరంగా పరిణమించే ప్రమాదముంది. దీనిని చూసి నిరాశ చెందాల్సిన పని లేదు. ఈ విధానాలకు వ్యతిరేకంగా 'పోరాడేందుకు ప్రపంచ కార్మిక వర్గం సిద్ధం కావాలి. ఇందుకు విశాల ఐక్య పోరాటాలే మార్గం.

మహనీయుల మాట



**నువ్వు ధైర్యంగా
ఒక అడుగు ముందుకేస్తే
విజయం పది అడుగులు
ముందుకొస్తుంది.**

**- రవీంద్రనాథ్ టాగూర్,
విశ్వకవి.**

ఉపాధి హామీ ఉసురు తీస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

విశ్లేషణ

వి. వెంకటేశ్వర్లు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంపై ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. గత పదేళ్ళుగా ఉపాధి హామీ పనులుకు సరిపడా బడ్జెట్ కంటే కూడా అదనంగా నిధులు సమకూర్చామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మన రాష్ట్రంలో ఉపాధి హామీ ద్వారా పల్లెలకు పండుగ తేవాలని, గ్రామ పంచాయితీలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే రోజు 13 వేలకు పైగా పంచాయితీలలో గ్రామ సభలు జరిపి గిన్నిస్ బుక్ రికార్డు వైపు పయనిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఊదరగొట్టారు. కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టం ఉసురు తీస్తున్నాయని ప్రజలలో పని చేసే సంఘాలు వాపోతున్నాయి. ఉపాధి హామీ ద్వారా వ్యవసాయ పనులకు కూలీలు దొరకడంలేదని, పైగా వారు సోమరిపోతులుగా మారుతున్నారని, ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని గ్రామీణ సంపన్నులు మరో వాదన చేస్తున్నారు. పై వాదనలను ఒకసారి పరిశీలించి వాస్తవాలేమిటో చూద్దాం.

వామపక్ష పార్టీల ప్రోద్బలంతో 2005 యుపిఎ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. కోట్లాది మంది గ్రామీణ పేదలకు పనుల్లేని సమయంలో వలసలు నివారించడానికి ఉన్న ఊళ్ళోనే ప్రతి కుటుంబానికి ఏడాదికి 100 రోజులు గ్యారెంటీ పని కల్పించి పట్టెడన్నం పెట్టడానికి ఈ చట్టం తెస్తున్నాము. తద్వారా ఉపాధి కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం తప్ప భారీ ఆస్తులు కూడబెట్టడం కోసం కాదని చట్టంలో పొందుపరిచారు. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ చరిత్రలోనే గ్రామీణ పేదలకు ప్రతి కుటుంబానికి ఏడాదికి 100 రోజులు పని గ్యారెంటీ కల్పిస్తూ తెచ్చిన మొట్టమొదటి చట్టం ఇదే.

ఈ చట్టం బాగా అమలు జరిగిన చోట పేదల వలసలు కొంత తగ్గాయి. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం పెంచుకోవటానికి దోహదపడింది. పేదల కొనుగోలు శక్తి పెరిగింది. అంతిమంగా పేదలకు బేరమాడే శక్తిని ఈ చట్టం కల్పించింది. ఇంతటి ప్రాధాన్యత కల్గిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏటేటా బలహీన పరుస్తూ వస్తున్నది. కేంద్ర బడ్జెట్‌లో నిధులు తగ్గించడం, భారీ స్థాయిలో జాబ్‌కార్డులు తొలగించడం, చేసిన పనికి నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడం, రెండు పూటలా పని చేయాలనడం, ఆన్‌లైన్ మస్టర్ విధానం పెట్టడం, సమ్మర్ అలవెన్స్ ఎత్తివేయడం లాంటివి అనేక షరతులు పెట్టి పేదలే మాకు ఈ పని వద్దు బాబో అనేలా చేసింది. 2020-2021లో ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్‌లో రూ.లక్ష 9 వేల కోట్లు కేటాయిస్తే నేడు రూ. 81 వేల కోట్లకు కుదించింది. 2021లో వేతన రేటు రూ.255 ఉంటే నేడు రూ.305కు పెరిగింది. ఈ లెక్కన పెరిగిన వేతనం ప్రకారం బడ్జెట్‌లో కనీసం లక్షా 30 వేల కోట్లకు పెరగాలి. 2020-21లో దేశ వ్యాప్తంగా పని చేసిన కుటుంబాలు 7.55 కోట్లు ఉంటే 2023లో 4.68 కోట్లకు పడిపోయాయి. 2 కోట్ల 87 లక్షల కుటుంబాలు పని కోల్పోయాయి. 2020-21లో సగటున కుటుంబానికి 52 రోజులు పని కల్పిస్తే నేడు అది 47 రోజులకు పడిపోయింది. 100 రోజులు చేసిన కుటుంబాలు 71,97,090 వుంటే నేడు 44,97,113కు తగ్గాయి. దేశ వ్యాప్తంగా ఒక్క పని దినం కూడా నమోదు కాని పంచాయితీలు 13,467 ఉన్నాయంటే ఉపాధి హామీని కేంద్ర ప్రభుత్వం ఎంత దారుణంగా దెబ్బతీసిందో అర్థమవుతుంది.

ఈ మధ్య కాలంలో దేశంలోకెల్లా అత్యధిక జాబుకార్డులు తొలగించిన రాష్ట్రం మనదే. ప్రభుత్వ లెక్కలు ప్రకారం 2020-21లో ఉమ్మడి 13 జిల్లాల్లో 94,91,834 జాబుకార్డులుంటే నేడు 68,52,487కు తగ్గాయి. ఈ నాలుగేళ్ళలో 26,39,347 లక్షల కార్డులు (28 శాతం) తొలగించారు. మరోపక్క కేంద్ర ప్రభుత్వం జాబుకార్డులు తొలగించలేదని బుకాయిస్తున్నది. ఉదాహరణకు ఉపాధి హామీ చట్టాన్ని ప్రారంభించిన అనంతరం జిల్లా బండ్లపల్లి గ్రామంలో 2020-21లో 770 కుటుంబాలకు 52,949 పని దినాలు కల్పిస్తే అదే గ్రామంలో నేడు కేవలం 34,219 పని దినాలు నమోదయ్యాయి. ఒక్క గ్రామంలోనే 18730 పని దినాలు కోల్పోయారు. ఈ రోజు వేతనం బట్టి లెక్కిస్తే ఒకే గ్రామంలో రూ.56,19,000 లక్షలు కోల్పోయారు పేదలు. చట్టాన్ని ప్రారంభించిన గ్రామం పరిస్థితి ఇలా ఉంటే మిగిలిన గ్రామాల సంగతి చెప్పవలసిన అవసరం లేదు. కర్నూలు జిల్లా ఆదోని మండలంలో 2021లో 27,583 మందికి జాబు కార్డులుంటే నేడు 20,113 వేలకు తగ్గాయి. కేవలం ఒక్క మండలంలో 7,470 (27 శాతం) కార్డులు తొలగించారు. కాబట్టి ఆదోని ప్రాంతం నుండి భారీ వలసలు పోతున్నారు. ఈ లెక్కలన్నీ పరిశీలించ కుండా గ్రామాలలో పండుగలు చేస్తామన్న ఉప ముఖ్యమంత్రి మాటలు నీటి మూటలు తప్ప వాస్తవాలు కాదు. ప్రారంభంలో ఉపాధి నిధులలో 90 శాతం పేదలకు పని కల్పించడం ద్వారా ఖర్చు చేయాలి. 10 శాతం మాత్రమే మెటీరియల్ కోసం ఖర్చు చేయాలి. అది కూడా యంత్రాలను ఉపయోగించరాదని చట్టంలో పొందుపరిచారు. నేడు ఆ నిబంధనలకు బిజెపి మంగళం పాడి కూలీలు చేసే పనులకు వేతనం తగ్గించి కాంట్రాక్టర్లు, యంత్రాలకు ఉపాధి కల్పించడానికి 10 శాతం నుండి 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్ పెంచి పేదల కడుపు కొట్టారు. దీనిని బట్టి ఉపాధి హామీని ఎంత దెబ్బ తీశారో అర్థమవుతుంది. దీనికి ఒక మెట్టు పైకెక్కి మన రాష్ట్ర ప్రభుత్వం 13 వేల పంచాయతీలలో ఒకే రోజు గ్రామ సభలు జరిపి ఇందులో ప్రజల భాగస్వామ్యం లేకుండా...ఉపాధి నిధులతో సిమెంటు రోడ్లు, ఆసుపత్రులు ఆర్టికల్చర్‌కు ఖర్చు చేయాలని నిర్ణయం చేయడం అత్యంత దుర్మార్గం.

> **ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ చట్టానికి కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు ఏ మూలకూ చాలడం లేదు. పెరుగుతున్న డిమాండ్, కనీస వేతనాలు దృష్టిలో పెట్టుకుంటే సంవత్సరానికి సుమారు రూ.2 లక్షల కోట్లు అవసరం. రూ.48 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న ఈ దేశానికి...కోట్ల మందికి అన్నం పెట్టే ఉపాధి హామీకి రూ.2 లక్షల కోట్లు పెద్ద భారం కాదు. అదేవిధంగా 3 లక్షల కోట్లకు చేరుకుంటున్న రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 10 శాతం నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించడం లేదు. ఇప్పటికే కనీవినీ ఎరుగని నిరుద్యోగ సమస్య, వ్యవసాయ సంక్షోభం, దారిద్ర్యం, ఆకలి చావులు సంభవిస్తున్న ఈ దేశానికి ఉపాధి హామీ చట్టం ఒక వరం లాంటిది. కనుక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని అదే స్ఫూర్తితో అమలు జరిగేలా పోరాడాలి.**

వ్యవసాయ అనుసంధానం అంటే...

'ఉపాధి హామీ' పట్ల వ్యతిరేకత కలిగిన గ్రామీణ సంపన్న వర్గాలు చట్టం రావటం వల్ల వ్యవసాయ పనుల్లో కూలీల కొరత ఏర్పడిందని దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ చట్టాన్ని ఎత్తి వేయాలి లేదా వ్యవసాయానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయానికి అనుసంధానం చేయటమంటే భూస్వాముల పొలాల్లో ఉపాధి హామీ కూలీలు నాట్లు నుంచి కోతల దాకా పనిచేయాలి. వేతనాలు ప్రభుత్వం ఇచ్చే ఉపాధి నిధులు ద్వారా తీసుకోవాలి. ప్రస్తుతం అన్ని వ్యవసాయ పనుల్లో కూలీల ద్వారా చేసే పనులు తగ్గి యంత్రాలతో చేయిస్తున్నారు. ఈ లెక్కన వ్యవసాయ అనుబంధం అంటే కూలీల కోసం వచ్చిన ఉపాధి నిధులను కాంట్రాక్టర్లకు, పెత్తందార్లకు కట్టబెట్టి కూలీల కడుపుగొట్టడమే.

గడిచిన రెండు దశాబ్దాల కాలంలో వ్యవసాయ రంగంలో అనేక మార్పులు వచ్చాయి. గతంలో కుటుంబానికి వ్యవసాయంలో 170 దాకా పని దినాలు ఉంటే నేడు వ్యవసాయంలో 40-50 రోజులకు మించి దొరకటంలేదు. ఈ కారణంగా ప్రతి యేటా లక్షలాది మంది వలసలు పోయి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయాలా? వద్దా? అనే విషయాన్ని అధ్యయనం చేయడానికి 2012లో నాటి యుపిఏ ప్రభుత్వం బిజెపి పార్లమెంట్ సభ్యురాలు మిహిర్షా నాయకత్వంలో కమిటీని నియమించింది. ఈ కమిటీ దేశమంతటా పర్యటించి ఇప్పటికే వ్యవసాయానికి అనుబంధంగా భూ అభివృద్ధి, పంట కాలువలు తవ్వడం, చెరువుల పూడిక, గట్లు వేయడం, భూగర్భ జలాలు పెరగడానికి చెక్‌డ్యాంలు లాంటి 28 రకాల పనులు జరుగుతున్నాయి. కాబట్టి వ్యవసాయానికి అను సంధానం చేయనవసరం లేదని పార్లమెంట్‌కు నివేదిక సమర్పించింది. ప్రస్తుత కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆ నివేదికకు తిలోదకాలు ఇచ్చి 10 శాతం మెటీరియల్ కాంపోనెంట్‌ను 40 శాతం పెంచి యంత్రాలను ప్రవేశ పెట్టడం ద్వారా ఉపాధి హామీ నిధులను కాంట్రాక్టర్లకు కట్టబెట్టాలని చట్టాన్ని సవరించింది. మన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి పనులకు నిధులు కేటాయించకుండా పేదల కోసం వచ్చిన ఉపాధి హామీ నిధులను సిమెంట్ రోడ్లకు, ప్రభుత్వ భవనాలకు, ఉద్యాన పంటలకు, లైబ్రెరీ భవనాలకు మళ్లించి పేదలకు ద్రోహం చేస్తున్నది.

ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ చట్టానికి కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు ఏ మూలకూ చాలడం లేదు. పెరుగుతున్న డిమాండ్, కనీస వేతనాలు దృష్టిలో పెట్టుకుంటే సంవత్సరానికి సుమారు రూ.2 లక్షల కోట్లు అవసరం. రూ.48 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న ఈ దేశానికి కోట్ల మందికి అన్నం పెట్టే ఉపాధి హామీకి రూ.2 లక్షల కోట్లు పెద్ద భారం కాదు. అదేవిధంగా 3 లక్షల కోట్లకు చేరుకుంటున్న రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 10 శాతం నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించడం లేదు. ఇప్పటికే కనీవినీ ఎరుగని నిరుద్యోగ సమస్య, వ్యవసాయ సంక్షోభం, దారిద్ర్యం, ఆకలి చావులు సంభవిస్తున్న ఈ దేశానికి ఉపాధి హామీ చట్టం ఒక వరం లాంటిది. కనుక దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని అదే స్ఫూర్తితో అమలు జరిగేలా పోరాడాలి. అంతేగాక, గ్రామాలతో పాటు పట్టణాలకు విస్తరింపచేయాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి. వీటి సాధన కోసం పెద్ద ఎత్తున పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది.

/ వ్యాసకర్త వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి /

కవిత్వం

కొత్త ఆశల రెక్కలు

అక్కడ కన్నీటి సాగరాలు ఇంకిపోతున్నాయి
గుండెల్లో బడబాగ్ని గోళాలు
బద్దలవుతున్నాయి.

జాతి హననమే లక్ష్యంగా
సాగుతోన్న బాంబుల విస్ఫోటనంలో
కుప్పకూలుతున్న పసిపాపలు
నెత్తురోడుతూ మట్టిలో
కలిసినవారు కలిసిపోగా
మిగిలివున్న పాలబుగ్గల ఊపిరితిత్తుల్ని
సుళ్ళు తిరుగుతున్న తెల్ల భాస్వరం
మెల్లమెల్లగా కుళ్ళబెడుతోంది!

తినటానికి రొట్టె లేదు
తాగటానికి నీళ్ల లేవు
గుక్కెడు బురద నీళ్లతో
డొక్కలు చల్లార్చుకునే
దిక్కుమాలిన స్థితి
నిత్యం బిక్కు బిక్కుమంటోంది!

చిట్టితల్లుల బెదురు కళ్ళలో
చెదిరిపోతున్న నిదుర కలలు
ప్రపంచ శాంతి కాముకులకు
కునుకు పట్టని రాత్రుల్ని
బహూకరిస్తున్నాయి.

జరుగుతున్న విధ్వంసాన్ని
లోకం ముక్త కంఠంతో ఖండిస్తోన్నా
ఆ కాలనాగు కోరలో గానీ
నాగుని ఆడిస్తున్న
కాలయముడి బూరలో గానీ
జాలన్నది శూన్యం!
కాలిపోయిన సౌధంలో
పేలిపోయిన బాంబులా
అది మరింత వికృతంగా మారి
గుడ్లురిమి చూస్తోంది!

అయినా కాలం ఎప్పటికీ
ఒకేలా ఉంటుందనుకోవడం
మితిమీరిన అహంకారమే!
అది కాలిన గాయాల్ని ఏనాటికైనా
ఉపశాంతి కలిగించక మానదు.

అదిగో.. అక్కడ
విరిగిపడిన శిథిలాల మధ్య
విద్య నేర్చుకుందుకు
ఉరకలేస్తున్న పసిపాపలు!
చిక్కబట్టుకున్న ఆ పాలగుండెల్లో
ఇప్పుడిప్పుడే కొత్త ఆశల పావురాలు
రెక్కలు విప్పుకుంటున్నాయి
అవి తప్పక తమ ఉనికినీ మనికినీ
పదిలపరిచే నేలతల్లి స్తన్యాన్ని
అందుకొని తీరుతాయి!

- పతివాడ నాస్తిక్
సెల్ : 9441724167

జనవాక్యం

ఉచిత సిలిండర్ ఇ.కె.వై.సి తిప్పలు

ప్రస్తుతం రాష్ట్రంలో దీపం 2.0 కింద ఉచిత సిలిండర్ పథకానికి సిలిండర్ రాయితీ పొందాలంటే 'ఇ.కె.వై.సి' తప్పనిసరి. ఈ నిబంధన కారణంగా లబ్ధిదారులు పెద్ద ఎత్తున గ్యాస్ డీలర్ల దగ్గరకు వెళుతుండంతో చాలా రద్దీ తలెత్తుతోంది. దీంతో వయసు పైబడిన వాళ్ళు లైనులో నిలబడలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. వేంటనే ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలి. గతంలో గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో 'ఇ.కె.వై.సి' తీసుకోవాలనే ప్రతిపాదన వచ్చింది. తర్వాత దాన్ని అమలు చేయలేదు. ఇప్పటికైనా ఆ విధానం అమలయ్యేలా చూడాలి లేదా గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందితో అయినా 'ఇ.కె.వై.సి' తీసుకునే విధంగా ప్రభుత్వం సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేయాలి.

**- దాసం వెంకటరెడ్డి,
ఊరదాళ్ళపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా.**

తెలుగు భాషోపకారి సి.పి. బ్రౌన్

నివాళి

రేగుళ్ళ మల్లికార్జునరావు

> **తెలుగు భాష నేర్చుకోవటానికి ఆయన ఎదుర్కున్న ఇబ్బందులే, ఆయనను తెలుగు భాషా పరిశోధకుడిగా మార్చాయి. ఉద్యోగ రీత్యా మచిలీపట్నం, గుంటూరు, చిత్తూరు, తిరునల్వేలి లాంటి ప్రదేశాలలో పని చేసి, రెండవసారి మళ్ళీ కడపకు తిరిగి వచ్చి, ఎర్రముక్కపల్లె లో స్థిరపడ్డాడు. ఇలా పలు ప్రాంతాలను తిరగటం వలన, ఒక్కొక్క ప్రాంతంలో ఉండే మాండలికాలాను, భాషలోని తేడాలను, ఒకే మాటకు వివిధ ప్రాంతాలలో ఉన్న విభిన్న అర్థాలను పూర్తిగా ఆకళింపు చేసుకున్నాడు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని, తెలుగులో మొట్టమొదటి నిఘంటువును బ్రౌన్ వెలువరించాడు. నేటికీ మన పండితులందరూ దీనినే ప్రామాణికంగా తీసుకుంటున్నారు. అలానే, ఒక వ్యాకరణ గ్రంథాన్ని కూడా వెలువరించాడు. ఉత్తమమైన 693 పద్యాలను ఎంపిక చేసి పరిష్కరించి, ఇంగ్లిష్ లోకి అనువదించి 'వర్సెస్ ఆఫ్ వేమన' పేరుతో 1829లో ప్రచురించాడు. ఆ తర్వాత తెలుగులో ఉన్న భారత, భాగవత, రామాయణాలు, కావ్యాలు, చరిత్రలు, జానపద కథలు, శతకాలు మొదలైనవన్నీ సేకరించాడు.**

పరాయి గడ్డ మీద పుట్టినప్పటికి...ప్రాచీన హోదా కలిగిన మధురమైన తెలుగు భాషను నేర్చుకొని, దాని అభివృద్ధి కోసం... తన జీవితాన్నే అంకితం చేసిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ మహనీయునికి మన తెలుగు జాతి యావత్తు రుణపడి ఉందనటంలో సందేహం లేదు.

చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ 1798 నవంబర్ పదిన బ్రిటిష్ దంపతులు డేవిడ్ బ్రౌన్, కౌలీలకు కలకత్తాలో జన్మించాడు. తండ్రి కలకత్తాలోని ఫోర్ట్ విలియం కళాశాలలో బహు భాషా పండితుడిగా పనిచేశాడు. ఆయన దగ్గరే హీబ్రూ, అరబిక్, పర్షియన్, హిందుస్థానీ, సిరియక్, గ్రీకు భాషలను చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ నేర్చుకున్నాడు. తన బాల్యంలో తండ్రి సేకరించే దేశీయ పుస్తకాలను పరిష్కరించి, శుద్ధ ప్రతులు తయారు చేయటంలో సి.పి.బ్రౌన్ సహాయం చేసేవాడు. 1817 ఆగష్టు నాలుగున, ఈస్ట్ ఇండియా కంపెనీ సివిల్ సర్వీసులో మద్రాస్‌లో చేరేవరకు బ్రౌన్‌కి తెలుగు భాష ఒకటి ఉందనే విషయం తెలియదు. కొంతకాలం తరువాత తెలుగు భాషను నేర్చుకోవాలనే మక్కువ కలిగింది. బ్రౌన్ మద్రాస్ ఫోర్ట్ సెయింట్ జార్జ్ కళాశాలలో వెలగపూడి కోదండరామ పంతులు దగ్గర అక్షరాభ్యాసం చేశారు. క్రమేపీ తెలుగు భాషలోని తియ్యదనం ఆయనను అమితంగా ఆకర్షించింది. 1820 ప్రాంతంలో, ఆంధ్ర దేశంలోని ఒక మారుమూల ప్రాంతమైన కడపలో డిప్యూటీ కలెక్టరుగా చేరారు. బ్రౌన్‌కి మామూలుగానే తెలుగు నేర్చుకోవడమంటే ఉత్సాహం. దానికి తోడు ఆ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలంటే తెలుగు భాష మీద పట్టు సాధించాలి. వీరికి ముందు పని చేసిన ఉద్యోగులు...అనువాదకుల ద్వారా పదవిని నిర్వహించేవారు. కానీ అనువాదంలో మూలానికి అన్యాయం జరిగే ప్రమాదముందని గ్రహించి, ఇష్టపడి, కష్టపడి తెలుగు భాషను పూర్తిగా నేర్చుకోవటానికి సంసిద్ధుడయ్యాడు బ్రౌన్.

తెలుగు భాష నేర్చుకోవటానికి ఆయన ఎదుర్కున్న ఇబ్బందులే, ఆయనను తెలుగు భాషా పరిశోధకుడిగా మార్చాయి. ఉద్యోగ రీత్యా మచిలీపట్నం, గుంటూరు, చిత్తూరు, తిరునల్వేలి లాంటి ప్రదేశాలలో పని చేసి, రెండవసారి అనగా 1826లో మళ్ళీ కడపకు తిరిగి వచ్చి, ఎర్రముక్కపల్లె లోని 15 ఎకరాల తోట, ఒక బంగ్లాను 3 వేల వరహాలకు కొనుగోలు చేసి స్థిరపడ్డాడు. ఆ కాలంలో ఒక వరహా 4 రూపాయలతో సమానం. ఇలా పలు ప్రాంతాలను తిరగటం వలన, ఒక్కొక్క ప్రాంతంలో ఉండే మాండలికాలను, భాషలోని తేడాలను, ఒకే మాటకు వివిధ ప్రాంతాలలో ఉన్న విభిన్న అర్థాలను పూర్తిగా ఆకళింపు చేసుకున్నాడు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని, తెలుగులో మొట్టమొదటి నిఘంటువును బ్రౌన్ వెలువరించాడు. నేటికీ మన పండితులందరూ దీనినే ప్రామాణికంగా తీసుకుంటున్నారు. అలానే, ఒక వ్యాకరణ గ్రంథాన్ని కూడా వెలువరించాడు. ఫ్రెంచ్ కాథలిక్ మతగురువు అబెదుబె రాసిన 'హిందూ మేనర్స్ కస్టమ్స్ అండ్ సెర్మనీస్' అనే పుస్తకంలో వేమనను గురించిన వివరాలు తెలుసుకున్నాడు. వేమన పద్యంలోని భాష, భావం, వేగం, తీవ్రత, మూఢవిశ్వాసాల వ్యతిరేకత అన్నీ కలగలిసిన గొప్ప కవి అని బ్రౌన్ గ్రహించాడు. ఆ తరుణంలోనే వేమన రచించిన పద్యాలు 2500 వరకు సేకరించాడు. వాటిల్లో ఉత్తమమైన 693 పద్యాలను ఎంపిక చేసి పరిష్కరించి, ఇంగ్లిష్ లోకి అనువదించి 'వర్సెస్ ఆఫ్ వేమన' పేరుతో 1829లో ప్రచురించాడు. ఆ తర్వాత తెలుగులో ఉన్న భారత, భాగవత, రామాయణాలు, కావ్యాలు, చరిత్రలు, జానపద కథలు, శతకాలు మొదలైనవన్నీ సేకరించాడు. పరిష్కరణ, శుద్ధప్రతులు తయారు చేయటం కోసం పండితులను, లేఖకులను తన స్వంత డబ్బులతో నియమించుకున్నాడు. కడపలో కలెక్టర్‌గా పని చేసే రోజుల్లో తన బంగళాలోనే తెలుగు గ్రంథ పరిశోధన, పరిష్కరణ చేశారు. అందుకే దాన్ని 'బ్రౌన్ కాలేజి' అని పిలిచేవారు. బ్రౌన్ గ్రంథ రచనల్లో తోడ్పడిన పండితుల్లో జూలూరి అప్పయ్య, వఠ్యం అద్వైత బ్రహ్మయ్య, మన్నెం కనకయ్య, గరిమెళ్ల వెంకయ్య, వారణాసి వీరాస్వామి, తిరుపతి తాతాచార్యులు వంటి వారున్నారు.

ఆ నాటి పండితుల సహాయాన్ని తీసుకొని తెలుగులోని చాలా ప్రాచీన గ్రంథాలను, కావ్యాలను అందరికీ అర్థమయ్యే విధంగా పరిష్కరించాడు. దీనికోసం ఎంతోమంది పండితులను పోషించాడు. విశేషమేమంటే, ఇదంతా తన సొంత ధనంతోనే నిర్వహించాడు. పేద ప్రజలకు ధన సహాయం చేసేవాడు. ఆయనలోని ధార్మిక దృక్పథం, పుస్తక ప్రచురణలకు అయిన ఖర్చుల వలన బ్రౌన్ ఆర్థికంగా దెబ్బతిన్నాడు. అప్పులు కూడా చేశాడు. ఈస్ట్ ఇండియా కంపెనీ వారికి వీరి ధోరణి నచ్చక 1834లో ఉద్యోగం నుండి తీసివేశారు. మరలా కొంతకాలం తరువాత, కంపెనీ వారికి పర్షియన్ అనువాదకుడిగా, 1837లో ఇండియాకు వచ్చాడు. నిజానికి అది ఒక మిష మాత్రమే! అసలు కారణం, ఆయనకు భారత దేశపు సంస్కృతి, భాషల పట్ల వ్యామోహం తీరకపోవటం వలన ఏదో ఒక రూపంలో ఈ దేశానికి వచ్చి తెలుగు భాషకు నూతన జవసత్వాలను తేవటం! అలా వచ్చిన ఆయన, అనుక్షణం తెలుగు భాష అభివృద్ధి కోసం అహోరాత్రులు కృషిచేశాడు.

ఉద్యోగ బాధ్యతలు ఒక వైపు, తెలుగు భాషా సేవ మరొక వైపుగా ఆయన జీవితం సాగింది. ఇందులో పడి ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించలేదనే విమర్శలను సైతం ఆయన ఎదుర్కొన్నాడు. 1854లో ఉద్యోగ బాధ్యతల నుండి విముక్తుడైన తరువాత, 1865లో లండన్ యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసరుగా పనిచేశాడు. లండన్ నుండి ఆయన ఇండియాలోని భాషా ప్రేమికులతో తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలను కొనసాగించాడు. తెలుగు బైబిలు అనువాదంలో కూడా బ్రౌన్ ముద్ర ఉంది. తెలుగు, బైబిల్ లోనూ క్రైస్తవుల వ్యావహారికంలోనూ పలికే సిలువ, పరిశుద్ధాత్మ, స్తోత్రం, స్తుతి, సువార్త, సన్నుతి, కలుగునుగాక, ప్రభువు నామమునకు, నీకు స్తోత్రం లాంటి పదాలు నేటికీ ప్రామాణికంగా నిలిచాయి. తెలుగు బైబిలు అనువదించి, పరిశీలనార్థం లండన్‌కు పంపించారు. ఆ గ్రంథాన్ని గోర్టిన్, ప్రిబెట్ అనేవాళ్లు 1857లోనూ, వార్ట్‌లా, జాన్‌హే అనేవాళ్లు 1860లో తమ పేర్లతో ముద్రించుకున్నారు. ఎక్కడా బ్రౌన్ పేరును ప్రస్తావించనే లేదు. బ్రౌన్ రచనలన్నీ రెవరెండ్ టైలర్ 1857, 1860, 1862 సంవత్సరాల్లో మూడు సంపుటాలుగా తయారు చేసి, ఫోర్ట్ సెయింట్ జార్జ్ గెజిట్ ప్రెస్‌లో ముద్రించారు. తెలుగు భాషా సేవ కోసం ఆ జన్మ బ్రహ్మచారిగా ఉన్న ఈ మహనీయుడు, 1884 డిసెంబరు 12న వెస్ట్‌బార్న్ గ్రోవ్‌లో తన 86వ ఏట మరణించాడు.

తెలుగు భాష, సంస్కృతి పట్ల ఆయనకున్న మక్కువ ఆంధ్రప్రదేశ్ సాహిత్య రంగంపై చెరగని ముద్ర వేసింది. ఆయన రచనలు తెలుగు సాహిత్యం యొక్క గొప్ప వారసత్వంగా రాబోయే తరాలకు స్ఫూర్తిని, జ్ఞానాన్ని అందిస్తూనే ఉంటాయి.

★

ఇ- వేలం నోటీసు
(వరద నీటితో దెబ్బతిన్న ఆటోమొబైల్స్ విడిభాగాలు మరియు ఇతర వస్తువుల స్టాక్)

వరద నీటితో మెసెర్స్. **అడ్వాన్స్ జెన్యూన్ ఆటో పార్ట్స్ అండ్ మెసెర్స్. అడ్వాన్స్ ఆటో పార్ట్స్ (సర్వే నిర్వహించేది : కెవిస్ రావు ఐవిస్ అండ్ ఎల్ఎ)** కు చెందిన ఆటోమొబైల్స్ విడిభాగాలు మరియు ఇతర వస్తువులను ఖచ్చితంగా **"ఎక్కడ ఉంది" ఆధారంగా, 'ఏక మొత్తం ఆధారంగా'** ఆసక్తిగల కొనుగోలుదారుల నుండి ఇ- వేలం ఫారమ్‌లు ఆహ్వానించడమైనది. పై పదార్థాల నివృత్తిని డో.నం.6-123, పాత అన్నపూర్ణ గోడౌన్స్, ఎస్ఇఆర్ సెంటర్ (బస్టాప్ వెనుక) ప్రసాదంపాడు-521108లో శ్రీ. నితిన్ కుమార్ -8810331841 నుండి ముందస్తు అపాయింట్‌మెంట్ తీసుకున్న తర్వాత **08.11.2024** నుండి **15.11.2024** మధ్య తనిఖీ చేయవచ్చు. **16.11.2024**న ఇ వేలం నిర్వహించబడును. ఇ వేలం ఫారముల కొరకు శ్రీ. ఖుషి, మొ.-9990857386 ను సంప్రదించగలరు.

సాల్వార్ సెట్టిలర్స్ ప్రైవేట్ లిమిటెడ్
(వేలం నిర్వహించేవారు)
చిరునామా : 203, 2వ అంతస్తు, ఉషా కిరణ్ బిల్డింగ్, అజాద్‌పూర్ కమర్షియల్ కాంప్లెక్స్, ఢిల్లీ-110033 లేదా వెబ్‌సైట్ : **www.salvorsettlers.com** నుండి డౌన్లోడ్ చేసుకోగలరు. ఇ -వేలం ఫారములు సమర్పించుటకు చివరి తేది : 16.11.2024, మ.12.30 గం. కు ముందు

20 ఏళ్లలో 4 లక్షల మంది రైతుల ఆత్మహత్య

- పదేళ్లలో ఒక్క మహారాష్ట్ర రైతుకూ రుణమాఫీ కాలేదు
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ ధావలే

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మహారాష్ట్రలో 20 ఏళ్లలో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అయితే పదేళ్లలో ఒక్క రైతుకూ రుణమాఫీ కాలేదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్ ధావలే పేర్కొన్నారు. 'ఎన్నికల్లో రైతులు ఎక్కడ ఉన్నారు?' అనే శీర్షికతో 'ది హిందూ' పత్రిక నిర్వహించిన పోల్ ఎడిషన్ సెషన్‌లో అశోక్ ధావలే మహారాష్ట్ర రైతు సమస్యలను లేవనెత్తారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి పరాజయాన్ని ఎదుర్కొనేందుకు ప్రధాన కారణాల్లో రైతు అంశం ఒకటి అని అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై రైతులు వైఖరి ఏ విధంగా ఉందో, ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోని బిజెపి కూటమి సర్కార్‌పై రైతులు అలానే ఉన్నారని తెలిపారు.

'ఉల్లి, సోయాబీన్, పత్తి, చెరకు, పాల రైతుల ఆగ్రహం మహారాష్ట్ర అంతటా విస్తరించింది. గత కొన్నేళ్లుగా దేశంలోనే అత్యధిక సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న రాష్ట్రాల్లో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉండటం చాలా పెద్ద విషాదం. పాలకులు సిగ్గుతో తలవంచుకోవాల్సిన సమయం ఇది. 20 ఏళ్లలో రాష్ట్రంలో కనీసం 4 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు' అని ధావలే పేర్కొన్నారు. మహారాష్ట్రలో ఒకప్పుడు సోయాబీన్ క్వింటాల్‌కు రూ.11 వేలకు విక్రయించేవారని గుర్తు చేశారు. 'సోయాబీన్‌ను దిగుమతి చేసుకోవడం ప్రారంభించినప్పుడు కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ని క్వింటాల్‌కు రూ.4,892గా నిర్ణయించింది. అంటే సోయాబీన్ రైతు ఒక్క క్వింటాల్‌కు రూ.6,000 నష్టపోతున్నారు. అదేవిధంగా, పత్తి ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.7,100 నుండి రూ.7,500 మధ్య ఉంటుంది. పత్తి రైతులకు క్వింటాల్‌కు రూ.6,000 కంటే తక్కువ ఆదాయం వస్తోంది. చెరకు, పాడి పరిశ్రమకు న్యాయమైన, లాభదాయకమైన ధర (ఎఫ్‌ఆర్‌పి) వారికి దగ్గరగా కూడా లేదు. మహారాష్ట్రలో పాడి రైతులు లక్షల్లో ఉన్నారు. గతంలో పాడి రైతులకు లీటరుకు రూ.34 వచ్చేది. ప్రస్తుతం లీటరుకు రూ.24కు పడిపోయింది. మహారాష్ట్రలో ఉల్లి ఎగుమతిని నిషేధం ఉన్నందున ఉల్లి రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఈ ప్రభుత్వం గుజరాత్ నుండి ఉల్లి ఎగుమతికి అనుమతినిచ్చింది. టమోటాల పరిస్థితి కూడా అలాగే ఉంది' అని ధావలే నొక్కి చెప్పారు. 'మహారాష్ట్రలో బిజెపి నేతృత్వంలోని మహాయుతి కూటమి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలనే అనుసరిస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలు ఉన్నచోట రైతులకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన నుంచి కూడా లబ్ధి చేకూరడం లేదు. మహారాష్ట్రలో రూ.7 వేల కోట్ల నీటిపారుదల కుంభకోణానికి మహాయుతి ప్రభుత్వంలోని పెద్ద నాయకులే బాధ్యులు' అని ఆయన నొక్కి చెప్పారు.

అశోక్ ధావలే

అసెంబ్లీకి వెళ్లడం లేదు

(మొదటిపేజీ తరువాయి)

భూములు కొన్నామని పేర్కొన్నారు. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు పెడుతున్నారని ప్రచారం చేస్తున్నారని, వైజాగ్ స్టీల్ ప్లాంటు కోసం ఇప్పటికే మిట్టల్ స్టీల్ ప్లాంటు పనులు రూ.1.40 లక్షల కోట్లతో ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇదే అంశంపై అక్కడి ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, తమ దగ్గర ప్లాంటు పెడుతుంటే ఎవరికి పెడుతున్నారని అన్నారు. స్టీల్ ప్లాంటును కాపాడే పని చేయకుండా టిడిపి ప్రభుత్వం ఇటువంటి తప్పుడు ప్రకటనలు చేస్తోందని పేర్కొన్నారు. వైసిపి కార్యకర్తలపై కేసులు పెడితే వాటిని న్యాయపరంగా ఎదుర్కొనేందుకు వైసిపి అండగా ఉంటుందని పేర్కొన్నారు. న్యాయ సహాయం కోసం ఫోన్ నెంబర్లను విడుదల చేశారు.

కృష్ణా, గుంటూరు, గోదావరి గ్రాడ్యుయేట్ ఎన్నికలను బహిష్కరిస్తున్నాం

కృష్ణా గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఈ రెండుచోట్ల పోటీ చేయాలనుకున్నామని అందుకు తగిన అవకాశం లేకుండా వైసిపిలో క్రియాశీలకంగా వ్యవహరించదగిన వారిని అరెస్టులు చేసి జైళ్లలో పెడుతున్నారని, అందువల్ల ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. గురువారం తన కార్యాలయంలో కృష్ణా, గుంటూరు జిల్లాల నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. ఇటువంటి సమయంలో పోటీ నుండి తప్పుకోవాలని నిర్ణయించినట్లు జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. అంతకుముందు ఇదే విషయాన్ని మాజీ మంత్రి పేర్ని నాని తదితరులు వెల్లడించారు.

విద్యుత్ రంగాన్ని ధ్వంసం చేశారు

(మొదటిపేజీ తరువాయి)

పెట్టె ఖాళీ చేశారన్నారు. రాష్ట్రంలో అన్ని రోడ్లు గుంతలమయం చేశారని, రూ.860 కోట్లతో సంక్రాంతి నాటికి గుంతలను పూడుస్తామన్నారు. సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిత్వ హననానికి పాల్పడితే ఊరుకోబోమని హెచ్చరించారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, హోంశాఖ మంత్రి వంగలపూడి అనితపై వైసిపి నాయకులు ఇష్టానుసారంగా పోస్టులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల వ్యక్తిత్వాన్ని హననం చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. హద్దులు మీరి ప్రవర్తిస్తే ఊరుకునేది లేదన్నారు. కూటమి పార్టీ కార్యకర్తలు కూడా ఆడబిడ్డలపై అసభ్యకరమైన పోస్టులు పెట్టొద్దన్నారు. రాజకీయాలు గౌరవప్రదంగా ఉండాలని చెప్పారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.15 వేల కోట్లు గ్రాంటు అని, అప్పు కాదన్నారు. విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించే దిశగా సబ్‌స్టేషన్లకు శ్రీకారం చుట్టామని చెప్పారు. రాజధానిలో అండర్ గ్రౌండ్ విద్యుత్ సరఫరాను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. జెన్‌కో ఎమ్‌డి కెవిఎన్ చక్రధర్ బాబు వందన సమర్పణ చేసిన ఈ కార్యక్రమంలో మంత్రులు పి నారాయణ, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, గుమ్మడి సంధ్యారాణి, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ప్రసంగించారు. ట్రాన్స్‌కో జెఎమ్‌డి కీర్తి చేకూరి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం చెల్లించాలి

(మొదటిపేజీ తరువాయి)

కబురు లేదన్నారు. ఎపి అర్బన్ సిటిజన్ ఫెడరేషన్ కన్వీనర్ సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజలకు నిత్యావసరమైన మందులకు ప్రాధాన్యత తగ్గించి, నాణ్యమైన, చవకైన మద్యానికి ప్రాధాన్యత ఇచ్చి అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. జిపిఎస్‌లో మెడికల్ రిప్రజెంటేటివ్‌లను ట్రాక్ చేయడానికి వాళ్లేమైనా దొంగలా? అని ప్రశ్నించారు. చట్టాలను అమలు చేయకుండా సొంత లాభాలే ముఖ్యంగా పనిచేసే యాజమాన్యాలే దొంగలని పేర్కొన్నారు. కరోనా సమయంలో వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్న సమయంలోనూ వేల కోట్లు ఆర్జించిన సంస్థలు ఏవైనా ఉన్నాయంటే అవి ఫార్మా కంపెనీలేనని చెప్పారు. ప్రజలపై ఈ సంస్థల దుర్మార్గాలను ఎపిఎంఎస్ఆర్‌యు, ఎఫ్ఎంఆర్ఎఐలు అడ్డుకుంటున్నాయన్నారు. అర్బన్ సిటిజన్ ఫెడరేషన్ తరపున యూనియన్ డిమాండ్లకు పూర్తి మద్దతును తెలిపారు.

మరోవైపు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక కోడ్‌లను అమలు చేయాలని చూస్తుందన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. మెడికల్ రిప్రజెంటేటివ్‌లు చేసే ఏ ఉద్యమానికైనా, ఏ డిమాండ్లకైనా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పూర్తి మద్దతు ఇస్తారన్నారు. వేజ్ బోర్డు ఏర్పాటు చేసి, వీరిని హై స్కిల్డ్ వర్కర్స్‌గా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యూనియన్ డిమాండ్లపై ఈ నెల 11 నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ప్రభుత్వ రంగంలో ఫార్మా సంస్థలను స్థాపించాలని కోరారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కుమార్ యూనియన్ డిమాండ్లను వెల్లడిస్తూ... వేజ్ బోర్డు ఏర్పాటు చేసి మెడికల్ రిప్రజెంటేటివ్‌లను హైలీ స్కిల్డ్ వర్కర్స్‌గా గుర్తించి నెలకు రూ.26 వేలు వేతనం చెల్లించాలన్నారు. వీరికి చట్టబద్ధమైన పని విధానాలు రూపొందించాలని కోరారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి కార్మిక చట్టాలను అమలు చేయడం, సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ చట్టాన్ని అమలు చేయని యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడం, ప్రభుత్వ రంగంలో ఫార్మా కంపెనీలను పునరుద్ధరించడం, మందులు, వైద్య పరికరాలపై జిఎస్‌టి ఎత్తివేయడం, ఆరోగ్య రంగానికి జిడిపిలో 5 శాతం నిధులు కేటాయించడం వంటి డిమాండ్ల సాధనకు ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యూనియన్‌కు జనవిజ్ఞాన వేదిక నాయకులు శ్రీనివాసరావు, ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ నాయకులు ఎంఎ ఆంజనేయులు, షాపు ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు వెంకటేశ్వరరావు తదితర సంఘాల నాయకులు పూర్తి మద్దతును తెలిపి ధర్నాలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎంఎస్ఆర్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకట్రావు, ఉపాధ్యక్షులు యువి కృష్ణయ్య, సంయుక్త కార్యదర్శి యువి రవికుమార్, ఇతర నాయకులు కోటేశ్వరరావు, ప్రసాద్, చంద్రమౌళి, సత్యరాజు, వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు దుర్గారావు, సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు మోడీ ప్రభుత్వ కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

ప్రైవేటీకరణ ప్రయత్నాలు ఆపలేదని పేర్కొన్నారు. ఆపుతామని ప్రకటించిన తెలుగుదేశం, జనసేన కూటమి నేతలు చిత్తశుద్ధితో కేంద్రంపై ఒత్తిడి చేయడం లేదని విమర్శించారు. ఉద్యోగులకు సర్వే పేరుతో మోసపూరిత విఆర్ఎస్ ప్రకటించిందని, కాంట్రాక్టు కార్మికులను తొలగించడానికి ప్రయత్నించడం, సెయిల్ విలీన ప్రకటన నుండి వెనక్కు తగ్గడం కేంద్రం కుట్రలకు అద్దం పడుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం, మోడీపై ఒత్తిడి తీసుకొచ్చి విశాఖ ఉక్కు పరిరక్షణకు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని పేర్కొన్నారు. కేవలం ప్రకటనలతోనే సరిపెడుతున్నారని, ఇప్పటికైనా ప్రైవేటీకరణ ప్రతిపాదనలను ఉపసంహరించకున్నట్లు కేంద్రం స్పష్టమైన ప్రకటన చేయాలని, ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. విఆర్ఎస్ ఆలోచన విరమించుకోవాలని, సొంత గనులు కేటాయించాలని, దీనికోసం తెలుగుదేశం ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని, విశాఖ ఉక్కును ఆదుకోవడానికి బదులుగా అనకాపల్లి జిల్లాలో మిట్టల్ ఆధ్వర్యంలో ఉక్కు ఫ్యాక్టరీ పెడతామనడం విశాఖ ఉక్కును దెబ్బతీయడానికేననడంలో సందేహం లేదని పేర్కొన్నారు.

ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కడప ఉక్కు ఫ్యాక్టరీని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పారిశ్రామిక విధానంలో కడప ఉక్కు ప్రస్తావన కూడా లేదని, కేంద్ర విద్రోహానికి ఇదొక మచ్చుతునకని తెలిపారు. కర్నూలు జిల్లా కప్పట్రాళ్ల ప్రాంత గ్రామాల్లో యురేనియం తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందన్నారు. స్థానిక ప్రజలు పెద్దయెత్తున ఉద్యమం చేపట్టడంతో అధికార కూటమి నేతలు తవ్వకాలు లేవని చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారని పేర్కొన్నారు. యురేనియం తవ్వకాల వల్ల భవిష్యత్‌లో అనేక ప్రమాదాలు ఉన్నాయని, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నందున తవ్వకాలు నిలిపేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేయాలని కోరారు. స్థానిక ప్రజలు చేస్తున్న ఆందోళనకు వామపక్ష పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కృష్ణానది, బుడమేరు, గోదావరి వరదలతో లక్షల మంది ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, వరద బాధితుల సహాయం అందరికీ ఇంకా పూర్తిగా అందలేదని పలుచోట్ల బాధితులు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. మళ్లీ మళ్లీ దరఖాస్తులు పెడుతున్నారని, అయినా పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఒక్క వరద బాధితుడికి సాయం అందేలా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

'అభయ' కేసు బెంగాల్ వెలుపలకు బదిలీ చేయం : సుప్రీం

న్యూఢిల్లీ : ఆర్‌జి కర్ ఆసుపత్రిలో మెడికో (అభయ) అత్యాచారానికి, హత్యకు గురైన కేసును పశ్చిమ బెంగాల్ వెలుపలకు బదిలీ చేయడానికి సుప్రీంకోర్టు గురువారం నిరాకరించింది. 'కేసు విచారణ ప్రారంభించండి. పశ్చిమ బెంగాల్ వెలుపలకు మేం బదిలీ చేయం. అది మన సొంత న్యాయవ్యవస్థపైనే అనుమానాలకు తావిస్తుంది' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ స్పష్టం చేశారు. కేసును బెంగాల్ వెలుపలకు బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌ను ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న ఈ కేసు విచారణను పక్కదారి పట్టించడానికి లేదా విచారణను జాప్యం చేయడానికి ఒక ఎత్తుగడగా భావించవచ్చునని సుప్రీంకోర్టు పేర్కొంది.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
बैंक ऑफ महाराष्ट्र
Bank of Maharashtra
ONE FAMILY ONE BANK
విజయవాడ బ్రాంచ్, 11-25-18, కె.టి.రోడ్డు, విజయవాడ-520001

(రూల్-8(1)) స్వాధీనతా ప్రకటన

ఏదైతే, దిగువ సంతకందారులు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల సెక్షన్ 13 యొక్కఉప-సెక్షన్ (12) క్రింద సంక్రమించిన అధికారాలనువినియోగిస్తూ సదరు నోటీసులో పేర్కొన్న పూర్తి మొత్తం **రూ.1,80,91,199.64/- (రూపాయలు ఒకకోటి ఎనబైలక్షల తొంబైఒకవేల ఒకవంద తొంబైతొమ్మిది & అరవైనాలుగు పైసలు మాత్రమే)** ప్లస్ 29.09.2024 వరకు లెక్కించని వడ్డీ రూ.7,54,162.00 (రూపాయలు ఏడులక్షల యాభైనాలుగువేల ఒకవంద అరవై రెండు మాత్రమే) మరియు 01.03.2024 నాటి నుండి (అన్ని ఖాతాలకు 2% పెనాల వడ్డీతోకలిపి) సిసి కొరకు 15.30%, డబ్ల్యుసిటిఎల్ కొరకు 10.50%, జిఇసిఎల్ కొరకు 11.25% మరియు ఎఫ్ఐటిఎల్ కొరకు 9.60% దానిపై వడ్డీ ప్లస్‌వ్యయాలు మరియు ఇతర చార్జీలతో తిరిగిచెల్లించమని రుణగ్రహీతలు & హామీదారులను కోరుతూ **1) మెసర్స్ సాయి గణేష్ ట్రేడర్స్,** ప్రొప్రైటర్- జొన్నలగడ్డ మనోజ్ కుమార్ **(రుణగ్రహీత)** తండ్రి జొన్నలగడ్డ భాస్కర్ రావు, సర్వే నెం.39, వాటర్ ట్యాంక్ పక్కన, ఎన్‌టిఆర్ సర్కిల్, మెయిన్ రోడ్, పంచాయితీ ఆఫీసు, వెలగపూడి, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా 522503 మరియు నివాసం: డి.నెం.2-108/ఏ/1, పంచాయితీ ఆఫీస్ స్ట్రీట్, వెలగపూడి, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా-522503, **2) శ్రీ.జొన్నలగడ్డ భాస్కర్ రావు(గ్యారంటర్),** డి.నెం.2-108/ఏ/1, పంచాయితీ ఆఫీస్ వీధి, వెలగపూడి, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా 522-503 , **3) శ్రీ.ఓభిలినేని ప్రవీణ (గ్యారంటర్),** డి.నెం.2-108/ఏ/1, పంచాయితీ ఆఫీస్ వీధి, వెలగపూడి, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా- 522503, **4) శ్రీ. అబ్బూరు శ్రీనివాసరావు (గ్యారంటర్),** 2-30, శివాలయ వీధి, దామలూరు, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణా జిల్లా 521180 వారికి **01.03.2024 తేదీ నాటికి** డిమాండు నోటీసును జారీ చేసింది.

రిజిష్టర్డు పోస్ట్/ స్పీడ్ పోస్టు ద్వారా నోటీసు పంపబడినది. రుణగ్రహీత/తాకట్టుదారులు/హామీదారులు పూర్తి బకాయి మొత్తంను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు, హామీదారులు మరియు సాధారణ ప్రజలకు ప్రకటన ద్వారా తెలియపరచడమేమనగా దిగువ సంతకందారులు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలతో దిగువ పేర్కొన్న ఆస్తులను **06.11.2024**న స్వాధీనంలోకి తీసుకున్నారు.

ప్రత్యేకంగా రుణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరపరాదని, ఒకవేళ ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, విజయవాడ బ్రాంచ్** వారికి పై పేర్కొన్న మొత్తాలను చెల్లించిన పిమ్మటనే జరుపవచ్చును. సెక్యూర్డు ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని 8లోని సబ్-సెక్షన్‌పై రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించారు. బ్యాంకుకు తాకట్టుపెట్టిన ఆస్తులు మరియు బ్యాంకుచే స్వాధీనంలోకి తీసుకున్న వివరాలు దిగువ విధంగా కలవు:

తనఖా పెట్టిన ఆస్తుల వివరణ:

ఎగ్జిక్యూటెంట్స్ పేరు: శ్రీ జొన్నలగడ్డ భాస్కర్ రావు:
వెలగపూడి గ్రామం మరియు గ్రామపంచాయత్, మండడం సబ్ రిజిస్టర్ ఆఫీసు, గుంటూరు రెవెన్యూ జిల్లా, అమరావతి రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని డి.నెం.72 యొక్క ఫార్మింగ్ పార్ట్ 1000చ.గ.ల విస్తీర్ణంతో ఖాళీ నివాసిత ప్లాట్, టౌన్‌షిప్ నెం.10, సెక్టార్ నెం.99, కాలనీ నెం.464, బ్లాక్ నెం.1718, ప్లాట్ నెం.9, సబ్ డివిజన్-సి 18 (10-99-464-1748-9-సి 18) మరియు సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.10-99-464-1748-10-సి18, దక్షిణం: 25.0 మీటర్ల రోడ్డు, పడమర: ప్లాట్ నెం.10-99-464-1748-8-సి18, ఉత్తరం: 15.6 మీటర్ల రోడ్డు. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దులు మరియు విస్తీర్ణంలో 1000 చ.గ.లు లేదా 836.1270 చ.మీ.ల నివాస స్థలంలో అన్ని ఇతర సౌలభ్య హక్కులు ఉన్నాయి.

తేది: 06.11.2024 — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ — విజయవాడ బ్రాంచ్, విజయవాడ జోన్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్
(గతంలో ఓరిక్స్ ఆటో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా పేర్కొనబడినది)
(ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ)
ORIX
నమోదిత కార్యాలయం : ప్లాట్ నం. 94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంధేరి - కుర్లా రోడ్డు, అంధేరి (ఇ), ముంబై - 400 059
Tel.: + 91 22 2859 5093 / 6707 0100 | Fax: +91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

స్వాధీనతా నోటీసు
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, రూల్ 8(1))

ఏదైతే, **ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్** యొక్క ఆధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, క్రింద మరియు సెక్షన్ 13(12) రూల్ 3 తో చదువుతూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ **28.08.2024**న డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. పిలువబడిన రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/తనఖాదారులు **శ్రీనివాసరావు సిక్కకొల్లి, పరమేశ్వరి శిఖకొల్లి, మెసెర్స్. శ్రీ హనుమాన్ ఎంటర్‌ప్రైజెస్,** నోటీసులో పేర్కొన్న మొత్తాని చెల్లించడానికి ఉన్న **రూ.1,21,71,502.03/- (ఒక కోటీ ఇరవై ఒక్క లక్షల డెభై ఒక్క వేల ఐదు వందల రెండు రూపాయల మూడు పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో చెల్లింపు/రియలైజేషన్ తేది వరకు తిరిగి చెల్లించాలని పేర్కొంటూ డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది.

1. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు పేర్కొన్న నోటీసులో ఉన్న మొత్తంతో పాటు తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలను తిరిగిచెల్లించుటలో విఫలమైనారు,
2. రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా ఆధీకృత అధికారి అతని అధికారాలను అధ్యాయనం చేస్తూ అతను/ఆమె రూల్ 9 చదువుతూ సదరు చట్టం సెక్షన్ 13 (4) క్రింద దిగువ వివరించిన ఆస్థిని దిగువసంతకందారుడు **04.11.2024**న లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నాడు.
3. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు **ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌కు రూ.1,21,71,502.03/- (ఒక కోటీ ఇరవై ఒక్క లక్షల డెభై ఒక్క వేల ఐదు వందల రెండు రూపాయల మూడు పైసలు మాత్రమే)** చెల్లించి జరుపవలెను.
4. రియలైజేషన్/ చెల్లింపు తేది వరకు డిమాండ్ నోటీసు తేది నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి చెల్లించవలెను.

ఆస్తి వివరణ :
ఆంధ్రప్రదేశ్-522 001, గుంటూరు జిల్లా, గుంటూరు జిల్లా రిజిస్ట్రారర్, గుంటూరు సబ్ రిజిస్ట్రారర్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, కొత్తపేట, కాకుమను వారి వీధి, ప్రస్తుత మూల్యాంకనం నం.1021076303, పాత మున్సిపల్ వార్డు నం.5, బ్లాక్ నం.5, పాత మున్సిపల్ మూల్యాంకనం నం.18478/ఎ, కొత్త మున్సిపల్ మూల్యాకంనం నం.76303, డో.నం.12-15-26, ఆర్.ఎస్.నం.477లో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ విస్తీర్ణం 88 చ.గ.లు. లేదా 73.58 చ.మీ.లు. రెసిడెన్షియల్ సైట్ తో కలిపి అందులో ఆర్‌సిసి రూఫ్ భవనంతో అన్నీ సౌలభ్య హక్కులు. ఉన్న **హద్దులు : తూర్పు :** కొణితం హనుమంతరావు ఆస్తి సరిహద్దు మరియు ఈ ఆస్తి సరిహద్దు గోడ- 20 అ.లు., **పడమర :** శంకర్ రోడ్డు సరిహద్దు-20 అ.లు., **ఉత్తరం :** వామూరి రామకృష్ణ ఆస్తి సరిహద్దు-40 అ.లు., **దక్షిణం :** చెంపాలాల్ ఆస్తి సరిహద్దు-40 అ.లు.

తేది : 04.11.2024, ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ — సం/-
లోన్ ఎకౌంట్ నం.: — అధీకృత అధికారి
LN0000000014292 — ఓరిక్స్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank
శాఖా కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు - 560 068

ఏదైతే, దిగువసంతకందారు **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్** యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.

రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్** చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం.	రుణగ్రహీత పేరు / లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ / లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది / డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	చంద్ర ప్రియ రోలింగ్ షట్టర్స్ అండ్ స్టీల్ ట్రేడర్స్ మరియు ప్రియ ప్రశాంత్ దామమ్ / డో.నం.26-1-1722-8, ప్లాట్ నం.11, రోడ్డు నం.1910, వార్డు నం.26-1, కొండాయపాలెం, నెల్లూరు విజయవాడ నెల్లూరు ఆంధ్రప్రదేశ్-524 004 / 131805500977	(లోన్ డాక్యుమెంట్ / ఆస్తి డాక్యుమెంట్ లో వివరించిన ప్రకారం కవర్ చేయబడిన మొత్తం రెడసిడెన్షియల్ ఆస్తి డో.నం.26-1-1722-8, ఎస్‌వై.నం.407, మూల్యాంకనం నం.1031067468, ప్లాట్ నం.11, రోడ్డు నం.1910, వార్డు నం.26-1, మొత్తం పరిధి 2841 చ.అ.లు. కొండాయపాలెం, నెల్లూరు విజయవాడ నెల్లూరు ఆంధ్రప్రదేశ్-524004 మరియు క్రింది హద్దులు (కొలిచే ఏరియా 2841 చ.అ.లు. **హద్దులు : ఉత్తరం :** 33 అ.లు. వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ఎస్‌వై.నం.407/పి లో స్థలం, **తూర్పు :** వెంకటరావుకు చెందిన ఎస్‌వై. నం.407/పిలో ఇల్లు, **పడమర :** ఇంగిలేల మురళికి చెందిన ప్లాట్ నం.10 లో ఇల్లు. **లాంఛనప్రాయ స్వాధీనతా తేది : 5 నవంబరు, 2024**	20-12-2023 Rs. 15,30,245.00/-	నెల్లూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు) / హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 08 నవంబరు, 2024, ప్రదేశం : విజయవాడ — అధీకృత సెక్రెటరీ, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, తరపున

Utkarsh Small Finance Bank
Aapki Ummeed Ka Khaata
(A Scheduled Commercial Bank)
జోనల్ కార్యాలయం : 7-1-24/2/సి, ధన్సి సురభి కాంప్లెక్స్, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట, హైదరాబాద్-500016.
నమోదిత కార్యాలయం : ఉత్కర్ష్ టవర్, ఎన్‌హెచ్-31 (ఎయిర్‌పోర్టు రోడ్డు), సెహ్మల్‌పూర్, కాజీ సరై, హర్హువా, వారణాసి, యూపి-221 105.

బహిరంగ ప్రకటన

క్రింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క ప్రిన్సిపల్ మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ బహిరంగ ప్రకటన ద్వారా రుణగ్రహీతలకు తెలియజేయడమైంది.

క్ర సం	శాఖ పేరు	అకౌంట్ పేరు	రుణగ్రహీతలు/హామీదారుల పేరు (ఆస్తి యజమాని)	ఎన్.పి.ఎ.తేది	డిమాండ్ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం
1	హైదరాబాద్	154214000 0006464	గుజ్జుల మోజేష్, తండ్రి. నాగభూషణం (రుణగ్రహీత), గుజ్జుల సుధారాణి, భర్త. గుజ్జుల మోజేష్ (సహ రుణగ్రహీత) గుజ్జుల నాగభూషణం (సహ రుణగ్రహీత మరియు తనఖాదారులు)	03/01/2024	₹ 5,77,120/-

ఆస్తుల వివరణ : ఆంధ్రప్రదేశ్-521321, కృష్ణాజిల్లా, నందివాడ మండలం, కుదరవల్లి గ్రామం మరియు పంచాయతీ, సర్వే నం.69/1 ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్సిల్ బేరింగ్ ఇంటి నం.1-143 కొలత 222 చ.గ.లు. ఆస్తి హద్దులు : తూర్పు : పంచాయతీ రోడ్డు, పడమర : పంచాయతీ రోడ్డు, ఉత్తరం : కమ్యూనిటీ హాల్, దక్షినం : గుజ్జుల కుమారి ఆస్తి.

పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించమని సెక్షన్ 13(2) క్రింద నోటీసును జారీ చేయడమైనది. విఫలమైతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ (సెక్యూరిటీ) ఇంట్రస్ట్ యాక్ట్-2002 యొక్క నిబంధనల ప్రకారం సెక్షన్ 13(2) క్రింద జారీ తేది నుండి 60 రోజులోపు చెల్లించకపోతే నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 07.11.2024 — సం/- (అధీకృత అధికారి)
ప్రదేశం: హైదరాబాద్ — ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ఇ-వేలం అమ్మకపు ప్రకటన
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN : U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిష్టర్డు ఆఫీసు : ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలినా, ముంబయి-400 098

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిర సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

మెసర్స్ ఎల్& టి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇకమీదట **"ఎల్&టి హెచ్ఎఫ్ఎల్/ అసైనర్"**)యొక్క ఫైనాన్సియల్ వసతులను సంబంధించి దిగువ కాలమ్‌లో మరింత స్పష్టంగా పేర్కొన్న ఇఏఆర్‌సి-ట్రస్ట్-ఎస్‌సి-396 యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తున్న ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు కేటాయించింది. సదరు అసైన్‌మెంట్‌ను అనుసరించి, అసైనర్ యొక్క షూస్‌లోకి ఇఏఆర్‌సి ప్రవేశించింది మరియు సెక్యూర్డు క్రెడిటార్‌గా దీని అన్ని హక్కులను ఇఏఆర్‌సి వినియోగిస్తుంది. ఇఏఆర్‌సి, సెక్యూర్డు క్రెడిటార్‌గా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తూ SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు అందులోని రూల్స్‌ను అనుసరించి దిగువ పేర్కొన్న సెక్యూర్డు అసెట్స్‌ను స్వాధీనంలోకి తీసుకున్నారు.

ఇందుమూలంగా 15 రోజుల నోటీసును సర్వజనులకు మరియు రుణగ్రహీత మరియు హామీదారులకు ప్రత్యేకంగా ఇవ్వబడునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ వారి పేరున దిగువ వివరించిన స్థిరా సెక్యూర్డ్ అసెట్స్ తాకట్టుపెట్టినవాటిని ఏదైతే సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి (ఏఓ) ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోబడినది, దానిని "ఎక్కడ ఉన్నది మరియు అది అక్కడ అలాగే ప్రాతిపదికన" రుణగ్రహీత మరియు హామీదారుల నుండి ఇఏఆర్‌సిచే స్వీకరించబడిన ఏదేని నగదును తీసివేసి దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు/ఖర్చులతోపాటు ఇఏఆర్‌సికి బాకీయున్న ఇందు దిగువ పేర్కొన్న బకాయిల రికవరీ కొరకు విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియుధరావత్తు ప్రతి ఆస్తి కొరకు దిగువ పేర్కొనబడినవి.

వేలం కొరకు పెట్టబడిన సెక్యూర్డు అసెట్ వివరాలు :

క్ర. సం	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు	ట్రస్టు పేరు	బ్యాంకు & బ్రాంచి పేరు, ఖాతా నెంబరు & ఐఎఫ్ఎస్‌సి కోడ్	06.11.2024 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.లలో	రిజర్వు ధర (రూ.లలో)	ధరావత్తు (ఇఎండి) (రూ.లలో)	వేలం తేది & సమయం	స్వాధీనతా విధానం
1.	VJWHL19000030 / L&T HFL	1) శ్రీ కనమర్లపూడి చంద్రశేఖర్ ("రుణగ్రహీత") 2) శ్రీమతి కనమర్లపూడి ధనలక్ష్మి ("సహ-రుణగ్రహీత")	EARC TRUST SC 396	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ నారిమన్ పాయింట్	Rs. 1,15,37,423.59	Rs. 40,00,000/-	Rs. 4,00,000/-	27-11-2024 at 11:30 AM	భౌతికంగా

ఆస్తి వివరణ : నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, నర్సరావుపేట సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, నర్సరావుపేట మున్సిపాలిటీ, బరంపేట, హనుమాన్ టెంపుల్ దగ్గర, కొత్త డోర్ నెం.1-10-12, పాత డోర్ నెం.1-5-74, టిఎస్ నెం.54, పాత డి.నెం.123/ఏ1, మునిసిపల్ వార్డ్ నెం.1, పాత అసెస్‌మెంట్ నెం.136, ప్రస్తుత మునిసిపల్ అసెస్‌మెంట్ నెం.1024000187, మొత్తం 168.8487 చ.గజాలు లేదా 141.178 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు ఖాళీ స్థలం, నర్సరావుపేట, గుంటూరు జిల్లా, పిన్-522601 పరిధిలో కలదు మరియు **సరిహద్దులు : తూర్పు:** మున్సిపల్ బజార్; **పడమర:** మున్సిపల్ బజార్ రోడ్; **ఉత్తరం:** ఎస్.వెంకటేశ్వర్లు ఆస్తి; **దక్షిణం:** శ్రీ ఎం. శ్రీనుబాషా ఆస్తి.

వేలం ప్రక్రియకు సంబంధించి ముఖ్యమైన సమాచారం :

1	ముంబయి వద్ద చెల్లుబాటగునట్లు పై పేర్కొన్న ట్రస్ట్ పేరున అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) తీయవలెను.	
2	ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేది	వేలం తేదికి 1 రోజు ముందు అందవలెను
3	బిడ్స్ దాఖలుచేయు ప్రదేశం	ఇడెల్‌వీస్ హౌస్, ముంబయి వద్ద
4	వేలం ప్రదేశం (వేలం కొరకు వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	సంప్రదించు టోల్ ఫ్రీ నెంబరు	18002666540
6	ఆస్తి తనఖీచేయు తేది & సమయం	ముందస్తు అనుమతి ప్రకారం

అమ్మకపు వివరణాత్మక నియమ & నిబంధనల కొరకు, దయచేసి ఇఏఆర్‌సి వెబ్‌సైట్ అనగా., **https://auction.edelweissarc.in** లో ఇవ్వబడిన లింకును చూడండి.

ప్రదేశం : ముంబయి — సం/- అధీకృత అధికారి
తేది : 06-11-2024 — ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున
Edelweiss Asset Reconstruction

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : నెం. హెచ్.948, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్ : 0866-2433379, 2436365

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 సెక్షన్ 13 (2) ప్రకారం.కింది బ్యాంకు రుణగ్రహీతల రుణ ఖాతాలు NPAగా వర్గీకరించబడినందున, SARFAESI చట్టంలోని S13(2) క్రింద పేర్కొన్న తేదీలో బ్యాంక్ నోటీసు జారీ చేసింది. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు చివరిగా తెలిసిన చిరునామాలో నోటీసు అందించబడని దృష్ట్యా, నోటీసు సంబంధిత అందరి సమాచారం కోసం ప్రచురించబడుతోంది. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/గ్యారంటీదారులు ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు రుణ మొత్తమును బ్యాంకుకు చెల్లించవలసి ఉంటుంది. రుణగ్రహీతలు చెల్లించవలసిన రుణ బకాయిలకు హామీగా వారి పేర్ల ప్రకారము చూపబడిన సంబంధిత ఆస్తులు బ్యాంకునకు తనఖా చెయబడినవి.

1	**రుణగ్రహీతలు వివరాలు: ప్రధాన రుణగ్రహీత : ప్రధాన రుణగ్రహీత: బల్లా ప్రవీణ్ కుమార్,** S/o జూలియన్. 2. ప్రధాన రుణగ్రహీత భార్య మరియు బ్యాంక్ తనఖా పెట్టిన ఆస్తికి గిఫ్ట్ డీడ్ హోల్డర్ : **తాళ్లపురెడ్డి పద్మ** 3. ప్రధాన రుణగ్రహీత కుమారుడు మరియు బ్యాంక్ తనఖా పెట్టిన ఆస్తి గిఫ్ట్ డీడ్ హోల్డర్ : **బల్లా జోసెఫ్. నోటీసు. డిమాండ్ నోటీసు తేదీ:30-10-2024 మెయిన్ బ్రాంచి నందలి లోన్ నెం.01-2213-00-2077లో బకాయి మొత్తం: రూ.48,02,216/-** ది.30-10-2024 నాటికి. **ఆస్తి వివరణ: ప్రాపర్టీ హోల్డర్:** బల్లా ప్రవీణ్ కుమార్, మరియు ఆస్తి యొక్క తదుపరి పక్షాలు :- తల్లాపురెడ్డి పద్మ మరియు బల్లా జోసెఫ్. డోర్ నెం.32-25-81A, యర్ర మేడ దగ్గర, నిమ్మ తోట సెంటర్, మొగల్రాజపురం, విజయవాడ-10. మొఘల్‌రాజపురం గ్రామంలోని RSనెం.10లో 108 చదరపు గజాల (పత్రాల ప్రకారం125 చ.గజాల ప్రకారం) ఆస్తి మరియు (G+2) RCC% భవనం. అసెస్‌మెంట్ నెం.1073104359 (పాత అసిస్ట్ నం.210860). పటమట సబ్ రిజిస్ట్రీ కింద డాక్ నెం.33/1977, 1660/2004, 880/2005 మరియు మరియు గిఫ్ట్ డీడ్ 5241/2008. (NPA) **నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ ది.08-05-2009 నుండి.**
2	**రుణగ్రహీతలు వివరాలు: మరణించిన ప్రధాన రుణగ్రహీత, రాజగిరి దుర్గాంబ,** W/o వెంకటరావు కుటుంబ సభ్యులు 1. కుమార్తె: **బెవర కన్న తల్లి** 2. సహ రుణగ్రహీత: **రాయన తావేటేశ్వరి.** బ్యాంక్ బకాయిల రికవరీ తర్వాత, 23-10-2019న గౌరవనీయులైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, విజయవాడలోని OS నెం.210/2009లోని తీర్పు ప్రకారం తనఖా ఆస్తిలో ఇంటర్‌లు కలిగి ఉన్న ఇతరులు. 3. మరణించిన వారి కుటుంబ సభ్యులు, ఆస్తి యొక్క తదుపరి వడ్డీ పార్టీ, **బయానా గురు ప్రసాద్,** S/o గురు మూర్తి. 1.భార్య: **బాయన వెంకట లక్ష్మి** 2. కూతురు: **రూపా సంతోషి 4. బాయన శ్రీనివాసరావు,** S/o **గురు మూర్తి,** ఆస్తి యొక్క తదుపరి వడ్డీ. **5. బాయన శివ కుమార్,** S/o గురు మూర్తి, ఆస్తి యొక్క తదుపరి ఆసక్తి పార్టీ **6. బయన కృష్ణ ప్రభాకర్,** S/o గురు మూర్తి, ఆస్తి యొక్క తదుపరి వడ్డీ పార్టీ **7. బంకా లక్ష్మి పూర్ణ చంద్రావతి,** W/o కనకయ్య పాత్రుడు, తదుపరి ఆస్తి యొక్క ఆసక్తి పార్టీ. **డిమాండ్ నోటీసు తేదీ:29-10-2024 మెయిన్ బ్రాంచి నందలి లోన్ నెం.01-2212-002089లో బకాయి మొత్తం : రూ.33,68,032/-** ది.30-09-2024 నాటికి. **ఆస్తి వివరణ:** D.No.9-70-4, పోతిన పాపయ్య వీధి, ఫిష్ మార్కెట్ రోడ్ దగ్గర, కొత్తపేట, విజయవాడ-1. టౌన్ ప్లానింగ్ సర్వే NTS నెం.422లో 68.86 చదరపు గజాల స్థలంలో RCC భవనం ఉంది. అసెస్‌మెంట్ నం.1073022115 (పాత అసిస్ట్ నం.51435). విజయవాడ సబ్ రిజిస్ట్రీ ఆధ్వర్యంలో.. (NPA) **నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ ది.07-05-2005 నుండి.**
3	**రుణగ్రహీతలు వివరాలు: ప్రధాన రుణగ్రహీత: ప్రధాన రుణగ్రహీత: నట్టా జయ కుమారి,** W/o బసవరావు బ్యాంక్ బకాయిల రికవరీ తర్వాత, నట్టా జయ కుమారి గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ ప్రకారం సంబంధిత డాక్ నంబర్ 2 ప్రకారం తనఖా ఆస్తిలో ఇంటర్‌స్ట్ చేసిన నట్టా జయ కుమారి కుటుంబ సభ్యులు. **ప్రధాన రుణగ్రహీత: నట్టా దాసుబాబు,** పత్రం నం.3320/2015లో చూడండి SRO పటమట 26-05-2015 3. ప్రధాన రుణగ్రహీత కుమారుడు: **నట్టా బాలస్వామి,** SRO పటమట 17-7-2015న పత్రం నం.4540/2015ను చూడండి, 4. ప్రధాన రుణగ్రహీత కుమారుడు: **నట్టా యోన రాజు,** డాక్ నెం. SRO యొక్క 26-05-2015న 3319/2015 పటమట. **డిమాండ్ నోటీసు తేదీ:01-11-2024 మెయిన్ బ్రాంచి నందలి లోన్ నెం.01-2213-00656లో బకాయి మొత్తం : రూ.12,85,006/-** ది.31-10-2024 నాటికి. **ఆస్తి వివరణ:** తనఖా పెట్టబడిన ఆస్తి యొక్క చిరునామా / వివరణ: **ఆస్తి హోల్డర్: నట్టా జయ కుమారి.** డోర్ నెం. 32-10-10C, గుమ్మడి వారి వీధి, మొగల్రాజపురం, విజయవాడ-520010. సర్వే నెం.1/1ఎలో 369 చ.గజాల విస్తీర్ణంలో ఆర్‌సిసి భవనం. అసెస్‌మెంట్ నెం.208223. డాక్ నెం.2676/2004తో పటమట సబ్ రిజిస్ట్రీ కింద (NPA) **నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ ది.04-08-2013 నుండి.**

సంబంధిత రుణగ్రహీతలు / సహరుణగ్రహీతలు పైన పేర్కొన్న విధంగా బ్యాంక్‌కి చెల్లింపు చేయడంలో విఫలమైతే, చట్టంలోని సెక్షన్ 13(4) మరియు వర్తించే నిబంధనల ప్రకారం పూర్తిగా సంబంధిత రుణగ్రహీతలు బ్యాంకుకు తనఖా / హామీ ఉంచిన ఆస్తులపై చర్య తీసుకునేందుకు బ్యాంకుకు హక్కు ఉంటుంది మరియు అందునిమిత్తమైన ఖర్చులు మరియు తదుపరి పర్యవసానాలకు సంబంధించి రుణగ్రహీతలే బాధ్యులు. SARFAESI చట్టం యొక్క నిబంధనల ప్రకారం, సంబంధిత రుణగ్రహీతలు / సహరుణగ్రహీతలు పైన పేర్కొన్న ఆస్తులను ఏ పద్ధతిలోనైనా, అమ్మకం ద్వారా, లీజు ద్వారా లేదా బ్యాంక్ ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా బదిలీ చేయడం నిషేధించబడింది. పేర్కొన్న నిబంధనలకు ఏదైనా ఉల్లంఘన జరిగితే సంబంధిత వ్యక్తులు SARFAESI చట్టం ప్రకారం శిక్ష మరియు / లేదా పెనాల్టీకి బాధ్యత వహిస్తారు. మరిన్ని వివరాల కోసం నోటీసు కింద సంతకం చేసిన వారి నుండి అందించబడని రిటర్న్ నోటీసులను సేకరించవచ్చు.

ది.07-11-2024, స్థలం : విజయవాడ — సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్ : నెం. హెచ్.948, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520002. ఫోన్ : 0866-2433379, 2436365

స్వాధీనతా ప్రకటన (అనుబంధం - 4 - స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8(1) క్రింద. సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద ఏర్పాటు కాబడినది. SARFAESI చట్టం 2002 క్రింద బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/రుణగ్రహీతల యొక్క న్యాయవారసులకు డిమాండు నోటీసు జారీచేసి సదరు నోటీసులో పేర్కొనబడిన మొత్తంతో పాటు చెల్లించు వరకు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొదలగు వాటిని తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.రుణగ్రహీతలు దిగువ పేర్కొనబడిన మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఇందుమూలముగా ప్రత్యేకించి పైన పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానికమునకు తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొనబడిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నారు.** ప్రత్యేకించి పైన పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదు మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరిపితే లోన్ రీకాల్ డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన మొత్తంతో పాటు తదుపరి వడ్డీలు, ఛార్జీలు మొదలగు వారి కొరకు బ్యాంకు యొక్క ఛార్జీకి లోబడి ఉండగలదు. హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకురావడం జరుగుచున్నది.

1	**రుణగ్రహీతల వివరాలు: మరణించిన ప్రధాన రుణగ్రహీత కుటుంబ సభ్యులు: కాశినాధుని బాల కనక దుర్గ,** W/o **చంద్ర శేఖర్ వర ప్రసాద్ (లేటు) 1. సహ రుణగ్రహీత : కాశీనాధుని దుర్గా సుబ్రహ్మణ్య సుధాకర్,** S/o **చంద్ర శేఖర్ వర ప్రసాద్ (లేటు) 2. సహ రుణగ్రహీత : నందివాడ విమల కృష్ణ రజనీ కుమారి,** D/o **చంద్ర శేఖర్ వర ప్రసాద్ (లేటు). డిమాండ్ నోటీసు తేదీ:** 02-05-2024. **బకాయి మొత్తం రూ.13,11,050/-** ది.30.04.2024 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **నూజివీడు** బ్రాంచ్ నందలి **లోన్ నెం. 08-2213-000319**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: కాశినాధుని బాల కనక దుర్గ.** డోర్ నెం. 3-1, ఎదురుగా: చెరువు, పాత అన్నవరం రోడ్, అన్నవరం, నూజివీడు మండలం -521202. RS నెం.261/2లో 193.6 చ.గజాల ఆస్తి టైల్డ్ హౌస్‌ను కలిగి ఉంది. అసెస్‌మెంట్ నం.481. Doc No.791/1992 & MODT నెం.3639/2015తో నూజివీడ్ సబ్ రిజిస్ట్రీ కింద. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- ముంజారు వెంకట కృష్ణారావు మరియు రోడ్డు మార్గం, దక్షిణం:- త్రిపురనేని ఆంజనేయులు, పశ్చిమం:- త్రిపురనేని ఆంజనేయులు, ఉత్తరం:- పంట బోదె. **స్వాధీనం చేసుకున్న తేదీ: 04-11-2024.**
2	**రుణగ్రహీతల వివరాలు: 1. ప్రధాన రుణగ్రహీత: పింద్రాల బుల్లమ్మ,** W/o **పుల్లయ్య. 2. పింద్రాల పుల్లయ్య,** S/o **గురవయ్య. డిమాండ్ నోటీసు తేదీ:** 16-08-2024. **బకాయి మొత్తం రూ.16,15,858/-** ది.31.07.2024 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **అజిత్‌సింగ్ నగర్** బ్రాంచ్ నందలి **లోన్ నెం. 042213002784**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్:** పింద్రాల బుల్లమ్మ, డోర్ నెం:77-130-3A, ప్లాట్ నెం - 3656 మరియు 3657, బ్లాక్ నెం:130, మేరీ కేథరిన్ స్కూల్ రోడ్, రాధా నగర్, పాయకాపురం, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా. డాక్ నెం.5662/2006 మరియు 5680/2006తో అసిస్ట్ నెం.306093 మరియు 306097 విజయవాడ సబ్ రిజిస్ట్రీ; MODT:7960/2016. సర్వే నెం.6p, 8p, 9,10p, 11p, 12p, 45p, 46p, 80p, 81p లో 72 + 72 = 144 Sq.Yds విలువ కలిగిన ఆస్తి RCC భవనాన్ని కలిగి ఉంటుంది. **ప్లాట్ నెం.3656 మరియు 3657 సరిహద్దులు :** తూర్పు:- ప్లాట్ నెం-3658, దక్షిణం:- ప్లాట్ నెం- 3666 & 3667, పశ్చిమం:- ప్లాట్ నెం-365, ఉత్తరం:- రోడ్డు. **స్వాధీనం చేసుకున్న తేదీ: 01-11-2024.**
3	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: వేసపోగు నిరక్షణరావు,** S/o **లాజరస్, 2. సహ రుణగ్రహీత: కొమ్ము విమలమ్మ,** W/o **కృపారావు మరియు** D/o **లాజరస్. డిమాండ్ నోటీసు తేదీ:** 31-05-2024. **బకాయి మొత్తం రూ.1,63,59,172/-** ది.30.04.2024 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **మెయిన్** బ్రాంచ్ నందలి **లోన్ నెం. 01-2213-006633**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: వేసపోగు లాజరస్ (లేట్)** డోర్ నం. 40-5/8-19, వేసపోగు కాంతమ్మ లాజరస్ నిలయం, చర్చ్ రోడ్, ఎదురుగా. టెలిఫోన్ టవర్, బందర్ రోడ్, ఇస్రాయేల్ పేట, విజయవాడ-10. అసెస్‌మెంట్ నెం.224555. Doc No.2434/1956 & MODT/MD:7530/2012తో పటమట సబ్ రిజిస్ట్రీ కింద. NTS నెం.119/4లో 60.5 చ.గజాల ఆస్తి. (G+1) RCC భవనాన్ని కలిగి ఉంటుంది. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- మేకల యాకోబు, దక్షిణం:- చర్చి, పడమర:- రోడ్డు, ఉత్తరం:- గుడ్డిపోగు అబ్రహం. **స్వాధీనం చేసుకున్న తేదీ: 04-11-2024.**
4	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: ప్రధాన రుణగ్రహీత: యెనమల యేసురత్నం,** W/o **వెంకటేశ్వరరావు. డిమాండ్ నోటీసు తేదీ:** 16-08-2024. **బకాయి మొత్తం రూ.20,72,083/-** ది.31.07.2024 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **అజిత్‌సింగ్‌నగర్** బ్రాంచ్ నందలి **లోన్ నెం. 042213002354**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: యెనమల యేసురత్నం** డోర్ నెం: 42-55-23, ప్లాట్ నెం.143, బ్లాక్ నెం.6, కమ్యూనిటీ హాల్ దగ్గర, అజిత్ సింగ్ నగర్, విజయవాడ. అసెస్‌మెంట్ నెం.132229 మరియు కొత్త అసిస్ట్ నెం. 1073055710. విజయవాడ సబ్ రిజిస్ట్రీ డాక్ నెం.12591/2004 కింద. CERSAI ఛార్జ్ లేదా SI id:400075498453. సర్వే నెం.17 భాగంలో 66-2/3 చదరపు గజాల ఆస్తి మరియు RCC భవనం ఉంటుంది. **ఆస్తి సరిహద్దులు:** తూర్పు:- ప్లాట్ నెం.142, దక్షిణం:- రోడ్డు, పశ్చిమం:- ఎన్.నారాయణరావు ప్లాట్ నెం.144, ఉత్తరం:- ప్లాట్ నెం.122. **స్వాధీనం చేసుకున్న తేదీ: 01-11-2024.**
5	**రుణగ్రహీతల వివరాలు: ప్రధాన రుణగ్రహీత: ప్రధాన రుణగ్రహీత: షేక్ సులేమాన్,** S/o **మస్తాన్. డిమాండ్ నోటీసు తేదీ:** 15-12-2023. **బకాయి మొత్తం రూ.50,28,296/-** ది.30.11.2023 నాటికి తదుపరి వడ్డీతో పాటు. **మెయిన్** బ్రాంచ్ నందలి **లోన్ నెం. 01-2204-021699**లో పూర్తిగా చెల్లించే వరకు. **ఆస్తి వివరణ:- ఆస్తి హోల్డర్: షేక్ సులేమాన్** డోర్ నెం.34-4-23బి, ప్లాట్ నెం.107, బెల్లపు శ్రీరాములు వీధి, కస్తూరిబాయిపేట, విజయవాడ-520010. మరియు 34-4-20A, బెల్లపు శ్రీ రాములు వీధి, కస్తూరిబాయిపేట, విజయవాడ-520010. **స్వాధీనం చేసుకున్న తేదీ: 04-11-2024.**

ది.07-11-2024, స్థలం : విజయవాడ — సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

మీకోసం

క్యాబేజీ కూర వండేటప్పుడు అందులో కొంచెం నిమ్మరసం వేస్తే కూర మరింత రుచిగా ఉంటుంది.

జీవన సౌరభం

అన్నీ కోల్పోయినా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకూడదు. అదొక్కటి ఉంటే చాలు కోల్పోయిన వాటన్నింటినీ తిరిగి దక్కించుకోవచ్చు.

ఈ కాలపు కాకి

కావు కావుమంటూ
ఓ కాకి అరిచింది
దప్పికేసి ఊరంతా తిరిగింది
నీటి కోసం ఎంతో వెతికింది
కుండ నొకటి చూసి మురిసింది

అంచు మీద వాలింది
తొంగి తొంగి చూసింది
అడుగునున్న మంచినీళ్ల
అందవాయే నోటికి

అటు ఇటు చూసింది
షాపు కాడికెళ్ళింది
స్ట్రా ఒకటి తెచ్చింది
కడుపునిండ తాగింది

కావు కావు మంటూ
ఎగిరిపోయింది కాకి

ఆపద వచ్చినప్పుడు
ఆలోచన చేయాలని
మంచి నీతి నేర్పింది
ఈ కాలపు కాకి!

- కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,
94415 61655.

నీడ కనిపెట్టండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న బొమ్మల నీడలు పైనే ఉన్నాయి. సరైన నీడను కనిపెట్టి జత చేయండి.

నేను గీసిన బొమ్మ

చిక్కాల రష్మిక
5వతరగతి
యంపిపి స్కూల్, దారగంగవరం

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పోషకాహారం తీసుకుంటున్నారా?

మనం తీసుకునే ఆహారంపైనే మన ఆరోగ్యం ఆధారపడి వుంటుంది. అసలు మనం తినే ఆహారం ఎలా వుండాలి? ఏయే ఆహారం తీసుకుంటే మంచిది? అనే దానిపై కొంత అవగాహన అవసరం. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండేందుకు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్యంగా ఉంటేనే మంచి నిద్ర పడుతుంది. అవసరమైన నిద్ర, సరైన ఆహారం ఇవే ఎక్కువ కాలం జీవించేలా చేస్తాయి.

ఆరోగ్య నిపుణుల ప్రకారం పోషకాహారం ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యం. ఈ పోషకాహారం ఎందులో ఉందో తెలుసుకోవటం అవసరం. కొన్ని రకాల ఆహారాల్లో ఎక్కువ పోషకాలుంటాయి. మరికొన్నింటిలో తక్కువగా ఉంటాయి. ఆయా ఆహారాల కొనుగోలుకు ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టాల్సి కూడా ఉంటుంది. ఖరీదు ఎక్కువ అని పక్కన పెట్టేయకుండా అప్పుడప్పుడైనా మన డైట్‌లో చేర్చుకోవటం మంచిసమస్యలొచ్చాక ఆసుపత్రులకు పరుగులు తీసే బదులుగా ముందుగానే అందులో కొద్దిగా డబ్బు పెట్టి కొన్ని ఆహార పదార్థాలను తీసుకోవటం ద్వారా అనారోగ్యం బారిన పడకుండా ఉండొచ్చు. ఎంత ఉరుకులు, పరుగుల జీవితాన్ని గడుపుతున్నా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే! అనారోగ్యం బారినపడకుండా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి. శరీరానికి తగినంత విశ్రాంతి ఉండాలి. ఒత్తిడి లేని జీవితాన్ని గడపాలి. మనలో చాలామంది ఆకలి వేసినప్పుడు కడుపు నింపుకోవటానికి ఏది అందుబాటులో ఉంటే అది తినేస్తుంటాం. మరీ ముఖ్యంగా ప్రాసెసింగ్ చేసిన ఆహారాన్ని, వేపుళ్లను (ఫ్రెంచ్ ఫ్రైస్, నూడీల్స్) లాంటివి తినటం ఆరోగ్యానికి హానికరం. బయట దొరికే ఇలాంటి ఆహార పదార్థాల్లో ఎక్కువగా ఉప్పు, చక్కెర ఎక్కువగా వాడుతుంటారు. అందువల్ల వీటిని ఎక్కువగా తీసుకుంటే ఇబ్బందులు ఏర్పడతాయి. వీటికి బదులుగా తాజా పండ్లు, కూరగాయలు వంటివి తీసుకోవడం మేలు.

ఆహారం ఎలా తీసుకోవాలంటే...

శరీరానికి శక్తినిచ్చే ఆహారాన్ని ... ఎన్ని కేలరీలు అవసరమనేది తెలుసుకుని తీసుకోవాలి. బరువు తక్కువగా ఉన్న వారు ఎక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎక్కువ బరువు ఉన్న వారు తక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ప్రస్తుత జీవన విధానంలో సాధారణ బరువు ఉండే వారికి ప్రతిరోజు 1600 నుంచి 1800 కేలరీలు ఉండే ఆహారం అవసరం అవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. తాజా పండ్లతోపాటు డ్రైఫ్రూట్స్, పెరుగు పదార్థాలను తీసుకుంటే శరీరానికి ఫైబర్, ప్రొటీన్లతో అవసరమైన కేలరీలు అందుతాయి.

కేలరీలను అవసరాన్ని బట్టే తీసుకోవాలి ...

బరువు పెరగకూడదని అనుకునేవారు కేలరీల శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలి. పంచదార, స్వీట్లు, ఫ్రైఫుడ్, కూల్‌డ్రింకులు, కేకులు, ఐస్‌క్రీములు, పిజ్జాలు, బర్గర్లు, ఆల్కాహాల్ వంటివి తీసుకోకూడదు. పాలిచ్చే తల్లులు, గర్భవతులకు పోషకాలు అధికంగా అవసరం. అందువల్ల వారి ఆహారంలో ఎక్కువ కేలరీలు ఉండేలా చూడాలి. పాలు, పండ్లు, డ్రైఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలి. మధుమేహం ఉన్న వారికి సరిపడా కేలరీలు ఉన్న ఆహారమే



ఇవ్వాలి. టీబీ ఉన్న వారు అత్యధిక కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎవ్వరికి వారు తాము చేసే పనిని బట్టి కూడా కేలరీల అవసరం మారుతూ ఉంటుంది. ఎక్కువగా పనిచేసే వారు ప్రతిరోజూ 2200 కేలరీల ఆహారాన్ని తీసుకోవచ్చు. ప్రతిఒక్కరూ భోజనంలో పిండి పదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు సముపాళ్లలో ఉండేలా చూసుకోవాలి. రోజూ తినే అన్నం, చపాతీలను ఏదో ఒక పప్పుతో కలిపి తీసుకుంటే మంచిది. పిండి పదార్థాలకు ప్రొటీన్‌ను జత చేసినట్లే అవుతుంది.

మాంసాహారంలో అధిక కేలరీలు

శరీరానికి కావాల్సిన కేలరీలు మాంసాహారంలో అధిక మొత్తంలో ఉంటాయి. వీటిలో ఎక్కువగా ఉండే కొవ్వులు శరీరంలోకి చేరతాయి. ఇలా కొవ్వు శరీరంలోకి పేరుకుపోవటం అంత మంచిదికాదు. అందువల్ల వారానికి ఒకసారో రెండుసార్లో తినాలి. శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు, ఎ,డి, ఇ విటమిన్లు, కొవ్వులు ఉండే కోడిగుడ్లను ఆహారంలో భాగంగా చేసుకోవటం మేలు. బ్రెడ్ కూడా అదనపు బలం కోసం తోడ్పడుతుంది. ఎప్పుడో జ్వరం వచ్చినప్పుడే కాకుండా దీనిని రోజూ ఆహారంలో చేసుకోవటం కూడా మంచిదే. ప్రతి బ్రెడ్ స్లైస్‌లో 69 కేలరీలు ఉంటాయి.

డ్రైఫ్రూట్స్ : ప్రతిరోజూ సాయంత్రం పూట ఏదో ఒక పండును తినటం ఎంతైనా మంచిదే. ఆకలి తీరకపోతే చిప్స్, బిస్కెట్లు, కేకులు, మిర్చీ బజ్జీలు, ఉప్పు కలిపిన పదార్థాలు కొందరు తింటుంటారు. వాటికి బదులుగా బాదం, పిస్తా, జీడిపప్పు, వాల్‌నట్స్ వంటివి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. పెరుగుతో చేసిన పదార్థాలు, మజ్జిగ లాంటివి తీసుకుంటే శరీరానికి ప్రొటీన్లు, మంచి కొవ్వులు లభించి అదనపు శక్తిని ఇస్తాయి. యాపిల్ పండుతోపాటు మరికొన్ని వాల్‌నట్స్ వంటివి తీసుకుంటే ఆకలితోపాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

తాజాపండ్లు : ప్రతిఒక్కరూ రోజుకు ఒకటో రెండో పండ్లు తీసుకోవటం ఆరోగ్యపరంగా ఎంతో మేలు. అవి శరీరానికి శక్తిని అందిస్తాయి. మార్కెట్లో అనేక రకాల పండ్లు అందుబాటులో ఉంటున్నాయి. పండ్లలో అనేక రకాల పోషకాలు ఉంటాయి. విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు దండిగా లభిస్తాయి. మామిడి, బొప్పాయి, అరటి వంటి లేత పసుపు రంగు ఉండే పండ్లలో విటమిన్ ఎ ఎక్కువగా ఉంటుంది. వీటి ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. బత్తాయి, నారింజ వంటి పండ్లతో ఆరోగ్యం మెరుగవుతుంది.

మొలకెత్తే గింజలు : తాజా పండ్లతోపాటుగా మొలకెత్తిన గింజలు తిన్నా శరీరానికి అదనపు శక్తి చేకూరుతుంది. శాకాహారం తినేవారిలో బీ12 లోపం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వారు ఉసిరి, క్యారెట్, ఖర్జూరం వంటి డ్రైఫ్రూట్స్‌ను తీసుకుంటే రకరకాల పోషకాలు శరీరానికి లభిస్తాయి.

రాజీ కుదిరిందని లైంగిక వేధింపుల కేసు మూసివేయలేం

- స్పష్టం చేసిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ : లైంగిక వేధింపుల కేసులో ఇరు పక్షాలు రాజీని కుదుర్చుకున్నంత మాత్రాన ఆ కేసును మధ్యలోనే మూసివేయలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఎందుకంటే ఇటువంటి హేయమైన నేరాలు సమాజంపై తీవ్ర ప్రభావాన్ని కనబరుస్తాయని గురువారం వ్యాఖ్యానించింది. రాజస్థాన్‌లోని సవాయి మదోపూర్ జిల్లాలోని ఒక స్కూల్లో 16ఏళ్ల బాలికను టీచర్ లైంగికంగా వేధించారన్న ఆరోపణలపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రాజస్థాన్ హైకోర్టు కొట్టివేసింది. ఈనేపథ్యంలో సుప్రీం కోర్టు తాజా వ్యాఖ్యలు చేసింది. ఎఫ్ఐఆర్‌ను, ఇతర కార్యకలాపాలను కొట్టివేయడానికి రూపొందించిన చట్టాన్ని హైకోర్టు తప్పుగా అర్థం చేసుకుందని, తప్పుగా అమలు చేసిందని జస్టిస్ రవి కుమార్, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన బెంచ్ వ్యాఖ్యానించింది. చిన్నారులపై జరిగిన ఇటువంటి నేరాలను చాలా తీవ్రమైనవిగా, హేయమైనవిగా చూడాల్సి వుందని పేర్కొంది. ఇటువంటి నేరాలను సమాజానికి వ్యతిరేకంగా జరిగినవిగా భావించాల్సి వుంటుందని, అంతేకానీ తేలిగ్గా తీసుకోరాదని సూచించింది. అసలు హైకోర్టు, కేసును కొట్టేయాలనే నిర్ధారణకు ఎలా వచ్చిందో తమకు అర్థం కావడం లేదని న్యాయమూర్తులు పేర్కొన్నారు. టీచర్, బాధితురాలి తండ్రి చేసిన వాదనలను కూడా కోర్టు తిరస్కరించింది. హయ్యర్ సెకండరీ స్కూల్లో ఇటువంటి తీవ్రమైన సంఘటన చోటు చేసుకున్నప్పుడు అదేదో ప్రైవేటు వ్యవహారమని, సమాజంపై అదెలాంటి ప్రభావం చూపదని భావించరాదని పేర్కొంది.

ఫలితమేదైనా ఆమోదించాల్సిందే!

- కమలా హారిస్ వ్యాఖ్యలు
- దేశం కోసం పోరాటం ఆగదని స్పష్టీకరణ

వాషింగ్టన్ : ఎన్నికల ఫలితాలను మనం ఆమోదించాల్సిందేనని డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ వ్యాఖ్యానించారు. ఇంతటితో తమ పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు. సంఘటితంగా వుంటూ దేశం పట్ల తమ దార్శనికత కోసం పోరు కొనసాగించాల్సిందేనని మద్దతుదారులను ఉత్సాహపరిచారు. అధ్యక్ష ఎన్నికల్లో ఓటమి చవిచూసిన అనంతరం కొద్ది గంటల వ్యవధిలో ఆమె మొదటిసారిగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అధ్యక్షునిగా ఎన్నికైన ట్రంప్‌తో మాట్లాడి, అభినందనలు తెలియజేశానని చెప్పారు. శాంతియుతంగా అధికార బదిలీ జరుగుతుందని, ఆయనకు, ఆయన బృందానికి సహకరిస్తామని చెప్పినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఓడిపోతే మనం ఫలితాన్ని స్వీకరించాల్సిందేనని, ఇది ప్రజాస్వామ్య మౌలిక సూత్రమని వ్యాఖ్యానించారు. 2020 ఎన్నికల్లో ఆనాడు ట్రంప్ తన ఓటమిని అంగీకరించకుండా చేసిన రచ్చను ఈ సందర్భంగా హారిస్ పరోక్షంగా ప్రస్తావించారు. మనం అధ్యక్షుడికి లేదా ఒక పార్టీకి విశ్వసనీయంగా వుండడం కాదు, దేశ రాజ్యాంగం పట్ల విశ్వసనీయంగా వుండాలని ఆమె పేర్కొన్నారు.

ట్రంప్‌కు బ్రిటీష్ ప్రధాని ఫోన్ కాల్

ట్రంప్ విజయం సాధించిన వెంటనే బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ ట్రంప్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. రక్షణ, ప్రాంతీయ భద్రతలతో సహా పలు అంశాలపై ఇరువురూ మాట్లాడుకున్నారు.

అబద్ధాల బిజెపిని ఓడించండి

- జార్ఖండ్ ఓటర్లకు బృందాకరత్ పిలుపు

సిపిఎం అభ్యర్థి స్వపన్ మహతో, బృందాకరత్

రాంచీ : అసత్యాలు, వైషమ్యాలను పెంచే విష ప్రచారంతో కూడిన బిజెపి బ్రాండ్ రాజకీయాలను ఓడించాలని జార్ఖండ్ ఓటర్లకు సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని బహరగొడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్వపన్ మహతో తరపున గురువారం బృందాకరత్ ప్రచారం నిర్వహించారు. పాట్‌పురలో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో ఆమె మాట్లాడారు. స్వపన్ మహతో గిరిజనులు, దళితులు, ఇతర పేదల తరపున తాగు, సాగునీరు, భూహక్కులు, అటవీ హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు. మహతోను గెలిపించాలని కోరారు. ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు శివశంకర్ బన్సూరి అధ్యక్షత వహించారు.

సూర్యకుమార్ కెప్టెన్సీకి పరీక్ష

- నేడు దక్షిణాఫ్రికాతో తొలి టి20
- రాత్రి 8.30గం॥లకు

టి20 ట్రోఫీతో మార్‌క్రమ్, సూర్యకుమార్

డర్బన్: భారతజట్టు దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా నాలుగు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను ఆడనుంది. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్ శుక్రవారం డర్బన్ వేదికగా జరగనుంది. భారత యువ జట్టుకు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్, హెడ్ కోచ్‌గా వివిఎస్ లక్ష్మణ్ వ్యవహరించనున్నారు. సీనియర్ల బృందం బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఆడేందుకు ఆసీస్‌కు వెళ్లిన క్రమంలో యువ క్రికెటర్లతో కూడిన భారతజట్టు సఫారీలతో సిరీస్‌కు సిద్ధమైంది. ఈ సిరీస్‌లో సూర్యకుమార్ మరో 107 పరుగులు చేస్తే టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా రికార్డు పుటల్లోకెక్కనున్నాడు. ప్రస్తుతం ఈ రికార్డు డేవిడ్ మిల్లర్ మిల్లర్ పేరిట ఉంది. మిల్లర్ 21మ్యాచ్‌ల్లో 156.94 స్ట్రయిక్‌రేట్‌తో 452 పరుగులు చేశాడు. సూర్యకుమార్ దక్షిణాఫ్రికాపై ఇప్పటివరకు ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో ఒక సెంచరీ, నాలుగు అర్ధ సెంచరీలతో 346 పరుగులు చేశాడు. అలాగే మరో ఆరు సిక్సర్లు కొడితే టీ20ల్లో అత్యంత వేగంగా 150 సిక్సర్ల మార్కును తాకిన ఆటగాడిగా రికార్డు నెలకొల్పుతాడు. సూర్యకుమార్ 71 ఇన్నింగ్స్‌ల్లో 144 సిక్సర్లు బాది, అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్ల జాబితాలో నికోలస్ పూరన్‌తో (144) కలిసి సంయుక్తంగా మూడో స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ (205) టాప్‌లో ఉండగా.. మార్టిన్ గప్టిల్ (173) రెండో స్థానంలో ఉన్నాడు. టి20ల్లో ఇప్పటివరకు నాలుగు శతకాలు బాదిన సూర్యకుమార్... దక్షిణాఫ్రికాపై మరో రెండు శతకాలు బాదితే అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక సెంచరీలు బాదిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పుతాడు. టీ20ల్లో అత్యధిక శతకాల జాబితాలో సూర్యకుమార్ కంటే ముందు రోహిత్ శర్మ, గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఉన్నారు. వీరిద్దరూ ఈ ఫార్మాట్‌లో చెరి ఐదు శతకాలు సాధించారు. ఈ పర్యటనకు ముందు సూర్యకుమార్ నేతృత్వంలో భారత బృందం బంగ్లాదేశ్, శ్రీలంకలపై సిరీస్‌లను క్లీన్‌స్వీప్ చేసిన ఉత్సాహంతో ఈ టోర్నీ బరిలోకి దిగుతోంది. ఆల్‌రౌండర్ రమణ్ దీప్ సింగ్‌తోపాటు కోల్‌కతా నైట్‌రైడర్స్ తరపున రాణించిన ఎమర్జింగ్ ఆసియాకప్‌లో మెరిసిన విజయ్‌కుమార్ వ్యాషక్ ప్రదర్శనపై అందరి దృష్టి నెలకొంది.

ఇక దక్షిణాఫ్రికా విషయానికొస్తే.. టి20 ప్రపంచకప్ ఫైనల్లో అనూహ్యంగా టీమిండియా చేతిలో ఓటమికి బదులుకు ఆ జట్టుకు వేచిచూస్తోంది. అలాగే వెస్టిండీస్ చేతిలో 0-3తో ఓటమి, పసికూన ఐర్లాండ్‌తో టి20 సిరీస్‌ను 1-1తో సిరీస్‌ను చేజిక్కించుకోవడంలో విఫలమైంది. ఈ క్రమంలో స్వదేశంలో భారత్‌తో సిరీస్‌ను చేజిక్కించుకోవాలన్న లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. టి20ల్లో భారత్ 15, దక్షిణాఫ్రికా 11 సార్లు విజయాలను నమోదు చేసుకోగా.. చివరిసారిగా 2023లో జరిగిన మూడు టి20ల సిరీస్ 1-1తో డ్రా అయ్యింది. మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది.

జట్లు(అంచనా)...

ఇండియా: సూర్యకుమార్(కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్(వికెట్ కీపర్లు), రింకు సింగ్, తిలక్ శర్మ, హార్దిక్, అక్షర్, రమణ్‌దీప్, వరణ్ చక్రవర్తి, బిష్ణోయ్, ఆవేశ్ ఖాన్/ఆకాశ్‌దీప్.

దక్షిణాఫ్రికా: మార్‌క్రమ్(కెప్టెన్), బార్ట్‌మన్, కొర్జ్టే, ఫెర్రెరీ, హెన్డ్రిక్స్, జాన్సెన్, క్లాసెన్, మహరాజ్, మిల్లర్, మోఘ్వానే, నాబా పేటెర్/స్టబ్స్.

'అదాని' ధారవి ప్రాజెక్టు రద్దు చేస్తాం

- ఉద్ధవ్ సేన ఎన్నికల హామీలు

ముంబయి : మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల కోసం ఉద్ధవ్ ఠాక్రే గురువారం తమ పార్టీ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. బాలురకు ఉచిత విద్య అందిస్తామని, నిత్యావసరాల ధరలను అదుపులో ఉంచుతామని, ధారవి పునరభివృద్ధి ప్రాజెక్టును రద్దు చేస్తామని అందులో హామీ ఇచ్చారు. ఇవి చాలా వరకూ మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ) ఇచ్చిన హామీలలో భాగమేనని ఉద్ధవ్ చెప్పారు. కొన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ఉద్ధవ్ సేన, శరద్ పవార్ ఎన్‌సిపి, కాంగ్రెస్ భాగస్వామ్య పక్షాలుగా ఉన్న ఎంవిఎ కూడా తన మ్యానిఫెస్టోను ప్రకటిస్తుందని అన్నారు. ప్రభుత్వ విధానంలో భాగంగా బాలికలు ఇప్పటికే ఉచిత విద్యను పొందుతున్నారని, తాము అధికారంలోకి వస్తే బాలురకు కూడా ఆ అవకాశం కల్పిస్తామని ఉద్ధవ్ హామీ ఇచ్చారు.నిత్యావసరాల ధరలను ఎంవిఎ అదుపులో ఉంచుతుందని ఉద్ధవ్ చెప్పారు. ధారవి పునరభివృద్ధి ప్రాజెక్టును రద్దు చేస్తామని, అది ముంబయిపై అనేక ప్రతికూల ప్రభావాలు చూపుతుందని తెలిపారు. వేగవంతంగా జరుగుతున్న పట్టణీకరణను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రానికి, ముంబయికి హౌసింగ్ విధానాన్ని రూపొందించుకోవాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. ఉద్యోగ కల్పనకు తమ పార్టీ కృషి చేస్తుందని ఉద్ధవ్ థాకరే చెప్పారు.

ఉగ్రవాదంపై పోరుకు త్వరలో విధానం : అమిత్ షా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఉగ్రవాదంపై పోరుకు త్వరలో విధానం రూపొందిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) ఆధ్వర్యాన గురువారం జరిగిన 'యాంటీ టెర్రర్ కాన్ఫరెన్స్-2024'లో ఆయన మాట్లాడారు. కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ త్వరలో జాతీయ ఉగ్రవాద నిరోధక విధానం, వ్యూహాన్ని రూపొందించనుందని తెలిపారు. మోడీ ప్రభుత్వ చర్యలతో గత దశాబ్దంలో తీవ్రవాద ఘటనలు 70 శాతం తగ్గాయని తెలిపారు. టెర్రర్ - ఫైనాన్సింగ్‌ను ఆపడానికి 25 పాయింట్ల సమగ్ర ప్రణాళిక రూపొందించామని, జిహాదీ ఉగ్రవాదం నుండి ఈశాన్య ప్రాంతంలో తిరుగుబాటు, నక్సల్స్, నకిలీ కరెన్సీ, మాదకద్రవ్యాల వరకు అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. అవసరమైనప్పుడు సంకోచం లేకుండా యుఎపిఎ ఉపయోగించాలని, దర్యాప్తులో ఎన్ఐఎ సహాయం తీసుకోవాలని సూచించారు.



బ్యాడ్మింటన్ అకాడమీకి పివి సింధు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆరిలోవ (విశాఖపట్నం)

బ్యాడ్మింటన్‌ను మరింత మందికి చేరువచేయడమే తన ధ్యేయమని ప్రముఖ బాడ్మింటన్ క్రీడాకారిణి పివి.సింధు అన్నారు. విశాఖలోని పెదగదిలి సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన మూడు ఎకరాల స్థలంలో బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మాణానికి తన కుటుంబ సభ్యులతో కలిసి సింధు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖపట్నంలో బ్యాడ్మింటన్ అకాడమీని నిర్మిస్తుండటం ఆనందంగా ఉందన్నారు. బ్యాడ్మింటన్‌పై ఆసక్తి ఉన్న వారిని ఉత్తమ ప్రతిభ కనబరిచేలా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. క్రీడల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఏడాదిలోగా అకాడమీ నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. విశాఖ నగరంలో ఇంతటి విలువైన స్థలాన్ని కేటాయించినందుకు ప్రభుత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

ఆంధ్ర 92/4

ఉత్తరాఖండ్‌తో రంజీ మ్యాచ్

ప్రజాశక్తి-విజయనగరం

ఉత్తరాఖండ్‌తో జరుగుతున్న రంజీట్రోఫీ మ్యాచ్‌లో ఆంధ్ర బ్యాటర్లు నిరాశపరిచారు. తొలి ఇన్నింగ్స్‌లో ఉత్తరాఖండ్‌ను 338పరుగులకు పరిమితం చేసిన ఆంధ్ర బౌలర్లు.. అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో రెండోరోజు ఆట ముగిసే సమయానికి 4 వికెట్ల నష్టానికి 92పరుగులు చేశారు. ఓవర్‌నైట్ స్కోర్ వికెట్ నష్టానికి 232పరుగులతో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఉత్తరాఖండ్‌ను ఆంధ్ర బౌలర్లు కట్టడి చేశారు. లలిత్ మోహన్(4/104), శశికాంత్, సత్యనారాయణ, విజయ్ రెండేసి వికెట్లతో రాణించారు. దీంతో ఉత్తరాఖండ్ 135.2ఓవర్లలో 338పరుగులకు ఆలౌటైంది. స్వప్నిల్ సింగ్(38), రవికుమార్(59) బ్యాటింగ్‌లో రాణించారు. అనంతరం ఆంధ్ర జట్టులో అభిషేక్ రెడ్డి(35), కరణ్ షిండే(19), మరంరెడ్డి(18)కి తోడు కెప్టెన్ రషీద్(0) డకౌటయ్యారు. క్రీజ్‌లో హనుమ విహారి(15) ఉన్నాడు. ఉత్తరాఖండ్ బౌలర్లు దీపక్ ధపోలాకు రెండు, స్వప్నిల్ సింగ్, మయాంక్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

హైదరాబాద్ భారీస్కోర్..

ఎలైట్ గ్రూప్-బిలో హైదరాబాద్ జట్టు భారీస్కోర్‌ను నమోదు చేసింది. రాజస్తాన్‌తో సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో జరుగుతున్న రంజీమ్యాచ్‌లో హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 410పరుగులకు ఆలౌటైంది. రాహుల్(100) సెంచరీకి తోడు ఛమా మిలింగ్(48), అజయ్(35) బ్యాటింగ్‌లో రాణించారు. రాజస్తాన్ బౌలర్లు అజయ్‌సింగ్‌కు ఐదు, దీపక్ చాహర్‌కు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన రాజస్తాన్ రెండోరోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టానికి 117పరుగులు చేసింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68